
* అమ్మనుడి : 01. 02. 2022 *

* అమ్మనుడి = 01-02-2022 *

# చిన్నారుల నోట వేమన పద్యాల ఊట




వేమన సాహిత్య వికాస భవన ప్రారంభోత్సవ సంచికను ఆవిష్కరణిస్తున్న ఆం.ప్ర. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ అరెమండ పరపప్రసాదరెడ్డి, ఆం.ప్ర పాఠశాల విద్యానియంత్రణ పర్యవేక్షణ కమిటి వైస్ ఛైర్‌మెన్ శ్రీమతి విజయ శారదారెడ్డి



బహుమతి ప్రదానం చేస్తున్న శాసనసభ్యులు ఆచార్య మేరుగ నాగార్జున



సన్మాన పత్రాన్ని స్వీకరిస్తున్న డా॥ లక్ష్మీపార్వతి



గయోపాఖ్యానం నాటకాన్ని ప్రదర్శించిన విజయషణ్ముఖిరాజు, కృష్ణచైతన్య

మోదుకూరు వేమన సాహిత్య భవనంలో మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ, మరియూ ఆంధ్రలొయోలా కాలేజీ విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 19,20 తేదీలలో జరిగిన వేమన జయంతి ఉత్సవాలలో మార్మోగిన వేమన పద్యాల హోరు నలుదిశలా వ్యాపించింది. చుండూరు, అమృతలూరు మండలాలలోని విద్యార్థులకు నిర్వహించిన వేమన పద్యపఠన పోటీలో సుమారు 150 మంది చిన్నారులు పాల్గొని గొంతెత్తి వేమన పద్యాలను ఆలపించారు.

19వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిశాఖ అధ్యక్షులు డా॥ ఆరెమండ వరప్రసాదరెడ్డి, ఆయన సతీమణి ఆరెమండ విజయశారద(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యానియంత్రణ అధికార శాఖ ఉపాధ్యక్షురాలు) మోదుకూరు వేమన జయంతి ఉత్సవాలలో వాల్గొని తమ సందేశాన్ని వినిపించారు.

తరువాత కళాలయ చారిటబుల్ ట్రస్టు సంచాలకులు శ్రీమతి గూడూరు లక్ష్మి సామాజిక సేవా దృక్పథం గురించి ఉపన్యసించారు. ఆంధ్రప్రదేశ్ అడిట్ విభాగం సహాయ అధికారి శ్రీమతి భారతి ఉపన్యసించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తెలుగు విభాగం అధిపతి డా॥ నారిశెట్టి వెంకట కృష్ణారావు శ్రావ్యంగా వేమన పద్యాలను ఆలపిస్తూ వేమనను ప్రజాకవిగా కొనియాడారు.

20వ తేదీన వేమూరు నియోజకవర్గ శాసన సభ సభ్యులు గౌ॥ ఆచార్య మేరుగ నాగార్జున పద్య పోటీకి విచ్చేసిన విద్యార్థులకు ప్రశంస,యోగ్యతా పత్రాలను అందజేసి ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు డా॥ నందమూరి లక్ష్మీపార్వతి, గుంటూరు జిల్లా పూర్వ కలెక్టర్ శ్రీ శామ్యుల్ ఆనందకుమార్ ఐఎయస్, పద్యపఠన పోటీ విజేతలకు బహుమతులు అందించారు. కలెక్టర్ గారు వేమన పద్యాల పట్ల తమ ప్రియత్వాన్ని వివరించారు.

ఆ తరువాత మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ వారు తమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మొవ్వా వీరారెడ్డి గారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వేమన సాహితీ పురస్కారాన్ని డా॥ శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి అందచేశారు. శ్రీ శామ్యుల్ అనందకుమార్ గారు, డా॥ మొవ్వా వాసవి, శ్రీమతి గూడూరు లక్ష్మి ప్రసంగించారు. శ్రీ తియ్యగూర సీతారామిరెడ్డి అనువదించిన 'మిగారుమాత విశాఖ' అనే బౌద్ధ చిరంగ్రంథాన్ని శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి ఆవిష్కరించగా శ్రీ గోళ్ళ నారాయణరావు పుస్తక సమీక్ష చేశారు.

* THE HANS INDIA : 01.03.2023 *

# Call to develop scientific temper for growth

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

SCIENTIFIC temper is needed for the growth of the country, stated Dr T Sri Kumar, convenor of Andhra Loyola College National conference on smart materials. The country needs two million young scientists in all fields of science and technology for future requirements, he said.

Addressing the gathering at Loyola College here on Tuesday, Sri Kumar said that the purpose of National Science Day is to promote scientific temper among the general public and to induce learning of science. He said that conferences like this will help the students to learn and understand basic research opportunities.



Students with certificates at a national conference at Loyola College in Vijayawada on Tuesday

Prof K Srinivasa Rao of KLU said that the portable biosensor, which is easy to use, can save the lives of millions of women suffering from breast cancer.

Prof. Pranav Mandal from SRM University spoke about nano generated sensors and magnetic materials used for energy production.

Prof Surya Narayana from IIT, Hyderabad, spoke about artificial neuron networks and memories, which are useful in developing superfast memory storage devices and also for brain mapping.

Loyola College correspondent Sahayaraj, Dr G Sahaya Baskaran, Research Director Prof N Veeriah, Prof CK Jayasankar from SV University, Prof Hariharan from BITS Pilani, Hyderabad campus, Organising secretary Dr Ch Srinivasa Rao and members of the department were present. Later, certificates were distributed to the participants.

## ముగిసిన జాతీయ సదస్సు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: సామాన్య ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, విజ్ఞానాన్ని నేర్చుకోవడాన్ని ప్రేరేపించడం జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని ఆంధ్రా లయోల కళాశాల భౌతికశాస్త్ర సీనియర్ అధ్యాపకులు డాక్టర తుమ్మల శ్రీకుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండో రోజున జరిగిన



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఫాదర్ సగాయ రాజ్, శ్రీకుమార్, వీరయ్య తదితరులు

సైంటిఫిక్ సెషన్‌లో కేఎల్‌యూ ఆచార్యులు కె.శ్రీనివాసరావు హాజరై దేశానికి పెద్ద సమస్యగా మారిన రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి తగ్గించడానికి బయో సెన్సర్ ఆవశ్యకతను వివరించారు. ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రణవ్ మండల్ నానో ఉత్పత్తితో సెన్సర్లు, శక్తి ఉత్పత్తికి ఉపయోగించే అయస్కాంత పదార్థాలపై మాట్లాడారు. కృత్రిమ న్యూరాన్ నెట్‌వర్క్‌లు, సూపర్ ఫాస్ట్ మెమరీ స్టోరేజీ పరికరాలపై హైదరాబాద్ ఐఐటీ ఆచార్యులు సూర్యనారాయణ వివరించారు. ముగింపు కార్యక్రమానికి కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ విచ్చేసి పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సదస్సును భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీనివాస శాస్త్రి, సీహెచ్ శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.

* ఈనాడు : 01.03.2023 *

* సాక్షి : 01.03.2023 *

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు

- జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్
- ముగిసిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్

**గుణదల(విజయవాడతూర్పు):** విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆంధ్రలయోల కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫెయిర్–2023 కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులంతా విజేతలేనని, గెలుపు, ఓటమితో సంబంధం లేదని చెప్పారు. అనంతరం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు భరోసా కల్పించే విధంగా సీఎం వైఎస్ జగన్ అమలు పరుస్తున్న పథకాలు మన్ననలు పొందుతున్నాయని వివరించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది అన్ని పాఠశాలల తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

**విజేతలు వీరే..**

ఐదు విభాగాల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో 260 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. వీటిలో అత్యంత నైపుణ్యం కలిగిన ప్రాజెక్ట్‌లు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఎకో ఫ్రెండ్లీ విభాగంలో జి.హరిజస్మిత(వైఎస్సార్ జిల్లా), వై.భావన(నెల్లూరు), ఎన్.సుమ(తూర్పు గోదావరి), హెల్త్–క్లీన్లీనెస్ విభాగంలో ఎస్.లక్ష్మీనరసింహా(సత్యసాయి), జి.భానుప్రియ(అనంతపురం), కె.పూజిత(ప్రకాశం), సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ విభాగంలో కె.వినూత్న(తూర్పుగోదావరి), మహేష్‌కుమార్(పల్నాడు), ఎస్.ఆకాష్(చిత్తూరు), ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్ చేంజ్ విభాగంలో ఎం.శశాంక్(ప్రకాశం), శ్రీనాథ్(పశ్చిమగోదావరి), వి.వైష్ణవి(విజయనగరం), మేథమేటికల్ మోడలింగ్ విభాగంలో పి.షహిన్‌బి(కర్నూలు), జి.గణేష్(అనకాపల్లి), వి.చరణ్‌శ్రీ(తూర్పుగోదావరి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రాజెక్టులకు అవార్డులు

**సాక్షి, అమరావతి:** విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్
లో 15 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విజేతలైన విద్యార్థులకు మంగళవా
రం అవార్డులు అందించారు. సోమవారం నుంచి ఈ సైన్స్ ఫెయిర్ ప్రారం
భమవగా.. మంగళవారం విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందిం
చారు. రాష్ట్రస్థాయిలో ప్రదర్శించిన 260 ప్రాజెక్టుల్లోని 5 విభాగాల్లో మూడేసి
చొప్పున 15 ప్రాజెక్టులను ఉత్తమమైనవిగా న్యాయనిర్ణేతలు ప్రకటించారు.
ఎన్టీఆర్ జిల్లా జేసీ నుపుర్ అజయ్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, ఎస్సీ
ఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాపరెడ్డి, ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్
ప్రభు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

* సాక్షి : 01.03.2023 *

* ఈనాడు: 01.03.2023 *

# నైపుణ్యాల వెలికితీతకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం



జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో జేసీ నుపుర్ అజయ్‌కుమార్, మేయర్ భాగ్యలక్ష్మి, డీఈవో రేణుక తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రాష్ట్రానికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకు రావాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపుర్ అజయ్‌కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజయవాడ ఆంధ్రా లయోల కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర విద్య, వైజ్ఞానిక ప్రదర్శన-2023 ముగింపు వేడుకలకు ఆమె హాజరై విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యున్నత ప్రతిభతో ఆవిష్కరణలు రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులంతా విజేతలేనని, ఎవరూ నిరుత్సాహపడొద్దన్నారు. నగర మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ డి.ప్రతాప్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రేణుక, కృష్ణాజిల్లా అధికారిణి తహేరా సుల్తానా, డిప్యూటీ డీఈవో రవి కుమార్, వివిధ జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థి యోగా విన్యాసం

* THE HANS INDIA : 01-04-2023 *

# Physics grads told to pursue education-related courses




Staff of Department of Physics presenting certificates of appreciation to the students at Andhra Loyola College in Vijayawada on Friday

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

CAREER counsellor and social influencer Dr T Srikumar explained the opportunities in higher education and job market to the final year degree physics students in a career guidance programme-cum-farewell meeting organised by the Department of Physics of Andhra Loyola College here on Friday.

He elaborated on the job potential and research opportunities for science graduates. "The East, West, South Africa and European countries and Gulf countries need 90 lakh teachers and professors to teach STEM—Science, Technology, Engineering and Mathematics," he pointed out.

Those candidates with Degree and B Ed, Postgraduation with B Ed or with Ph D and good publication history can earn Rs 3 lakh to Rs 15 lakh per month. Patent research and device applications, drug discovery, space research, communication, bio-fuels, storage batteries, fuel cells, alternative technologies, memory alloys are the fields with great potential, he suggested.

Dr Srikumar said that in our country, industries such as drug pharma, paints, oil, cement and rubber industry alone needs 21 lakh experts in chemistry, smart materials, sensors, actuators, robotics, mathematical modelling, radioisotopes, food irradiation, bio-medical instrumentation, medical and bio-physics. "We need six lakh experts in these fields that are suitable for the physics and chemistry graduates," he said.

Another field in demand could be Aviation Industry in which graduates can occupy positions such as ground duty officers, air traffic controller and Radar technicians along with pilots which is growing at the rate of 200 percent.

The second year students wished their seniors to fare well.

Physics head of the department Dr P Srinivasa Sastry and the faculty Dr G Sahaya Baskaran, Dr Ch Srinivasa Rao, Dr MC Rao, Dr PVS Sairam and coordinator MS Seshu Latha were present.

Merit certificates and certificates of appreciation were presented to 120 students, who have contributed during various activities of the department.

* ఆంధ్రజ్యోతి : 01.04.2023 *




సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థిని

## లయోలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

**భారతీనగర్, మార్చి 31:** లయోల కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో చివరి సంవత్సరం డిగ్రీ ఫిజిక్స్ విద్యార్థులందరికి కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెరీర్ కౌన్సిలర్, సోషల్ ఇన్‌ఫ్లూయెన్సర్ డాక్టర్ టి. శ్రీ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉన్నతవిద్య, సైన్స్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలను వివరించారు. అనంతరం డిపార్ట్‌మెంట్‌లోని వివిధ కార్యక్రమాలలో సహకరించిన 120 మంది డిగ్రీ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలను అందజేశారు. పి.శ్రీనివాసశాస్త్రి, డాక్టర్ జి. సహాయ భాస్కరన్, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.సి.రావు, డాక్టర్ పి.వి.ఎస్.సాయిరామ్, కో- ఆర్డినేటర్ ఎం.ఎస్. శేషులత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయోలాలో 'అభినయం-2023' పోటీలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాలలో 'అభినయం-2023' పేరిట మూకాభినయం పోటీలు జరిగాయి. చరవాణి వినియోగంతో నష్టాలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా రక్షణ తదితర అంశాలపై విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల విద్యార్థులు విజయ్ కుమార్, భానుప్రకాశ్, ప్రవీణ్ బృందాలు వరుసగా మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. విజేతలకు శనివారం బహుమతులు అందజేస్తారు.



చరవాణుల ప్రభావంపై విద్యార్థుల మూకాభినయం

### పరిశోధకులకు ప్రపంచ గుర్తింపు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఔత్సాహిక పరిశోధకులుగా మారేందుకు డిగ్రీ విద్యే ప్రామాణికమని ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకుడు తుమ్మల శ్రీకుమార్ అన్నారు. కళాశాల భౌతిక శాస్త్ర చివరి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తూరు, పశ్చిమ, దక్షిణాఫ్రికా, యురోపియన్, గల్ఫ్ దేశాల్లో స్టెమ్ సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం బోధించడానికి 90 లక్షల మంది అధ్యాపకులు, ఆచార్యులు అవసరమన్నారు. డిగ్రీతో పాటు బీఈడీ, పీజీ ఉన్న వారికి నెలకు రూ.3 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు సంపాదించుకోవచ్చని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 120 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీనివాస శాస్త్రి, జి.సహాయ భాస్కరవ్, సీహెచ్ శ్రీనివాసరావు, ఎంసీ రావు, పీవీఎస్ సాయి రామ్, సమన్వయకర్త శేషులత పాల్గొన్నారు.

* ఈనాడు: 01.04.2023 *

* సాక్షి : 01.11.2022 *

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**గుణదల (విజయవాడ తూర్పు):** విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించి భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని న్యాయవాది కస్తూరి శివశంకర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో సోమవారం రెసోనెన్స్-2022 కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని కోరారు. ముఖ్యంగా సైన్స్ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ దిశగా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. కేవలం మార్కులే పరమావధిగా కాకుండా విశ్లేషణాత్మకంగా చదువుకోవాలని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించే దిశగా విద్యా సంస్థలు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ లూర్డురాజ్, అధ్యాపకులు పి.శ్రీనివాస్ శాస్త్రి, టి.శ్రీకుమార్, సహాయభాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా లయోలలో రెసోనెన్స్- 2022

**భారతీనగర్, అక్టోబరు 31:** ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ సెమినార్ హాల్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్(ఐఏపీటీ) ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి ఫిజిక్స్ స్టూడెంట్ వార్షిక మీట్ రెసోనెన్స్- 2022 జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంసీవోఎస్ఎస్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కస్తూరి శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదిగా శాస్త్రవేత్త జ్ఞానాన్ని రక్షించడం, పంచుకోవడం మా బాధ్యత అన్నారు. 1వ, 3వ యూజీ వైస్ ప్రిన్సిపల్స్ లౌర్డ్రాజ్, ప్రభు, విభాగాధిపతి పి.శ్రీనివాస్‌శాస్త్రి, డాక్టర్స్ టీ.కుమార్, సాయిరామ్, జి.సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్ర జ్యోతి : 01.11.2022 *

(02.02.2023) ఈనాడు (January 26, 2023 - రిపబ్లిక్ డే)

# శ్రమించారు.. సత్తా చాటారు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

గణతంత్ర దినోత్సవం నాడు దేశ రాజధాని దిల్లీలో త్రివిధ దళాలు పరేడ్ నిర్వహిస్తాయి. అందులో పాల్గొనాలని ఎన్‌సీసీ కేడెట్లు కలలు కంటారు. ఆ అవకాశాన్ని ఈ ఏడాది విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలకు చెందిన కేడెట్లు ఎస్.దుర్గారావు, ఎం.నంద కిశోర్, టి.వి యదుదత్త, కె.పావని, పి.శ్రీవల్లి చేజిక్కించుకున్నారు. పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువుతున్న వెలగపూడి ఉషా హాసిని జూనియర్ విభాగంలో పాల్గొన్నారు. వారంతా పెరేడ్ విజయవంతంగా ముగించి నగరానికి చేరుకున్నారు. ఆ అనుభవాలు వారి మాటల్లోనే.

## సైనికుడిగా సేవ చేయాలని..



మాది విస్సన్నపేట మండలం కొత్తపేట. డిగ్రీ బీకాం ప్రథమ సంవత్సరంలో ఎన్‌సీసీలో చేరాను. ప్రస్తుతం ఎన్‌సీసీ సీ పరీక్షకు సన్నద్ధమవుతున్నాను. రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొన్నాను. దేశంలో కొద్ది మంది ఎన్‌సీసీ విద్యార్థులకే లభించే అవకాశం నాకు రావడం ఆనందంగా ఉంది. మరిన్ని శిక్షణ శిబిరాలకు హాజరవుతాను. ఆర్మీలో చేరి సైనికుడిగా దేశానికి సేవలు అందించాలనేది నా కోరిక.

– ఎస్.దుర్గారావు

## ప్రత్యేక శిక్షణ ఉపయోగకరం



మాది చందర్లపాడు మండలం తోటరావులపాడు. సైనికులంటే గౌరవం, అభిమానం పెరిగింది. ఆ రంగంలోకి వెళ్లాలనే ఆలోచన కలిగింది. డిగ్రీ బీఎస్సీ ప్రథమ ఏడాదిలో ఎన్‌సీసీలో చేరాను. రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక య్యాను. దిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అది ఉపయోగకరం. రెండు నెలలు అక్కడ ఉండటం వల్ల పరిచయాలు ఏర్పడ్డాయి. భాష తెలిసింది. స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడ్డాయి.

– ఎం.నందకిశోర్

## మెలకువలు నేర్చుకున్నా



గణతంత్ర దినోత్సవం పరేడ్‌కు వివిధ రాష్ట్రాల నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లు వచ్చారు. అందులో నేను ఉండటం అదృష్టమే. వారు గుర్రపు స్వారీ చేసే విధానంపై అవగాహన కలిగింది. కొన్ని మెలకువలు నేర్చుకున్నారు. పోటీలకు వచ్చిన 75 గుర్రాలపై స్వారీ చేశాను. రోజూ గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాల మైదానంలో తెల్లవారు జామున 4 గంటలకు వెళ్లి స్వారీ చేస్తాను. –టీవీ యదుదత్త

## అడ్డంకులు ఎదురైనా..



రోజూ తెల్లవారుజామున నాలుగు గంటలకు లేవాలి. 5 గంటలకు గన్నవరం వెళ్లి గుర్రం స్వారీ చేయాలి. తిరిగి 9 గంటలకు బయలుదేరి విజయవాడ రావాలి. పది గంటలకు కళాశాలకు రావాలి. ఇలా మూడేళ్లు సాగింది. ఎన్నో అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. చివరికి గణతంత్ర దినోత్సవం కవాతులో పాల్గొనాలనే లక్ష్యాన్ని చేరుకున్నాను. పడిన కష్టాన్ని మర్చిపోయా. ఆనందంగా ఉంది. – కె.పావని

## తల్లిదండ్రుల సహకారంతో..



పరేడ్‌లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. వేదికపై ఉన్న రాష్ట్రపతి, ప్రధానికి వందనం చేసినప్పుడు మనసు పులకరించింది. అక్కడ నుంచి ఇండియా గేట్ వరకు ప్రదర్శనగా వెళ్లాం. మా భాషను గుర్తించి అక్కడున్న తెలుగు వారు వచ్చి మమ్మల్ని అభినందించారు. ఆడపిల్లను బయటకు పంపాలంటే భయపడే రోజుల్లో దిల్లీ వెళ్లడానికి మా తల్లిదండ్రులు సహకారం అందించారు. – పి.శ్రీవల్లి

## అవార్డు అందుకోవాలనేది లక్ష్యం



ఎన్‌సీసీలో ఆర్మీ జూనియర్ విభాగం (4 ఆంధ్ర)లో చేరాను. ఇప్పటి వరకు 11 క్యాంపులకు హాజరయ్యాను. రిపబ్లిక్ డే పరేడ్‌కు జూనియర్ విభాగంలో మన రాష్ట్రం నుంచి వెళ్లిన నలుగురిలో నేను ఉండడం, కవాతు విజయవంతంగా పూర్తి చేయడం ఆనందంగా ఉంది. తల్లిదండ్రులు దీపిక, వెంకటేశ్వరరావు ప్రోత్సహిస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోవాలనేది నా లక్ష్యం.

– వెలగపూడి ఉషాహాసిని

ARMY NCC

## అధికారిని అవుతా...



మాది కృష్ణా జిల్లా గుడివాడ. విజయవాడ ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్నా. హాస్టల్‌లో ఉంటూ 3 ఆర్‌అండ్‌వీ విభాగంలో చేరాను. గన్నవరంలో గుర్రాలపై స్వారీ నేర్చుకున్నా. గత ఏడాది డిసెంబరు ఒకటో తేదీ నుంచి 31 వరకు హైదరాబాద్‌లో జరిగిన గణతంత్ర వేడుకల ముందస్తు పరేడ్‌కు ఎంపిక చేశారు. షో జంపింగ్, టెంట్ పెగ్గింగ్, డ్రెసాజ్, హాప్ స్కోర్.. అంశాల్లో రాణించడంతో పెరేడ్‌కు ఎంపిక చేశారు. దేశవ్యాప్తంగా 75 కేడెట్లను ఎంపిక చేయగా ఆంధ్ర, తెలంగాణ నుంచి 10 మంది ఉన్నాం. జనవరి 26వ తేదీన గణతంత్ర వేడుకల్లో కవాతు చేయడం జీవితంలో మర్చిపోలేను. ప్రతి కేడెట్ లక్ష్యం కదా అదే. భవిష్యత్తులో గుర్రపు స్వారీ అధికారిని అవుతా.

- నంబూరి సంజయ్

- కరెన్సీనగర్, న్యూస్‌టుడే

2022-2023

* THE HANS INDIA: 02-11-2022 *

# Commerce students told to look for business opportunity

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

JV Satyanarayana Reddy, RK Industries chairman, said that right education is crucial for the development of humanity. He insisted that commerce students must be business-oriented rather than looking for jobs. He asked them to think creatively.

He attended as the chief guest at national-level commerce students' festival 'BEMUS Fest-2022' at Andhra Loyola College here on Tuesday. Addressing the students, Satyanarayana Reddy advised the students to take great people like Abraham Lincoln, Satya Nadella, Nelson Mandela as examples and move forward in life. "No matter how you rise in life, respect parents and be simple," he said.

Competitions such as Feel The Rhythm (Dance), Plean-GNO (Business plan), Knowalova (Quiz) were organised. Controller of Examination Fr Bujjibabu, Head of the Department Dr Shyam Sundar, A Sri Lakshmi, Nirmala Rani, Dr P Ramalinga Prasad, Rayappa and students from 20 colleges participated in the festival. Livingstone coordinated the event.




A cultural programme during a national-level festival at Andhra Loyola College in Vijayawada on Tuesday

* సాక్షి: 02.11.2022 *

# మానవ వికాసానికి విద్యే కీలకం

గుణదల (విజయవాడ తూర్పు): మానవాళి వికాసానికి విద్య ఎంతో కీలకమని ఆర్‌కే ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ జేవీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల దేవయ్య ఆడిటోరియంలో మంగళవారం బీమస్–22 పేరిట నేషనల్ ఫెస్ట్ జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని కోరారు. విధ్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. ప్రధానంగా కామర్స్ విద్యార్థులు ఉద్యోగాల వైపే మొగ్గు చూపకుండా వ్యాపార రంగంలో ముందడుగేయాలని కోరారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయతను ప్రదర్శిస్తూ విద్యార్థులు చేసిన గ్రూప్ డ్యాన్స్ ప్రధానాకర్షణగా నిలిచింది.




విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఫాదర్ బుజ్జిబాబు, శ్యామ్ సుందర్, రామలింగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా లయోల కళాశాలలో బీమాస్-2022

భారతీనగర్, నవంబరు 1: జాతీయ స్థాయి కామర్స్ విద్యార్థుల బీమాస్ ఫెస్ట్-2022 దేవయ్య ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్‌కే పరిశ్రమల ప్రొప్రయిటర్ జె.వి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి వికాసానికి సరైన విద్య చాలా కీలకమని, విద్యార్థులు ఆధ్యాత్మిక విద్యను పెంపొందించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, బిజినెస్ ప్లాన్‌కు సంబంధించిన పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫాదర్ బుజ్జి బాబు, విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్ర జ్యోతి: 02.11.2022 *

* ఈనాడు : 02.12.2022 *

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ మహమ్మారిపై మానవుని పోరాటం చివరి దశకు చేరిందని, రోగులు ధైర్యంగా ఉండవచ్చని వైద్యులు పి.నిఖిల్, బి.వి.గురునాథ్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ మాట్లాడుతూ ఈ ఏడాది 'సమానం చేయండి' నినాదంతో ప్రపంచం ముందుకు వెళుతుందన్నారు. వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు కె.శేఖర్, ఆర్.జాన్, డి.ప్రకాష్, డి.ఏలీషా, ఎ.శామ్యూల్ దయాకర్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

**గుణదల (విజయవాడ తూర్పు):** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డాక్టర్ పి.నిఖిల్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గురువారం ఆంధ్ర లయోల కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకమైనదని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ వ్యాధికి మెడిసిన్ కనుగొనే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బీవీ గురునాథ్, డాక్టర్ శేఖర్, డాక్టర్ జాన్, కరెస్పాండెంట్ సహాయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



**అవగాహన కార్యక్రమంలో కళాకారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు**

* సాక్షి : 02.12.2022 *

**భారతీనగర్:** ఆంధ్రా లయోల కళాశాల ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉషారాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం. రుక్మాంగడియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన 100 మంది బాధితులకు పోషకాహారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషారాణి, ఎం. రుక్మాంగడియను క్లబ్ సభ్యులు సత్కరించారు. డిస్ట్రిక్ట్ ప్రోగాం మేనేజర్ రేణుక, సిబ్బంది, క్లబ్ సభ్యులు, డాక్టర్ శేఖర్ పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి : 02-12-2022 *

* THE HANS INDIA : 03-03-2023 *

# Science integral part of daily life: SERP CEO Imtiaz

**Connect Andhra CEO K Sivasankar exhorts students to acquire the ability to question, observe and learn**

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

DESCRIBING science as an integral part of daily life, Chief Executive Officer (CEO) of Society for Elimination of Rural Poverty (SERP) A Md Imtiaz stated that students should learn the latest developments in science and spread them to others. He inaugurated the science exhibition, jointly organised by Step Ahead for Equality (SAFE) and Andhra Loyola College, on the college premises here on Thursday.

Complimenting the students for exhibiting their talent in the expo, Imtiaz said that they should study hard and become scientists to serve the country. Stating that the country developed well on the fronts of science and technology, he said the country is going forward with more innovations and inventions and students should become part of the upward mobility.



Students at Science Expo-2023 organised at Andhra Loyola College in Vijayawada on Thursday.
Photo: Ch Venkata Mastan

Connect Andhra CEO K Sivasankar exhorted the students to acquire the ability to question, observe and learn. He expressed concern over the superstitions in the country despite rapid development in science and technology and appealed to the students to overcome superstitious thoughts. He asserted that India is going to become a superpower soon.

SAFE president G Jyotsna recalled that SAFE has been organising various programmes to bring awareness on women empowerment and problems women face every day. The youth should realise that both men and women are equal and SAFE is striving in that direction. Jyotsna said that eight colleges are partners with SAFE in organising the exhibition.

About 260 science exhibits were placed in the exhibition in which a large number of students participated from Krishna and NTR districts. Along with school students, several engineering students also participated in the expo.

Andhra Loyola College principal Fr GAP Kishore, correspondent Xavier, vice-principal YT Prabhu, English assistant professor Dr L Subha, SAFE secretary G Vani, teachers and lecturers were also present.

* ఈనాడు : 03.11.2022 *

# ముగిసిన 'బీమస్-2022' పోటీలు



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ముత్యాలరావు, ఫాదర్ బుజ్జిబాబు తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** దేశ ఆర్థిక వ్యవస్థలో ఆర్ట్స్ విద్యార్థులూ భాగస్వాములేనని కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట ముత్యాల రావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీమస్ 2022' ఫెస్ట్ పోటీలు బుధవారంతో ముగియగా విజేతలకు ఆయన జ్ఞాపికలు అందజేశారు. రెండో రోజు మిస్టర్ అండ్ మిస్ బీమస్, ప్రోడక్ట్ లాంచ్, క్యాచ్ మీ ఇఫ్ యూ కెన్(ట్రెజర్ హంట్) పోటీలు జరిగాయి. కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జి బాబు, విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ సుందర్, ఎం.లక్ష్మి, నిర్మలా రాణి, లివింగ్ స్టన్, పి.రామలింగ ప్రసాద్ పాల్గొన్నారు.

**విజేతలు వీరే...:** బృంద నృత్య పోటీల్లో పీబీ సిద్ధార్థ, గుంటూరు హిందూ కళాశాల, హైదరాబాద్ సెయింట్ జోసెఫ్ కళాశాలలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. సోలో విభాగంలో బిషప్ అజరయ్య, ఎస్ఆర్ఆర్ కళాశాల, గుంటూరు హిందూ కళాశాల విద్యార్థులు, క్విజ్ విభాగంలో పీబీ సిద్ధార్థ, సెయింట్ జోసెఫ్ డిగ్రీ, కేబీఎన్ కళాశాల జట్లు మొదటి మూడు స్థానాల్లో గెలుపొందారు. వ్యాపార ప్రణాళిక విభాగంలో సెయింట్ జెసెఫ్ డిగ్రీ కళాశాల, విశాఖపట్నం గాయత్రి కళాశాల, విజయవాడ వెస్టిన్ కళాశాల జట్లు గెలిచాయి. మిస్టర్ బీమస్‌గా హైదరాబాద్ సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థి హంజ్ అలీ, మిస్ బీమస్‌గా సిద్ధార్థ మహిళ కళాశాల విద్యార్థి మీనాక్షి ఎంపికయ్యారు.

* ఆంధ్రప్రభ : 03.12.2022 *

## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసువాలి

### లయోలా కళాశాలలో అవగాహన

విజయవాడ కార్పోరేషన్ ,డిశంబర్ 2 (ప్రభన్యూస్).... ఆంధ్రా లయోలా కాలేజీ లో ఓటు అవగాహన కార్యక్రమం లో పి.యు. సి డి, కె. శకుంత ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి శకుంతల మాట్లాడుతు 18 సంవత్సరం నిండిన వారు అందరు ఓటరు నమోదు చేయుటకు , ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజాస్వామ్యం లో ఓటు యొక్క విలువ గురించి స్టూడెంట్స్ కి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పి ఒ,యు.సి.డి శకుంతల , ప్రిన్సిపాల్ రాజు,లైజీగ్ ఆఫీసర్ శ్యామ్యూల్ దయాకర్ ,ఈస్ట్ దిటి రవీంద్రసూపర్ వైజర్స్,బి.ఎల్.స్ లు లయోలా కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు

* ఈనాడు: 04.12.2022 *

## బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ



విజేతలతో ఫాదర్ అనిల్, నాగేంద్ర ప్రసాద్, సాయిరామ్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గత నెలలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్‌లో ఆంధ్రా లయోలా కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జట్టు క్రీడాకారులు ఎం.చంద్ర హర్ష, ఎం. క్లెమెంట్ బాబు, ఎన్.ఎల్.సుమంత్, కె.ఎం.శ్రీధర్ రెడ్డి, షేక్ సజీర్ వలీ, హేమంత్ రెడ్డి, వై.శామ్యూల్ థామస్‌లను డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ పి.అనిల్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ పి.సాయి రామ్, పి.డి. జాస్తి సాంబశివరావులు ప్రత్యేకంగా అభినందించారు.

* ఈనాడు: 04-03-2023 *

# దేశ ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన నెహ్రూ



జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సగాయ రాజ్, శ్రీనివాసరెడ్డి తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే, రాజనీతజ్ఞులు భవిష్యత్తు తరాలపై ఆలోచన చేస్తారని శాసనమండలి సభ్యులు కె.ఎల్. లక్ష్మణరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో 'నెహ్రూ పాలనా కాలంలో దేశాభివృద్ధి' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం పీజీ సెమినార్ హాలులో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రాజనీతజ్ఞుడని, ఆయన రాజ్యాంగానికి కావాల్సిన మౌలిక స్వరూపాన్ని అందించారన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పునాదులు, లౌకికతత్వం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, అత్యున్నత సాంకేతిక సంస్థల ఏర్పాటుకు తోడ్పడ్డారన్నారు. విమర్శకు అత్యంత సానుకూలతను ప్రదర్శించే వారన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ అప్పట్లో దేశం ఎదుర్కొంటున్న పరిస్థితులను అధిగమించడానికి ఆధునికీకరణకు నెహ్రూ తన వంతు కృషి చేశారన్నారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్‌లు నెహ్రూ కాలంలో విద్యా వ్యాప్తికి జరిగిన కృషిని ఉదహరించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆర్థిక విభాగం ఆచార్యులు ఓంకార్‌నాథ్ కీలకోపన్యాసం చేశారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో పలువురు నెహ్రూ కాలంలో జరిగిన అభివృద్ధిపై పత్ర సమర్పణలు చేశారు. సదస్సును కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎం.శ్రీనివాస్ రెడ్డి, దయాకర్‌లు పర్యవేక్షించగా, వైస్ ప్రిన్సిపల్ వై.టి.ప్రభు, బేబీ రాణి, లూర్థు రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనల దర్పణం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

**వి**ద్యార్థుల ప్రతిభ, వినూత్న ఆలోచనలకు సైన్స్ ప్రదర్శనలు తగిన వేదిక. ఆంధ్రా లయోల కళాశాల, సేఫ్, ఇన్‌స్పైర్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల 'సైన్స్ ఎక్స్‌పో-2023' స్థానిక లయోల కళాశాలలో జరుగుతోంది. లయోలతో పాటుగా జిల్లాలోని కేవీఎస్ఆర్, లయోల ఇంజినీరింగ్, లకిరెడ్డి బాల్ రెడ్డి, ధనేకుల ఇంజినీరింగ్, పి.బి.సిద్ధార్థ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్, కేబీఎన్, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలు భాగస్వామ్యంతో దీనిని నిర్వహిస్తున్నారు. 2021-22 విద్యా సంవత్సరానికి ఎన్టీఆర్ జిల్లాలో ఎంపికైన దాదాపు 167 ప్రాజెక్టులతో పాఠశాల విద్యార్థులు పోటీ పడుతున్నారు. భౌతిక, రసాయన, బయాలజీ, విజ్ఞానం, గణిత విభాగాల్లో విద్యార్థులు నమూనాలను ప్రదర్శించారు. దాదాపు 300కు పైగా ప్రాజెక్టులను నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తిలకించారు. ప్రాజెక్టులను ఓసారి పరికిద్దాం...

## కారుల్లోనూ బ్లాక్ బాక్సు



ఇప్పటి వరకు విమానాల్లో బ్లాక్ బాక్సును చూశాం. ప్రమాదాలు సంభవిస్తే దానిలో నిక్షిప్తమైన వివరాలతో ప్రమాదాలు ఎలా జరిగాయో అంచనా వేస్తుంటారు. ఈ క్రమంలో కార్లలో కూడా బ్లాక్ బాక్సును పెట్టవచ్చని విద్యార్థులు నిరూపించారు. వాహనం అతి వేగంగా వెళుతున్నా, మద్యం తాగి నడుపుతున్నా ఇట్టే పసికట్టే ఎలక్ట్రానిక్ పరికరాలను చోదకుడి ఎదురుగా ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా అతి వేగాన్ని, మద్యం తాగి నడిపే వారిని నివారించవచ్చు. ఈ ప్రాజెక్టును పి.బి.సిద్ధార్థ కళాశాల విద్యార్థులు ఎస్.మహేష్, వై.దత్తు రూపొందించి ప్రదర్శనకు ఉంచారు.





## ఆలోచింపజేస్తున్న సైన్స్ ప్రదర్శన

### యూవీ కిరణాలతో రక్షణ





కరోనా వంటి ప్రమాదకర వైరస్‌ల నుంచి బయటపడేసే ఆటోమ్యాటిక్ యూవీ శానిటైజర్‌ను రూపొందించింది కె.తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి సువర్చల. తక్కువ ఖర్చుతో యూవీ కిరణాలను పంపి శరీర అవయవాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను శుభ్రం చేసుకోవచ్చు. కార్యాలయాలు, బ్యాంకులు, కళాశాలలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. దీని రూపొందించడానికి సుమారు రూ.మూడు వేలు ఖర్చయింది.

## కాటాల నుంచి విద్యుత్తు

భారీ, అతిభారీ వాహనాల లోడు బరువు తూచే కాటాల కింద అధిక సామర్థ్యం కలిగిన షాక్ అబ్జార్బర్లను ఏర్పాటు చేస్తే యాంత్రిక శక్తి నుంచి విద్యుత్తును తయారు చేయవచ్చని చెబుతున్నారు లయోల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు జయదీప్, మోహన్, అభిమన్యు. అలా ఉత్పత్తయ్యే విద్యుత్తు ద్వారా బ్యాటరీలు ఛార్జింగ్ చేసి సంప్రదాయ వనరుగా వినియోగించుకోవచ్చు. భారీ సంస్థలు దీనిపై దృష్టి పెడితే ప్రభుత్వాలకు వెసులుబాటుగా ఉంటుందని వారు సూచిస్తున్నారు.

## స్వచ్ఛందంగా శుభ్రపరుచుకునేలా...



బెజవాడ వంటి నగరాల్లో రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సామాజిక మరుగుదొడ్లలో తగిన శుభ్రత లేక దుర్గంధం వస్తుంటుంది. ఆ ప్రాంతాల్లో స్వచ్ఛందంగా శుభ్రం చేసుకునే యంత్రాన్ని ఉంచితే బాగా ఉపయోగపడుతుందని తేలప్రోలు బాపనయ్య హైస్కూల్ విద్యార్థి టి.నిర్భయాంజన్ సూచిస్తున్నారు. వీటిని ఎవరికి వారే శుభ్రం చేసుకోవచ్చు. కేవలం 5 శాతం పనితో ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను శుభ్రమవుతాయి. రైల్వేస్టేషన్, బస్టేషన్, సినిమా హాళ్లు, బహిరంగ సభలు జరిగే రద్దీ ప్రాంతాల్లో కేవలం రూ.అయిదారు వేల ఖర్చుతో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈనాడు: 04.03.2023

ఈనాడు :- 04-03.2023

# దేశ ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన నెహ్రూ

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే, రాజనీతజ్ఞులు భవిష్యత్తు తరాలపై ఆలోచన చేస్తారని శాసనమండలి సభ్యులు కె.ఎల్. లక్ష్మణరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో 'నెహ్రూ పాలనా కాలంలో దేశాభివృద్ధి' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం పీజీ సెమినార్ హాలులో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రాజనీతజ్ఞుడని, ఆయన రాజ్యాంగానికి కావాల్సిన మౌలిక స్వరూపాన్ని అందించారన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పునాదులు, లౌకికతత్వం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, అత్యున్నత సాంకేతిక సంస్థల ఏర్పాటుకు తోడ్పడ్డారన్నారు. విమర్శకు అత్యంత సానుకూలతను ప్రదర్శించే వారన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ అప్పట్లో దేశం ఎదుర్కొంటున్న పరిస్థితులను అధిగమించడానికి ఆధునికీకరణకు నెహ్రూ తన వంతు కృషి చేశారన్నారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్‌లు నెహ్రూ కాలంలో విద్యా వ్యాప్తికి జరిగిన కృషిని ఉదహరించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆర్థిక విభాగం ఆచార్యులు ఓంకార్‌నాథ్ కీలకోపన్యాసం చేశారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో పలువురు నెహ్రూ కాలంలో జరిగిన అభివృద్ధిపై పత్ర సమర్పణలు చేశారు. సదస్సును కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎం.శ్రీనివాస్ రెడ్డి, దయాకర్‌లు పర్యవేక్షించగా, వైస్ ప్రిన్సిపల్ వై.టి.ప్రభు, బేబీ రాణి, లూర్దు రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సగాయ రాజ్, శ్రీనివాసరెడ్డి తదితరులు

* ఆంధ్రజ్యోతి : 04.03.2023 *

# నెహ్రూ ఒక రాజనీతి శాస్త్రవేత్త : ఎమ్మెల్సీ

**భారతీనగర్, మార్చి 3 :** జవహర్‌లాల్ నెహ్రూ ఒక రాజనీతి శాస్త్రవేత్త అని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో నెహ్రూ కాలం నాటి భారతదేశ అభివృద్ధి అనే అంశంపై కళాశాలలోని సెమినార్ హాల్‌లో అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, గౌరవ అతిథిగా ఏఎస్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అంజిరెడ్డి పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్సీ కె.ఎల్.లక్షణరావు జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయ నేత రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే, రాజనీతి శాస్త్రవేత్తలు భవిష్యత్తు తరాల గురించి ఆలోచిస్తారన్నారు. నెహ్రూ ఒక రాజనీతి శాస్త్రవేత్త అని అన్నారు. ఆయన ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టి రాజ్యాంగానికి కావాల్సిన మౌలిక స్వరూపాన్ని అందించడం జరిగిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పునాదులు, లౌకికతత్వం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత సాంకేతిక సంస్థను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఏఎస్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అంజిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ ఒక్క ఆర్థిక అభివృద్ధినే కాకుండా మౌలిక వసతులకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. అప్పుడు దేశం ఎదుర్కొన్న పరిస్థితులను అధిగమించేందుకు, ఆధునీకరణకు కృషి చేశారన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వివిధ వర్సిటీల ప్రొఫెసర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

* THE HANS INDIA: 04.04.2023 *



Andhra Loyola College management and staff with the students selected during a placement drive at the college in Vijayawada on Monday

# Accenture recruits 12 Loyola students

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

THE Training and Placement Cell announced that Accenture has selected 12 students pursuing final year degree course at Andhra Loyola College, for the position of 'System and Application Services Associate' with a package of Rs 3.4 lakh per annum.

The selected students have a background in B Sc with Maths, Physics, Computer Science, and Artificial Intelligence subjects. They expressed gratitude towards the college management and teachers, who supported them in achieving this success.

One of the selected students said, "I feel very proud and thankful to the college management and to my parents for encouraging me."

Training and Placement Officer of Andhra Loyola College Dr G Sahaya Baskaran said that they are proud of their students and their remarkable accomplishment. 'Our college remains committed to provide students with the best opportunities and support to help them achieve their career goals," he added.

Principal Fr Dr Kishore, Correspondent Fr Dr Sahayaraj and the staff of ALC congratulated the students.

* ఈనాడు: 04-04-2023 *

## ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న 12 మంది విద్యార్థులను యాక్సెంచర్ సంస్థ ఉద్యోగాలకు ఎంపిక చేసింది. సంస్థలో సిస్టమ్ అండ్ అప్లికేషన్ సర్వీసెస్ అసోసియేట్ ఉద్యోగానికి ఏడాదికి రూ.3.4 లక్షల ప్యాకేజీతో ఎంపికయ్యారని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ప్రకటించింది. గణితం, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ సైన్స్ సబ్జెక్టులతో బీఎస్సీ డిగ్రీ చదివిన వీరంతా సాఫ్ట్‌వేర్ విద్యార్థులతో పోటీపడ్డారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్లేస్‌మెంట్ అధికారి జి.సహాయ భాస్కరన్, అధ్యాపకులు అభినందించారు.

## అసోసియేట్ ఉద్యోగాలకు లయోల విద్యార్థుల ఎంపిక

**భారతీనగర్, ఏప్రిల్ 3:** ఆంధ్రా లయోల కళాశాలలోని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న 12 మంది విద్యార్థులను సిస్టమ్ అండ్ అప్లికేషన్ సర్వీసెస్ అసోసియేట్ ఉద్యోగాలకు ఏడాదికి రూ.3.4 లక్షల ప్యాకేజీతో యాక్సెంచర్ మల్టీనేషనల్ కంపెనీ ఎంపిక చేసిందని ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ ప్రకటించినట్లు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ జి. సహాయ భాస్కరన్ తెలిపారు.

* ఆంధ్రజ్యోతి: 04-04-2023 *

## ప్రాంగణ ఎంపికలో లయోలా విద్యార్థుల ప్రతిభ



ఎంపికైన విద్యార్థులు

**గుణదల,ఏప్రిల్ 3 (ప్రభన్యూస్):** ఆంధ్ర లయోలా కళాశాలలో చివరి సంవత్సరం డిగ్రీ కోర్సు నుండి 12 మంది విద్యార్థులను సిస్టమ్ అండ్ అప్లికేషన్ సర్వీసెస్ అసోసియేట్ పదవికి ఏడాదికి రూ. 3.4 లక్షల ప్యాకేజీతో యాక్సెంచర్ ఎంపికైనట్లు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డాక్టర్ సహాయ భాస్కరన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు గణితం, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ సైన్స్ సబ్జెక్టులతో బి యస్సీ చదువుతున్నట్లు తెలిపారు. ఈ విజయంలో తమకు సహకరించిన కళాశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తమను ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు చాలా గర్వంగా, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులకు వారి కెరీర్‌ను సాధించడంలో సహాయపడటానికి ఉత్తమ అవకాశాలను సహాయాన్ని అందించడానికి మా కళాశాల కట్టుబడి ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, కరస్పాండెంట్ డాక్టర్ సహాయరాజ్ లు అని విద్యార్థులను అభినందించారు.

* ఆంధ్రప్రభ: 04.04.2023 *

2022-2023

* ఈనాడు
04-07-2022 *

2022-2023

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థులే కళాశాల పురోగతికి పట్టుకొమ్మలని ఆంధ్రా లయోల కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం(ఆల్కా) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం కళాశాల సెమినార్ హాలులో జరిగింది. ఆల్కా అధ్యక్షుడు హరిశ్చంద్ర ప్రసాద్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా వెంకట్ చెంగవల్లి, ఉపాధ్యక్షుడిగా ఎయిర్ వైస్ మార్షల్ జె.రాజేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఎ.వై.అప్పారాయలు, కోశాధికారిగా పింగళి గీతా మాధుర్య, సంయుక్త కార్యదర్శిగా అగస్టీన్ జ్యోతిరాజ్, వి.కృష్ణ ప్రసాద్, సభ్యులుగా టీవీఎస్ కుమార్, బి.సుందర బాబు, ఎ.మహేష్ కుమార్‌రెడ్డి, వి.వి.రవి ప్రసాద్, బోడా ఆనంద్ కుమార్‌లు నియమితులయ్యారు. గత మూడేళ్ల వార్షిక నివేదికను కార్యదర్శి మువ్వా శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కస్తూరి శివశంకర్‌లు వెల్లడించగా సభ్యులు ఆమోదించారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఫాదర్ రాజు, ఫాదర్ బుచ్చిబాబు, ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్‌లు మాట్లాడారు. ఎన్నికల అధికారిగా దారా గోపి, పూర్వ విద్యార్థులు ఎంసీ దాస్, డాక్టర్ మోహన్ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర బాస్, ఆర్.కాంత్‌లు పాల్గొన్నారు. ఎంతో మంది ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.



నూతన కమిటీతో ఫాదర్లు రాజు, ఫ్రాన్సిస్ జేవియర్, ఎంసీ దాస్ తదితరులు

ఈనాడు 04-07-2022

## పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థులే కళాశాల పురోగతికి పట్టుకొమ్మలని ఆంధ్రా లయోల కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం(ఆల్కా) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం కళాశాల సెమినార్ హాలులో జరిగింది. ఆల్కా అధ్యక్షుడు హరిశ్చంద్ర ప్రసాద్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా వెంకట్ చెంగవల్లి, ఉపాధ్యక్షుడిగా ఎయిర్ వైస్ మార్షల్ జె.రాజేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఎ.వై.అప్పారాయలు, కోశాధికారిగా పింగళి గీతా మాధుర్య, సంయుక్త కార్యదర్శిగా అగస్టీన్ జ్యోతిరాజ్, వి.కృష్ణ ప్రసాద్, సభ్యులుగా టీవీఎస్ కుమార్, బి.సుందర బాబు, ఎ.మహేష్ కుమార్‌రెడ్డి, వి.వి.రవి ప్రసాద్, బోడా ఆనంద్ కుమార్‌లు నియమితులయ్యారు. గత మూడేళ్ల వార్షిక నివేదికను కార్యదర్శి మొవ్వా శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కస్తూరి శివశంకర్‌లు వెల్లడించగా సభ్యులు ఆమోదించారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఫాదర్ రాజు, ఫాదర్ బుచ్చిబాబు, ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్‌లు మాట్లాడారు. ఎన్నికల అధికారిగా దారా గోపి, పూర్వ విద్యార్థులు ఎంసీ దాస్, డాక్టర్ మోహన్ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర భాస్, ఆర్.కాంత్‌లు పాల్గొన్నారు. ఎంతో మంది ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.



నూతన కమిటీతో ఫాదర్లు రాజు, ఫ్రాన్సిస్ జేవియర్, ఎంసీ దాస్ తదితరులు

## ఆంధ్రా లయోలాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



విజయవాడ, జూలై 3(ప్రభ న్యూస్) : ఆంధ్రాలయోల లో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లో నూతన అధ్యక్షునిగా వెంకట్ చంగవల్లి ప్రధాన కార్యదర్శిగా ఏ వై అప్పారాయలు ఎన్నికయినట్టు సంఘ ఎన్నికల అధికారి దారా గోపి ప్రకటించారు. ఆదివారం ఉదయం కళాశాల ప్రాంగణంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

సంఘం ఉపాధ్యక్షునిగా రిటైర్డ్ ఎయిర్ వైస్ మార్షల్ జె రాజేంద్ర, సంయుక్త కార్యదర్శులుగా అగస్టీన్ జ్యోతిరాజ్ వి కృష్ణ ప్రసాద్, కోశాధికారిగా పింగళి గీతా మాధుర్య ఎన్నికయ్యారు.

వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా బి సుందర రాజు, ఏ మహేష్ కుమార్ రెడ్డి, వి వి రవి ప్రసాద్, బోడ ఆనందకుమార్ టి వి ఎస్ కుమార్ ఎన్నికయ్యారు.సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ హరీష్ చంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సంఘకార్యాదర్శి డాక్టర్ మొవ్వ శ్రీనివాస రెడ్డి ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను, కోశాధికారి కస్తూరి శివశంకర్ ప్రవేశపెట్టిన ఆర్థిక నివేదికను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఫాదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

04-07-2022

* ఈనాడు: 05.01.2023 *

## వాయుసేన విద్యార్థినికి అభినందన

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీ వాయు సేన విద్యార్థి ఎం.సాయి తేజస్విని(డిగ్రీ తృతీయ) సాధించిన కీర్తి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్ అన్నారు. గత ఏడాది డిసెంబరు 12వ తేదీ నుంచి 23 వరకు బంగ్లాదేశ్‌లో జరిగిన యూత్ ఎక్ఛేంజి కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ8(ఎ) ఎన్‌సీసీ వాయుసేన విభాగం తరపున ఎం.సాయి తేజస్విని ఎంపికై పర్యటించి తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ లూర్ధు రాజ్, ఫాదర్ అనిల్ కుమార్, ఫాదర్ ప్రభు, 8(ఎ) ఎన్‌సీసీ వాయుసేన విభాగం కమాండింగ్ అధికారి వింగ్ కమాండర్ శివ శంకరం, ఫ్లయింగ్ అధికారి జాన్సన్‌లు తేజస్వినిని ప్రత్యేకంగా అభినందించారు.



**సాయి తేజస్వినితో ప్రిన్సిపల్ కిశోర్, జాన్సన్‌లు**

## చారిత్రక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించాలి

**మొగల్రాజపురం(విజయవాడతూర్పు):** చారిత్రక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి వాటి చారిత్రక విశేషాలను తెలుసుకోవాలని ఆంధ్రా లయోలా కళాశాల అధ్యాపకుడు మొవ్వ శ్రీనివాస రెడ్డి చెప్పారు. వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ స్కూల్‌లో బుధవారం సీబీఎస్ఈ వారి సూచనల మేరకు స్కూల్‌లోని విద్యార్థులతో యువ టూరిజం క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. టూరిజం శాఖ నోడల్ అధికారి రత్న సేనాపతి, అసిస్టెంట్ మేనేజర్ చేతన్ జదార్ మాట్లాడుతూ.. చారిత్రక కట్టడాలు, కళా ఖండాల పూర్వ వైభవాన్ని, చరిత్ర గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ క్లబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సభ అనంతరం విద్యార్థులను బందరురోడ్డులో బాపు మ్యూజియం సందర్శనకు తీసుకువెళ్లారు. ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి**

* సాక్షి: 05.01.2023 *

* ఈనాడు: 05-11-2022 *

## అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాల నూతన స్టాఫ్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఛైర్మన్‌గా జి.మురళీ కృష్ణ, వైస్ ఛైర్మన్‌గా బాలాజీ భాను, కార్యదర్శిగా జి.ఎ.ప్రసాదరావు, కోశాధికారిగా సీహెచ్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రమాణం చేశారు. కళాశాల యాజమాన్యం సహకారంతో అధ్యాపకుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తామని ఛైర్మన్ పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో పీహెచ్‌డీ పట్టా సాధించిన కళాశాల అధ్యాపకులు కె.బాల చంద్ర, కె.సాయి భవాని, కె.ఎస్.వి.ఆర్.లక్ష్మి, డి.బాల, డి.తబిత, పి.వేణుగోపాల్, బి.బాలాజీ భానులను యాజమాన్యం సన్మానించింది.

* ఆంధ్రజ్యోతి: 06.01.2023 *

## లయోలలో సాంస్కృతిక ఉత్సవాలు



విద్యార్థినుల డ్యాన్సులు

భారతీనగర్, జనవరి 5: ఆంధ్ర లయోల కళాశాలలో డిగ్రీ, పీజీ విభాగం ఆధ్వర్యంలో సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ లయోల విద్యార్థుల్లోని అభివృద్ధికి ప్రాముఖ్యతని స్తుందన్నారు. ఇలాంటి పోటీలు వారిలోని సహజమైన ప్రతిభను పెంపొందించుకోవడానికి సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు క్విజ్, నృత్యం, పాటలు, డిబేట్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఆంధ్ర కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ మమత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో గురువారం స్ఫూర్తి-2023 కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. రెండో రోజు కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రూప్ డ్యాన్స్, సింగింగ్, వ్యాసరచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజన వెలికితీయడానికి తమ కళాశాల కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్, డీన్ డాక్టర్ మమత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి: 06.01.2023 *

* ఆంధ్రజ్యోతి : 07-01-2023 *

## లయోలలో సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు



భారతీనగర్, జనవరి 6: కళలు విద్యార్థుల్లోని ప్రతిభను కనబరుస్తాయని ఏపీ పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లజ్వంతి నాయుడు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో డిగ్రీ, పీజీ విభాగం ఆధ్వర్యంలో సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ లజ్వంతి నాయుడు పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, నృత్యం, పాటలు, డిబేట్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ మమత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయోలాలో సాంస్కృతిక ఉత్సవాలు




విద్యార్థుల సాంస్కృతిక నృత్యం

గుణదల,జనవరి 6(ప్రభన్యూస్): స్ఫూర్తి-2023 పేరుతో ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ, పీజీ విభాగాల సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలో కెపాసిటీ బిల్డింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. లజ్వంతి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు విలువను జోడించే టాపింగ్స్ లాంటివన్నారు. విద్యార్థులు బృందాలు, పౌర సామాజిక విధులలో ఎలా పని చేయాలో నేర్చుకుంటారని తెలిపారు. ప్రాపంచిక దృష్టిని పొందడానికి సహాయ పడతాయని తెలిపారు. విజేతలను, నిర్వాహకులను ఆమె అభినందించారు. క్విజ్, డ్యాన్స్, గానం, డిబేట్, వ్యాసరచన, వక్తృత్వంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్. కిషోర్ వైస్ ప్రిన్సిపాల్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ మమత, విద్యార్థి సమన్వయకర్తలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ . 07-01-2023 *

* ఈనాడు: 07.01.2023 *

## ముగిసిన 'స్ఫూర్తి-2కె23' పోటీలు



అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విలువలు పెంచే విధంగా సాంస్కృతిక పోటీలు సాగాలని రాష్ట్ర పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లజ్వంతి నాయుడు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ, పీజీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు 'స్ఫూర్తి -2కె23' శుక్రవారం ముగిశాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. క్విజ్, చర్చ, వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్, పద్య పఠన విభాగాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ సాయి మమత పాల్గొన్నారు.

### నేడు ఎథ్నిక్ డే...

సాంస్కృతిక, సంప్రదాయాల మేళవింపుగా సాగే 'ఎథ్నిక్ డే'ను శనివారం లయోల కళాశాలలో నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల వంటకాలు, ఆచారాలకు సంబంధించి ప్రదర్శనను నిర్వహించనున్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థుల నృత్య ప్రదర్శన

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లజ్వంతి నాయుడు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో మూడు రోజుల పాటు జరిగిన స్ఫూర్తి-2023 శుక్రవారం ముగిసింది. లజ్వంతి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వినియోగించుకుని ప్రతిభావంతులు కావాలని సూచించారు. విద్యార్థుల్లో సృజన వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. గ్రూప్ డ్యాన్స్, సింగింగ్, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత జాతి ఔన్నత్యాన్ని చాటుతూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయ రాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్, డీన్ డాక్టర్ మమత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి: 07.01.2023 *

* సాక్షి : 07.01.2023 *

2. Ethnic Day, 07.01.2023

సాక్షి



● యువతకు 'స్ఫూర్తి'

Date: 08/01/2023, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main), Page: 19
Source: https://epaper.sakshi.com/

సాక్షి



నడిచొచ్చిన సంప్రదాయం

* ఆంధ్ర జ్యోతి : 07.02.2023 *



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న వీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్యామల

# విద్యార్థులు కనీస అభ్యాసన స్థాయి ఏర్పర్చుకోవాలి

- రెమిడియల్ క్లాసులు ప్రారంభం

గవర్నర్‌పేట, ఫిబ్రవరి 6 : రెమిడియల్ క్లాసులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కనీస అబ్యాసన స్థాయి ఏర్పర్చుకోవాలని వీఎంసీ అడిషనల్ కమిషనర్ (జనరల్) వి.శ్యామల కోరారు. ట్రాన్స్‌ఫర్‌మేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ త్రూ కమ్యూనిటీ పార్టిసిపేషన్‌లో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల సహకారంతో 6, 7, 8 తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు నిర్వహించే రెమిడియల్ క్లాసులను సోమవారం సూర్యారావుపేటలోని శ్రీ కర్నాటి రామమోహనరావు వీఎంసీ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల క్లాసులు ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు లయోలా కళాశాల విద్యార్థులచే రెమిడియల్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ పి.కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నాంచారయ్య, హైస్కూల్స్ సూపర్‌వైజర్స్ రాజశేఖర్, ఎస్‌కే సైదా, ఉపాధ్యాయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

* ఈనాడు : 07.02.2023 *

# వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విజయవాడ నగరపాలక సంస్థ: విద్యావ్యాప్తి అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా వెనుకబడిన విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్(జనరల్) ఎం.శ్యామల అన్నారు. చదువులో వెనుకబడిన 6,7,8 తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఆంధ్రా లయోలా కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభలో ముందుండే కళాశాల విద్యార్థులు వాలంటీర్లగా ముందుకొచ్చి, ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేకంగా క్లాసులు నిర్వహిస్తామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ మాట్లాడుతూ తాము పంపుతున్న వాలంటీర్ల ద్వారా విద్యార్థులంతా చక్కగా చదువుకుని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంచారయ్య, స్కూల్స్ సూపర్‌వైజర్స్ రాజశేఖర్, ఎస్. కె. సైదా, హుస్సేన్, కోఆర్డినేటర్లు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు: 07.03.2023 *

# పుస్తక పఠనం... బహుముఖ ప్రయోజనం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలలో కాలయాపన చేస్తోంది. అలాంటి వారి దృష్టిని పుస్తకాల వైపు మరల్చడానికి ఆంధ్రా లయోల కళాశాల మంచి ప్రయత్నం చేస్తోంది. పుస్తక సమీక్ష సంఘాన్ని ఏర్పాటు చేసింది. కళాశాల సీనియర్ అధ్యాపకులు, మెంటార్లతో ఏర్పడిన సంఘం పఠనాశక్తి ఉన్న విద్యార్థుల జాబితాను రూపొందించింది. ప్రతి నెలలో ఒక పుస్తక సమీక్ష నిర్వహించడానికి చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు ఇలా 66 పుస్తక సమీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో అధ్యయనంపై జిజ్ఞాస పెంచేలా ప్రయత్నిస్తోంది. కరోనా మహమ్మారి తర్వాత గత విద్యా సంవత్సరంలో 8 పుస్తక సమీక్షలు నిర్వహించారు. సమీక్షతో తమకు బహుముఖ ప్రయోజనం కలిగిందని విద్యార్థులు తెలిపారు. అవి వారి మాటల్లోనే...



పుస్తక సమీక్ష చేసిన విద్యార్థినిని అభినందిస్తున్న వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్.రాజు, పక్కన శ్రీకుమార్, ప్రసాదరావు

## సంకల్ప బలం ఏర్పడింది



మున్షి ప్రేమ్‌చంద్ రాసిన 'గబన్' పుస్తకాన్ని చదివా. ఇందులో స్వాతంత్ర్య సమయంలో ఓ మున్సిపల్ కార్యాలయం నుంచి డబ్బు కాజేసి కోర్ కతాలో శిక్ష అనుభవిస్తున్న ఓ వ్యక్తి భార్య సంకల్ప బలంతో పోరాడి తన మాంగల్యాన్ని రక్షించుకున్న తీరు నాకు ఎంతో నచ్చింది. జీవితంలో ఏదైనా సాధించవచ్చనే సంకల్ప బలం నాలో ఏర్పడింది. ఎటువంటి విషయాలనైనా కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. -సోమితా రెడ్డి, సీనియర్ ఇంటర్

## సమీక్షకులను ఇలా ఎంపిక చేశాం

పుస్తకాల అలవాటు ఉన్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సమీక్ష సంఘంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. సంఘంలో పొందుపర్చిన పుస్తకాలను విద్యార్థులే ఎంపిక చేసుకుంటారు. వీరికి కళాశాల అధ్యాపకులు మెంటారుగా వ్యవహరిస్తారు. విద్యార్థికి పుస్తకాన్ని ఇచ్చి చదివిన తర్వాత ఒక సంక్షిప్త వ్యాసం రాయాలి. అరగంట సేపు పుస్తకంలో ఉన్న విషయాలను తులనాత్మక దృష్టితో సమీక్షించాలి. అలా చేసిన వారికి ప్రశంసాపత్రంతో పాటు యాజమాన్యం అభినందనలు అందజేస్తుంది. పుస్తక సమీక్ష లక్ష్యాన్ని చేరుకునేందుకు, ఉద్యోగాల కల్పనకు ఎంతో తోడ్పడుతుంది. పుస్తకాలు చదివిన ఎంతో మంది రచయితలు, అధ్యాపకులు, ఉద్యోగులుగా రాణిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర కళాశాలలు నిర్వహిస్తున్నాయి. -జి.ప్రసాదరావు, తుమ్మల శ్రీకుమార్, సంఘం ప్రతినిధులు.

## ఒడుదొడుకులను అధిగమించొచ్చని నేర్చుకున్నా...



చిన్నతనం నుంచి పుస్తకాలు చదివే అలవాటు ఉంది. హెలెన్ కెల్లర్ రచించిన ది స్టోరీ ఆఫ్ మై లైఫ్ పుస్తకాన్ని సమీక్షించా. చూపు లేకపోయినా ఆత్మవిశ్వాసంతో ఎలాంటి కష్టాలనైనా, అవరోధాలనైనా అధిగమించవచ్చని ప్రపంచాన్ని జయించవచ్చని పుస్తక సారాంశం. జీవితంలో ఎటువంటి ఒడుదొడుకులైనా అధిగమిస్తూ ఎలా ముందుకు వెళ్లవచ్చో నేర్చుకున్నా.

-కె.మేఘన, బీఎస్సీ తృతీయ సంవత్సరం

## స్ఫూర్తి కలిగించింది



అయిదేళ్ల వయసులోనే తల్లి చనిపోయింది. అమ్మమ్మ దగ్గరే ఉంటున్నా. ప్రస్తుతం చెల్లి, అమ్మమ్మ బాధ్యత నాపై ఉంది. కళాశాల ముగిసిన తర్వాత ప్రైవేటు ట్యూషన్లు చెబుతూ వారిని పోషిస్తున్నా. టంగుటూరి ప్రకాశం పంతులు రచించిన 'నా జీవిత యాత్ర' పుస్తకాన్ని సమీక్షించాను. విద్య, రాజకీయాల్లో టంగుటూరి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని, వాటిని పట్టుదలతో అధిగమించారు. స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించారు. ఆయన జీవిత చరిత్ర నాలో ఎంతో స్ఫూర్తి కలిగించింది. -లీనా, సీనియర్ ఇంటర్

## ఆలోచింపజేసింది



చిన్నప్పటి నుంచి అన్ని రంగాల్లోనూ రాణిస్తే మనో ధైర్యం వస్తుందని, సొంత కాళ్లపై నిలబడవచ్చని నమ్మాను. ఈ ఏడాది జనవరిలో యానీ ఫ్రాంక్ రచించిన 'ది డైరీ ఆఫ్ యంగ్ గర్ల్' పుస్తకాన్ని చదివాను. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఓ కుటుంబం ఎదుర్కొన్న బాధ, వ్యధలతో ఓ బాలిక తన డైరీలో రాసుకున్న అంశాలు నన్ను కట్టిపడేశాయి. రచయిత ఈ పుస్తకాన్ని 75 భాషల్లో ప్రచురించారు. బాలిక స్ఫూర్తి, అవగాహన నన్ను ఆలోచింపజేసింది.

-వందన, సీనియర్ ఇంటర్

# విశ్వదాభివేమ.. కవి సార్వభౌమ

• ఆటవెలది ఈటెగా విసిరిన దిట్ట • ఛాందస భావాలకు తొలి అడ్డుకట్ట • రేపు అధికారికంగా వేమన జయంతి ఉత్సవాలు



పెదకాకాని మండలం వెనిగండ్లలో 1947లో ఏర్పాటుచేసిన వేమన విగ్రహం

'విశ్వదాభిరామ వినుర వేమ' అనే మాట వినని తెలుగువారు ఉండరు. వానకు తడవనివారు, ఒక వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి. అంత ప్రఖ్యాతి గాంచిన మహాకవి యోగి వేమనకు సొంత రాష్ట్రంలో తగిన గౌరవం దక్కటం లేదనే భావన ఇక తొలగిపోనుంది. యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఏటా జనవరి 19న అధికారికంగా జరపనుంది. ఈ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 164 జీవోను గత నెల 30న విడుదల చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గల వేమన అభిమానులు ఆనందించే విషయమిది.

\- గుంటూరు డెస్క్

తెలుగువారికి ఎంతో సారస్వత సేవ చేసిన బ్రిటిష్ అధికారి సీపీ బ్రౌన్‌తోనే వేమన పద్యాలు వెలుగులోకి వచ్చాయి. పామరులకు కూడా అర్థమయేలా పద్యాలు చెప్పి, మెప్పించిన కవి వేమన. ఆటవెలదిలో అద్భుతమైన కవిత్వం, అనంత విలువలు గల సలహాలు, సూచనలు, తెలుగు సంగతులు ఇమిడ్చిన మహానుభావుడు వేమన. యవ్వనంలో వేశ్యాలోలుడిగా వ్యవహరించినా, కొంతకాలానికి విరక్తి చెంది, తపస్సు చేసి యోగిగా మారారు. సమాజానికి హితబోధ చేస్తూ వేలాది పద్యాలు చెప్పారు. చివరకు కడప దగ్గరి పామూరు కొండ గుహలో శార్వరి నామ సంవత్సరం శ్రీరామనవమి నాడు సమాధి చెందారు. కదిరి తాలూకాలోని కటారుపల్లెలోని వేమన సమాధి ప్రసిద్ధి చెందినది. వేమన జీవితకాలం 1652–1730గా పరిశోధకులు పేర్కొన్నారు.

### సామాజిక చైతన్య గీతాలు ఆ పద్యాలు...

వేమన పద్యాలు లోక నీతులు. పద్యాలన్నిటినీ ఆటవెలది చంధస్సులోనే చెప్పాడు. సామాజిక చైతన్యం ఆ పద్యాల లక్షణం. సమాజంలో ఆయన స్పృజించని అంశం లేదు. అన్ని సమస్యలను భిన్న కోణాల్లోంచి దర్శించి, ఆ దర్శన వైశిష్ట్యాన్ని తన పద్యాలలో ప్రదర్శించారు. కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరిట దోపిడీలను ఎలుగెత్తటమే కాకుండా విగ్రహారాధనను నిరసించారు. కుహనా గురువులు, దొంగ సన్యాసుల దోపిడీలు...ఒకటేమిటి? ప్రతి సామాజిక అస్తవ్యస్తతపైన తన కలాన్ని ఝుళిపించారాయన. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు. సాధారణంగా మొదటి రెండు పాదాల్లోనూ నీతిని ప్రతిపాదించి మూడో పాదంలో దానికి తగిన సామ్యం చూపాడు.

'అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను/సజ్జనుండు పలుకు చల్లగాను/కంచుమ్రోగినట్లు కనకంబు మ్రోగునా/ విశ్వదాభిరామ వినుర వేమ' అని చాటారు. మరో పద్యంలో 'విద్యలేనివాడు విద్వాంసు చేరువ/నుండగానె పండితుండు కాడు/కొలది హంసల కడ కొక్కెరలున్నట్లు/ విశ్వదాభి రామ వినుర వేమ!'అన్నారు. కొన్ని పద్యాల్లో ముందే సామ్యం చెప్పి, తర్వాత నీతిని చెప్పాడు. అందుకు 'అనగననగరాగ మతిశయించుచునుండు/తినగ తినగ వేము తియ్యనుండు/ సాధనమున పనులు సమకూరు ధరలోన/విశ్వదాభిరామ వినుర వేమ' ఉదాహరణ. పద్యంలో నాలుగో పాదం 'విశ్వదాభిరామ వినుర వేమ' అనే మకుటం. విశ్వద అంటే విశ్వకారకుడికి, అభిరామ అంటే ప్రియమైన వాడని, అంటే సృష్టికర్తకు ప్రియమైన వేమా, వినుము–అని ఈ మకుటానికి అర్థం చెప్పారు పండితులు. బ్రౌను మహాశయుడు ఇదే అర్థంతో వేమన పద్యాలను ఇంగ్లిష్‌లోకి అనువదించారు.

### వేమన కీర్తిని అజరామరం చేశారు...

తెలుగువారిలో వేమన కీర్తిని అజరామరం చేయటానికి కృషి చేసినవారు కట్టమంచి రామలింగారెడ్డి. రాష్ట్రంలో పలుచోట్ల వేమన జయంతి ఉత్సవాలు, సంఘాల ఏర్పాటును సాధించారు. కొమర్రాజు వేంకట లక్ష్మణరావు, వేటూరి ప్రభాకరశాస్త్రి వేమనను సంస్కర్తగా ప్రస్తుతించారు. ఆరుద్ర 'మన వేమన' పుస్తకాన్ని రచించారు. డాక్టర్ ఎన్.గోపి, బంగోరె వంటి కవులు, రచయితలు వేమన రచనలపై పరిశోధనలు చేశారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వరరావుచే కేంద్ర సాహిత్య అకాడమీ వేమన జీవిత చరిత్రను రాయించి 14 భాషల్లోకి అనువదింపజేసింది. ఆంగ్ల, ఐరోపా భాషలన్నింటిలోకి, అన్ని ద్రావిడ భాషల్లోకి వేమన పద్యాలు అనువాదమయ్యాయి. వేమనకు లభించిన గౌరవం మరే తెలుగు కవికీ లభించలేదు. ఐక్యరాజ్యసమితి–యునెస్కో విభాగం, ప్రపంచ భాషా కవుల్లో గొప్పవారిని ఎంపిక చేసే సందర్భంలో వేమనను ఎన్నుకుని, ఆ రచనలను పలు భాషల్లోకి అనువదింపజేశారు. వేమన జీవిచరిత్ర, యోగి వేమన (1947), యోగి వేమన (1988), శ్రీవేమన చరిత్ర (1986) పేర్లతో సినిమాలుగా ప్రజలను అలరించాయి. పౌరాణిక నటుడు గుమ్మడి గోపాలకృష్ణ రూపొందించిన 'యోగి వేమన' సీరియల్ టీవీ ఛానల్‌లో ప్రసారమైంది. ఇంతటి కీర్తిని పొందిన వేమన జయంతికి పొరుగునున్న కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఏటా తగిన నిధులను కేటాయిస్తూ, తాలూకా, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తోంది. మైసూర్ మహారాజ సంస్థాన్ ఏనాడో వేమన ప్రాశస్త్యాన్ని గుర్తించింది. తెలుగు రాష్ట్రాల్లో వేమనకు, ఆయన సాహిత్యానికి తగిన ప్రచారం, గౌరవాన్ని కల్పించటం లేదనేది నిష్ఠురసత్యం.



మోదుకూరు గ్రామంలో వేమన విగ్రహం

## వేమనను కనుగొన్న బ్రౌన్...

వేమన పద్యాలు వందల సంవత్సరాల వరకు గ్రంథస్థం కాలేదు. కేవలం సామాన్యుల నాల్కలపైనే నడయాడుతూ వచ్చాయి. 1731లో ఫాదర్ లెగాక్ తొలిసారిగా వేమన పద్యాలు సేకరించాడని పరిశోధకుల భావన. 1816లో ఒక ఫ్రెంచి మిషనరీ, తర్వాత ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్‌లు వేమన పద్యాలెన్నింటినో సేకరించారు. తాను వేమనను కనుగొన్నానని బ్రౌన్ సాధికారికంగా ప్రకటించుకొన్నాడు.

వందలాది పద్యాలను సేకరించి వాటిని లాటిన్, ఇంగ్లిష్ భాషల్లోకి అనువదించారు. అలాగే హెన్నీ బ్లూచాంప్ (1897), విలియమ్ హోవర్డ్ కాంబెల్ (1920), జీయూ పోప్, సీఈ గోవర్ వంటి ఆంగ్ల సాహితీవేత్తలు, వేమనను లోకకవిగా కీర్తించారు.

మహాకవి పేరిట విశ్వవిద్యాలయం..

ఆ మహాకవి పేరిట దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కడప జిల్లాలో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని నిర్మించి అనేక కోర్సులతో విద్యను అందించడంతోపాటు వేమన జీవితం మరుగున పడకుండా భావితరాలకు అందించడం గమనార్హం.

దీనిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై 1929 నుంచి వేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న తెనాలి సమీపంలోని మోదుకూరు గ్రామంలోని వేమన జయంతి ఉత్సవ కమిటీ హర్షం తెలియజేసింది.

### నాడే సాహసోపేత హేతువాది...

ఆ కాలం పరిస్థితుల ప్రకారం వేమనను గొప్ప హేతువాదిగా ప్రశంసించింది సాహితీలోకం. సమాజంలో ప్రబలంగా పాతుకుపోయిన ఆచారాలు, మూఢనమ్మకాలను ఆ రోజుల్లో అంత నిశితంగా ఎత్తిచూపటానికి ఎంతటి ఆత్మస్థైర్యం, అవగాహన కావాలి. విగ్రహారాధనను విమర్శిస్తూ...'పలుగు రాళ్ల దెచ్చి/ పరగ గుడులు కట్టి/ చెలగి శిలల సేవ జేయనేల?/ శిలల సేవ జేయ ఫలమేమి కలుగురా?'అని ప్రశ్నించారు. కుల విచక్షణలోని డొల్లతనం గురించి... 'మాలవానినంటి/ మరి నీట మునిగితే/ కాటికేగునపుడు కాల్చు మాల/ అప్పుడంటినంటు ఇప్పుడెందేగెనో?...' అనడిగారు.

ఈనాడు. 07-04.2023

# చరిత్ర పాఠ్యాంశాలను చేర్చాలి

**కరెన్సీనగర్, న్యూస్ టుడే:** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సంస్థ 11, 12 తరగతులకు సంబంధించి చరిత్ర పాఠ్యాంశాల నుంచి మొగలుల చరిత్రను తొలగించడం దేశ చరిత్రకు విఘాతమని ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొవ్వా శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ చర్యతో దేశ చరిత్రకు భంగం కలుగుతుందన్నారు. ముఖ్యమైన చారిత్రకాంశాలను విద్యార్థులు తెలుసుకోలేరన్నారు. గతంలో దేశ చరిత్రకు విభిన్న భావాల సైద్ధాంతిక విబేధాలున్న చరిత్రకారులు చేయని పనిని ఇప్పుడు చేయడం చరిత్రను విస్మరించడమవుతుందన్నారు. ఇలా తొలగించుకుంటూ పోతే మిగిలేదేమిటని ప్రశ్నించారు. ఇలాంటి చర్యను అందరూ ఖండించాలన్నారు.



డాక్టర్ మొవ్వా శ్రీనివాస రెడ్డి

**2022-23**

7-09-2022



విజయవాడ తూర్పు

# లక్ష్యంపై గురి

పతకాలు పొందిన ఎన్‌సీసీ వాయుసేన కేడెట్లు

* ఈనాడు : 08.12.2022 *

## ఆధిక్యంలో ఎస్సారార్, లయోలా జట్లు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆతిథ్య ఆంధ్రా లయలా కళాశాల, ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్లు లీగ్‌లో నాలుగేసి పాయింట్లతో సమానంగా నిలిచి ముందంజలో కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన పోటీల్లో ఎస్సారార్ అండ్ సీవీఆర్ జట్టు 9-1 గోల్స్ తేడాతో నలంద డిగ్రీ కళాశాలపై, ఆంధ్రా లయోలా జట్టు 8-0 గోల్స్ తేడాతో పీబీ సిద్ధార్థ జట్టుపై విజయం సాధించాయి. మరో మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు 2-0 గోల్స్ తేడాతో నలంద డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించి తృతీయ స్థానాన్ని ఖరారు చేసుకుంది. పోటీలను కళాశాల వ్యాయామ సంచాలకుడు జేవీ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షించారు.

* ఈనాడు: 08.01.2023 *



కళ్లకు గంతలు కట్టుకొని గీతలు దాటాలిలా..



ఫ్యాషన్ షోలో తళుక్కుమన్న అమ్మాయిలు

# ఉత్సవం.. ఉత్సాహం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాలలో 'ఎత్నిక్ డే' శనివారం ఉత్సాహంగా సాగింది. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వారి వేషభాషలతో అలరించారు. అభిరుచులను తోటి వారితో కలసి పంచుకున్నారు. స్టాల్స్‌లో తమ రాష్ట్రానికి చెందిన వంటకాలను ప్రదర్శించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రా అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో ఇలాంటి ఉత్సవాల అవసరం ఎంతో ఉందన్నారు. విద్యార్థినులు సంప్రదాయ లంగా, ఓణీలు, విద్యార్థులు పంచెకట్టుతో ఆకట్టుకున్నారు. రెక్టార్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ సాయి మమత, సమన్వయకర్త సహాయ భాస్కరన్, బోధనాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజేతలు వీరే...:** ఎత్నిక్ డేలో వేషధారణ పోటీల్లో ప్రవల్లిక(ద్వితీయ బీఎస్సీ), వినయ్ (ద్వితీయ బీఎస్సీ), మౌనిక(ప్రథమ బీఎస్సీ) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రథమ బహుమతి ఎంబీఏ విభాగానికి, ద్వితీయ బహుమతి చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు, తృతీయ బహుమతి ఫుడ్ టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లభించింది.



సినిమా పాటలకు నృత్యం చేస్తూ..

* 08-03-2023 *

ఈనాడు
epaper.eenadu.net

# 14న గణిత శాస్త్ర సదస్సు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ కిషోర్, వేణుగోపాలరావు తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం గోడపత్రికను ప్రిన్సిపల్ జి.పి.పి.కిషోర్ ఆవిష్కరించారు. సదస్సులో గణిత శాస్త్రంలోని వివిధ రంగాల్లో గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించనున్నట్లు తెలిపారు. సదస్సులో ఒమన్ దేశం నుంచి ఏ.మహేశ్వరరావు, చెన్నై లయోలా నుంచి పలినాడర్, రాయలసీమ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సుందరానంద్, పలు విశ్వవిద్యాలయాల నుంచి త్రిమూర్తి, రవికుమార్, సతీష్ కుమార్, సుధాకర్ పాల్గొననున్నారని చెప్పారు. గణిత శాస్త్ర అధ్యాపకులు పరుచూరి వేణుగోపాలరావు, కో-కన్వీనర్లు అనూరాధ, పద్మావతి, లలిత, కిరణ్‌కుమార్, నాగ కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

Date : 08/03/2023 EditionName : ANDHRA PRADESH PageNo :

సాక్షి

# 14న గణితశాస్త్ర అంతర్జాతీయ సదస్సు



గుణదల(విజయవాడ తూర్పు): గణిత శాస్త్రం పై అవగాహన పెంపొందించడానికి తమ కళాశాలలో ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీపీ కిషోర్ అన్నారు. కాలేజీలోని కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గణిత శాస్త్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సదస్సుకు ఏపీలోని పలు కళాశాలల నుంచి గణిత శాస్త్ర అధ్యాపకులు, విశ్లేషకులు హాజరుకానున్నారని వివరించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, కో కన్వీనర్లు అనురాధ, పద్మావతి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

Date: 08/03/2023, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main), Page: 11
Source : https://epaper.sakshi.com/

* [illegible] : 08.03.2023 *

# 14 నుంచి గణితశాస్త్ర విభాగంలో అంతర్జాతీయ సదస్సు

భారతీనగర్ : ఆంధ్రా లయోలా కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 14నుంచి 16వరకు 3 రోజులపాటు గణితశాస్త్రంలోని ఆధునిక పోకడలు, వివిధ రంగాల్లో గణితశాస్త్ర ప్రాముఖ్యతను తెలిపే సదస్సులను నిర్వహిస్తామన్నారు. ఒమన్ దేశం గణితశాస్త్ర ఆచార్యుడు వి.మహేశ్వరరావు, చెన్నై లయోలా కళాశాల విశ్రాంత ఆచార్యుడు పతినాథన్, రాయలసీమ వర్సిటీ ఆచార్యుడు పి.వి.సుందరానంద్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు ఆచార్య త్రిమూర్తి, వివిధ వర్సిటీలు, కళాశాలల ఆచార్యులు పాల్గొని గణితశాస్త్రంలోని అంశాలను వివరిస్తారన్నారు. కన్వీనర్, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పరుచూరి వేణుగోపాల్‌రావు, కో-కన్వీనర్లు అనురాధ, పద్మావతి, కార్యనిర్వాహక కార్యదర్శులు ఫాదర్ జి.కిరణ్‌కుమార్, కె.నాగకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI , 08.03.2023

* THE NEW INDIAN EXPRESS * 09.02.2023 *

# Seven Loyala college students selected for internship in Dubai

**EXPRESS NEWS SERVICE** @Vijayawada

DEGREE Students of Andhra Loyola College from Hotel Management department are set for the journey to Dubai and Mauritius for Internship with stipend and accommodation.

The luxury property of Dubai Hyatt and Marriott Mauritius hotels conducted a recruitment drive in Bangalore. IIHM and other local college students attended the interview and bagged recruitment offers. Among them, Seven students of Loyala selected. Principal Fr Kishore praised the students and HoD.

## ఇంటర్న్‌షిప్‌కు లయోల హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల ఎంపిక

భారతీనగర్, ఫిబ్రవరి 8: ఆంధ్రా లయోలా కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఏడుగురు ఇంటర్న్‌షిప్ శిక్షణ కోసం దుబాయ్, మారిషస్‌లకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పి. కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన జాబ్ మేళాలో దుబాయ్ హయత్, మారియట్ మారిషస్ హోటళ్లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలిపారు.

* ఆంధ్రజ్యోతి : 09.02.2023 *

* సాక్షి : 09.12.2022 *

# ఏకలవ్య జాతీయ క్రీడలకు ఏపీ ఆతిథ్యం

## 17 నుంచి 22 వరకు విజయవాడ, ఏఎన్‌యూలో నిర్వహణ

సాక్షి, అమరావతి: మరో క్రీడా సంబరానికి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఈ మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం రాష్ట్రానికి దక్కింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ క్రీడలు డిసెంబర్ 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ గురువారం మీడియాకు విడుదల చేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ క్రీడలను విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీ, గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పోటీల్లో 24 రాష్ట్రాల నుంచి దాదాపు 4,500 మంది విద్యార్థులు, 450 మంది పర్యవేక్షకులు పాల్గొంటారు. ఈ క్రీడలు చివరిసారిగా 2019లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగాయి. కరోనా కారణంగా 2020, 2021లో పోటీలు రద్దయ్యాయి. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించనున్నారు. గతంలో కంటే ఘనంగా ఈ పోటీలను నిర్వహించేందుకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈ క్రీడల నిర్వహణ కోసం ఎగ్జిక్యూటివ్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డుకు చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, వైస్ చైర్మన్‌గా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గిరిజన సంక్షేమ గురుకులాల సంస్థ జాయింట్ సెక్రటరీ పి.హేమలత రాణి, సభ్యులుగా గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జాహ్నవి మేడిద, గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్, ట్రైకార్ ఎండీ ఇ.రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎస్.శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు.

## ఫుట్‌బాల్ పోటీల్లో 'లయోలా' సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల ఫుట్‌బాల్ టోర్నీలో ఆతిథ్య కళాశాల జట్టు లీగ్‌లో ఆరు పాయింట్లతో విజేతగా నిలిచింది. ఎస్సార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు ద్వితీయ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నాయి. విజేతగా నిలిచిన ఆంధ్రా లయోలా కళాశాల జట్టుకు ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్, కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ జీఏపీ కిశోర్ ట్రోఫీని అందించి అభినందించారు. కళాశాల వ్యాయామ సంచాలకుడు జేవీ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



లయోలా జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్. చిత్రంలో నాగేంద్రప్రసాద్

* ఈనాడు: 09.12.2022 *

* ఈనాడు: 10.01.2023 *

# విలువలకు నిదర్శనం టంగుటూరి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం ఐదు దశాబ్దాల పాటు ఆంధ్రా రాజకీయాలను శాసించిన దురంధరుడని ఆంధ్రా లయోల కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వై.టి.




**రీనాను అభినందిస్తున్న ఫాదర్ ప్రభు, రాజు, ప్రసాదరావు తదితరులు**

ప్రభు అన్నారు. కళాశాల పుస్తక సమీక్ష సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం రచించిన 'నా జీవిత యాత్ర' పుస్తక సమీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దీనిని సమీక్షించిన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థిని కె.రీనా మాట్లాడుతూ విలువలకు, ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనంగా ప్రకాశం పంతులు నిలిచారన్నారు. అవినీతి రహిత సమాజం కావాలంటే ఆయన లాంటి వ్యక్తులు రాజకీయాల్లో అవసరమని పేర్కొన్నారు. మెంటారుగా రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.టి.ఎస్.ఎస్.రాజు వ్యవహరించారు. గ్రంథాలయాధికారి జీ.ఎ.ప్రసాదరావు, సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, ఫాదర్ రాజు, శ్రావణ్ కుమార్, చందన కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

* [illegible]: 10.12.2022 *

# ACADEMIC ACTIVITIES (2022-23)

1. Guest Lecture Bharathiya Basha Divas 10.12.2022

ABN
ఆంధ్రజ్యోతి

## భారతీయ భాషా దివస్ వేడుకలు

భారతీనగర్, డిసెంబరు 10: ఆధునిక తమిళ కవిత్వానికి ఆద్యుడైన కవి సుబ్రహ్మణ్య భారతి జయంతిని పురస్కరించుకొని ఆంధ్ర లయోల కళాశాల సెమినార్ హాల్‌లో భారతీయ భాషా దివస్ వేడుకల కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆక్టివిటీస్ అధికారి డాక్టర్ టి.సాయి మమత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ గోళ్ల నారాయణరావు హాజరై భాషల గొప్పతనాన్ని వివరించారు. ఎన్ని ఎక్కువ భాషలు నేర్చుకుంటే భవిష్యత్తు అంతా ఆనందదాయకంగా ఉంటుందన్నారు. డిసెంబరు 11క భారతీయ భాషా దివస్‌గా జరుపుకోవాలని యూజీసీ సూచించిందని దాని ప్రతిగా ఈ రోజు ఈ వేడుక జరుగుతుందని కళాశాల ఓరియంటల్ భాషా శాఖాధిపతి డాక్టర్ కోలా శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని 18 ఇతర భారతీయ భాషలకు చెందిన విద్యార్థులు, వారి మాతృభాషలో చక్కని పద్యాలను చదివి వాటి భావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బి. బాలకుమార్, ఫౌండర్, డాక్టర్ బి.రాజు డీన్ఆఫ్ ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్, డాక్టర్ ఎల్.శోభా తదితరులు పాల్గొన్నారు.

Date: 11/12/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

* ఈనాడు: 12.04.2023 *

నేడు ఆంధ్రా లయోలా కళాశాల

# ప్లాటినం జూబ్లీ వేడుకలు



కరపత్రం విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ కిషోర్, కరస్పాండెంట్ సగాయ రాజ్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా కళాశాల ఏర్పడి 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్‌లు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 1953లో ఫాదర్ ఫ్రాన్సిస్ దేవయ్య, అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి సీఆర్ రెడ్డి సంయుక్తంగా జెస్యూట్ కళాశాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని యోచించారన్నారు. అప్పట్లో మెరుగైన విద్యకు తమిళనాడు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. దీంతో 1954లో ఫాదర్ ఇగ్నేషియస్ ముమ్మడిచే పనులు ప్రారంభించారు. అదే ఏడాది మొదటి విద్యా సంవత్సరానికి అంకురార్పణ జరిగిందన్నారు. ప్రస్తుతం 5 ఇంటర్మీడియట్ గ్రూపులు, 31 డిగ్రీ కోర్సులు, రెండు పీజీ విభాగాలతో కళాశాల నడుస్తోంది. మొత్తం 5680 మంది విద్యార్థులు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. 1990లో లలిత, జానపద, సాంస్కృతిక కళలకు సంబంధించి కళాదర్శినిని ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ఆవరణలో 2008లో ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాలను, 2023లో యూత్ ఎంపవర్‌మెంట్ సర్వీస్ పేరిట బ్లాకు ప్రారంభించామన్నారు. కళాశాలలో చదివిన వారిలో గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైద్యులు, ఇంజినీర్లు, సమాజానికి సేవ చేస్తున్న ఎంతో మంది విద్యావేత్తలు ఉన్నారన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులంతా సంఘంగా ఏర్పడి నిరుపేద పిల్లలకు ఆల్కా స్కూల్ ఏర్పాటు చేశారన్నారు. నూతన అకడమిక్ బ్లాకులను ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్, మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబులు ప్రారంభిస్తానన్నారు. సమావేశంలో సహాయ భాస్కరన్, మొవ్వా శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, వైస్ ప్రిన్సిపళ్లు ఫాదర్ అనిల్, ప్రభులు పాల్గొన్నారు.

* సాక్షి: 12-04-2023 *

# నేడు ఆంధ్ర లయోలా ప్లాటినం జూబ్లీ

గుణదల (విజయవాడ తూర్పు): ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ఆంధ్రలయోలా కళాశాల మంచి గుర్తింపు సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ అన్నారు. కళాశాల ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రలయోలా కళాశాల స్థాపించి ఇప్పటికి 70 వసంతాలు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, అధ్యాపకులు సహాయ భాస్కరన్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

* THE HANS INDIA : 12-04-2023 *

# Inauguration of 2 new academic blocks at Loyola college today



The newly-constructed academic block at Andhra Loyola College in Vijayawada

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

COINCIDING with the platinum jubilee celebrations of Andhra Loyola College, Andhra Pradesh Governor Justice S Abdul Nazeer and Mizoram Governor Dr Kambhampati Hari Babu will inaugurate Platinum Jubilee celebrations and two new academic blocks on Wednesday.

Announcing this at a press conference on the college premises here on Tuesday, Principal Fr GAP Kishore said that it was a proud moment for the college to inform that Mizoram Governor is the illustrious alumnus of the college. He said the foundation stone for the College was laid way back in 1953 by the then Governor CM Trivedi, who was the first Governor of Andhra after the formation of linguistic States. Now, the guest of honour for the new academic blocks is another Governor, who is the product of Andhra Loyola College, he added.

Correspondent Fr Sahaya Raj said that the college currently offers 5 Intermediate groups, 31 undergraduate programmes and two postgraduate programmes with a student strength of 5,680. He said that Andhra Loyola College has diversified over the years, starting Kaladarshini, an institute of fine and folk arts and culture in 1990, Andhra Loyola Institute of Engineering and Technology in 2008, and Youth Empowerment Service - Jesuits (YES-J) in March 2023. The College has produced many illustrious alumni, including Governors, Chief Ministers, Union and State Ministers, high court judges, MPs, MLAs, doctors, engineers, and academicians who have been serving society. The Andhra Loyola College Alumni Association has been active in contributing to the college's infrastructure, scholarships, and running a free school for the poorest children in the vicinity.

Media coordinator Dr G Sahaya Baskaran, ALC Staff Association secretary Dr Prasad, HoD of History Dr Movva Srinivasa Reddy, Vice- Principals Fr Prabhu and Fr Anil were present.

* ఆంధ్ర ప్రభ: 12-04-2023 *

# నేడు లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు



ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఫాదర్లు

గుణదల, ఏప్రిల్ 11(ప్రభ న్యూస్) : ఆంధ్రా లయోలా కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఈ నెల 12న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.కిషోర్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 4.30 గంటలకు జరిగే ఉత్సవాలతో పాటు రెండు కొత్త అకడమిక్ బ్లాకుల ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ , మిజోరాం రాష్ట్రాల గవర్నర్లు, జస్టిస్ (రిటైర్డ్) ఎస్ అబ్దుల్ నజీర్, డాక్టర్ కంభంపాటి హరిబాబులు ముఖ్య అతిథిగా, గౌరవ అతిథిగా హాజ రౌతారని తెలిపారు. కళాశాల హాకీ గ్రౌండ్స్‌లో ప్లాటినం జూబ్లీ ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి. ప్రిన్సిపాల్ ఫాదర్ బిషప్ ఇగ్నేషియస్ మమ్మడి, రెవ ఫాదర్ కృషి వల్ల 1953 లో విజయవాడ లో ఆంధ్ర లయోలా కళాశాల స్థాపించబడిందని కిషోర్ చెప్పారు. కె. ఫ్రాన్సిస్ దేవయ్య, యస్ జె. ఆంధ్ర విశ్వవిద్యాలయం. వ్యవస్థాపకుడు, అప్పటి వైస్ ఛాన్సలర్ అయిన సర్ సి ఆర్ రెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ లో జెస్యూట్ కళాశాల ఆలోచన వచ్చిందన్నారు. గతంలో తమిళనాడులోని జెస్యూట్ కళాశాలలకు వెళ్ళాల్సిన తెలుగు మాట్లాడే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ కళాశాల స్థాపించబడిందని తెలిపారు. కళాశాల మొత్తం 5680 మంది విద్యార్థులతో ప్రస్తుతం 5 ఇంటర్మీడియట్ గ్రూపులు, 31 అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, 2 పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తోందని వివ రించారు. ఈ కళాశాల గవర్నర్‌లు, ముఖ్య మంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయ మూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైద్యులు, ఇంజనీర్లు, సమాజానికి సేవ చేస్తున్న విద్యావేత్తలతో సహా అనేక మంది ప్రముఖ పూర్వ విద్యార్థులను తయారు చేసిందని తెలిపారు. అనంతరం ఉత్సవాల బ్రోచర్ ని ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఏఎల్‌సీ స్టాఫ్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ప్రసాద్, హెచ్‌ఓడీ ఆఫ్ హిస్టరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ ప్రో. ప్రభు, అనిల్, డాక్టర్ జి సహాయ భాస్కరన్ పాల్గొన్నారు.

# నేడు లయోల ప్లాటినం జూబ్లీ వేడుకలు

భారతీనగర్ : ఆంధ్ర లయోల కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు, రెండు అకడమిక్ బ్లాకుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు మంగళవారం కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలు సాయంత్రం 4.30 గంటలకు కళాశాల లైబ్రరీ సమీపంలో ప్రారంభమవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్, మిజోరాం రాష్ట్రాల గవర్నర్లు జస్టిస్ (రిటైర్డ్) ఎస్. అబ్దుల్ నజీర్, డాక్టర్ కంభంపాటి హరిబాబు ముఖ్యఅతిథి, గౌరవ అతిథులుగా పాల్గొంటారన్నారు.

* ఆంధ్రజ్యోతి: 12-04-2023 *

* THE NEW INDIAN EXPRESS : 13.04.2023 *



S Abdul Nazeer inaugurating academic blocks at Loyola College | PRASANT MADUGULA

# Andhra Loyola College gets new academic blocks

EXPRESS NEWS SERVICE
@ Vijayawada

GOVERNOR S Abdul Nazeer inaugurated the new academic blocks of Andhra Loyola College and participated as Chief Guest at the inauguration of Platinum Jubilee Year celebrations of the college, here on Wednesday.

Speaking on the occasion, Governor Abdul Nazeer said, "Andhra Pradesh is a major education hub in the country and is leading in higher education sector with the existence of three central universities, 20 autonomous institutions, 25 State universities, four deemed universities and five private universities."

The Governor said that the State government has also established several new higher educational institutions such as Tribal Engineering College at Kurupam, JNTU – Gurajada at Vizianagaram, Andhra Kesari University at Ongole, Dr YSR Architecture and Fine Arts University at YSR Kadapa, Cluster University at Kurnool, apart from 17 medical colleges being set up in addition to the existing 11 medical colleges, with a view to ensure accessibility of medical education to all sections of the society.

"As per the provisions of AP Reorganisation Act, 2014, the Central government has taken steps to establish several educational institutions of national importance in the State after the bifurcation like the IIT Tirupati, NIT Tadepalligudem, IIM Visakhapatnam, IISER Tirupati, Central University Anantapur, IIPE Visakhapatnam, IIIT in Kurnool, which have already started functioning. AP has certainly made a firm foot in higher education sector in the country," said the Governor.

# AP A MAJOR EDU HUB NOW: GUV

## Says that the State government established 17 new medical colleges to ensure accessibility of medical education to all sections of the society

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

GOVERNOR S Abdul Nazeer inaugurated the new Academic Blocks of Andhra Loyola College and participated as the chief guest at the inauguration of Platinum Jubilee Year celebrations of the College here on Wednesday.

Speaking on the occasion, the Governor said that Andhra Pradesh is a major education hub in the country and is leading in higher education sector with the existence of three Central Universities, 20 Autonomous Institutions, 25 State Universities, four Deemed Universities and five Private Universities.

"The State government has also established several new higher educational institutions such as Tribal Engineering College at Kurupam, JNTU – Gurajada at Vizianagaram, Andhra Kesari University at Ongole, Dr YSR Architecture and Fine Arts University at YSR Kadapa, Cluster University at Kurnool, apart from 17 medical colleges being set up in addition to the existing 11 medical colleges, with a view to ensure accessibility of medical education to all sections of the society," he said.



Governor S Abdul Nazeer inaugurating the new academic blocks of Andhra Loyola College in Vijayawada on Wednesday

Governor Abdul Nazeer further said that as per the provisions of AP Reorganisation Act, 2014, the Central government has taken steps to establish several educational institutions of national importance in the State after the State bifurcation, like the IIT-Tirupati, NIT-Tadepalligudem, IIM- Visakhapatnam, IISER-Tirupati, Central University-Anantapur, IIPE-Visakhapatnam, IIIT in Kurnool, which have already started functioning. The Governor said that with the functioning of these institutions of higher learning, Andhra Pradesh has certainly made a firm footing in higher education sector in the country and advised the students to make utmost use of them.

He said that the celebration of Platinum Jubilee year by Andhra Loyola College, Vijayawada, is a unique milestone and a remarkable occasion in the annals of the institution and that the college has produced many illustrious alumni including Dr Kambhampati Hari Babu, Governor of Mizoram, the late Dr YS Rajasekhar Reddy, former Chief Minister of united Andhra Pradesh, and many others in several years of its journey.

Earlier, the Governor felicitated senior Faculty members of the college and presented medals to meritorious students.

APSCHE Chairman Prof K Hemachandra Reddy, correspondent Fr Dr Sagayaraj, Principal Fr Dr Kishore, Krishna University Vice-Chancellor Dr K Rama Mohana Rao, president Fr Dr KA Stanislaus, Loyola College Society Vice-President Rev Fr Balashowry, district Collector S Dilli Rao, were among the dignitaries, who participated in the programme.

* HANS INDIA : 13.04.2023 *

* DECCAN CHONICLE : 13.04.2023 *

# Gov. emphasises on education

DC CORRESPONDENT
VIJAYAWADA, APRIL 12



Andhra Pradesh Governor Justice (Rtd) S. Abdul Nazeer has emphasised the importance of education in the growth and development of a society.

The Governor inaugurated the platinum jubilee celebrations of the Andhra Loyola College (Autonomous) here and two new academic blocks at the college's hockey ground on Wednesday.

He stated education is the most powerful weapon that can change not only lives but the world.

"Basic education is the primary tool to build character," he said and asked the students to acquire the best education and serve the society and the country in all possible manners.

Governor Nazeer said Andhra Pradesh is a major education hub and leading in the higher education sector with the presence of three central Universities, 20 autonomous educational institutions, 25 state universities, four deemed universities and five private universities.

The Governor said that the state government has also established several new higher educational institutions such as the Tribal Engineering College at Kurupam, JNTU – Gurajada at Vizianagaram, the Andhra Kesari University at Ongole, the Dr YSR Architecture and Fine Arts University at YSR Kadapa.

# లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు

## ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలకు దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉందని, ఇక్కడ చదివిన వారు ఎంతో మంది దేశ, విదేశాలలో ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. రానున్న కాలంలో మరింత మందిని ఉన్నత స్థానానికి తీసుకువెళ్లి చక్కటి విద్యను అందించడంలో లయోలా కళాశాల కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా కళాశాలలో నూతనంగా నిర్మించిన ప్లాటినం జూబ్లీ మెమోరియల్ బిల్డింగ్‌ను , కమ్యూనిటీ విలేజ్ బిల్డింగ్‌లను రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలకు ఎంతో చరిత్ర ఉందన్నారు. 1953లో లయోలా కళాశాలను ప్రారంభిం చారని అప్పటి నుండి నేటి వరకు ఉన్నత విలువలతో కూడిన విద్యాను అందించడంలో లయోలా అగ్రస్థానంలో ఉందన్నారు. ఇంటర్, డిగ్రీతో పాటు పిజి కోర్సులు, ఇంజనీరింగ్ కోర్సులను కూడా అందిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీవిపి కిషోర్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏవిధంగా అభివృద్ధి సాధించిందో నివేదికను అందచేశారు. ఈకార్యక్రమంలో కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రామమోహనరావు, విజయవాడ డయోసిస్ బిషప్ రెవరెంట్ డాక్టర్ టి.జోసఫ్ రాజారావు, కళాశాల మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ జి.సహాయ భాస్కరన్ , పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

* ప్రజాశక్తి : 13.04.2023 *

* ఈనాడు : 13.04.2023 *

# నాణ్యమైన విద్యకు లయోలా శ్రీకారం

## ప్లాటినం జూబ్లీ వేడుకల్లో గవర్నరు



నూతన బ్లాకులను ప్రారంభిస్తున్న జస్టిస్ అబ్దుల్ నజీర్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్య అందించేందుకు ఆంధ్రా లయోల కళాశాల అంకురార్పణ చేసిందని ఆంధ్రప్రదేశ్ గవర్నరు జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. కళాశాల ఏర్పడి 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. రెండు కొత్త అకడమిక్ బ్లాకులను కలెక్టర్ డిల్లీరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ యువతకు ఆదర్శనీయుడన్నారు. యువత అభ్యున్నతికి ఆయా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మూడు కేంద్రీయ, 20 స్వయం ప్రతిపత్తి, 20 రాష్ట్ర వ్యాప్త, నాలుగు డీమ్డ్ విశ్వవిద్యాలయాలున్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ కళాశాల నివేదికను వెల్లండించారు. కళాశాలలో 25 ఏళ్ల బోధనావృత్తిని పూర్తి చేసుకున్న అధ్యాపకులను గవర్నర్ చేతులమీదుగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బిషప్ జోసెఫ్ రాజారావు, నెల్లూరు బిషప్ ఎం.డి.ప్రకాశరావు, ఏపీఎస్‌సీహెచ్‌ఈ (ఆప్షే) ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రామమోహన్ రావు, ప్రొవెన్షియల్ స్టెయిన్‌స్లా, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, రెక్టార్ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రధాన విద్యా కేంద్రం ఆంధ్రప్రదేశ్

### ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్



మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

గుణదల(విజయవాడ తూర్పు): దేశంలోనే ప్రధాన విద్యాకేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విరాజిల్లుతోందని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. నూతన అకడమిక్ బ్లాక్‌లను ప్రారంభించి మాట్లాడారు. మూడు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 20 స్వయం ప్రతిపత్తి సంస్థలు, 25 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, నాలుగు డీమ్డ్ యూనివర్సిటీలు, ఐదు ప్రైవేట్ యూనివర్సిటీలతో ఉన్నత విద్యారంగంలో రాష్ట్రం అగ్రగామిగా ఉందన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల, విజయనగరం గురజాడలో జేఎన్‌టీయూ, ఒంగోలులో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం, వైఎస్సార్ కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీ వంటి అనేక కొత్త ఉన్నత విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంస్థ చరిత్రలో అపూర్వమైన ఘట్టమన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులను గవర్నర్ అబ్దుల్ నజీర్ సత్కరించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సగాయరాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, కృష్ణా యూనివర్సిటీ వీసీ డాక్టర్ కె.రామమోహనరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పాల్గొన్నారు.

* సాక్షి : 13.04.2023 *

* THE HINDU: 13.04.2023 *

# Andhra Pradesh is a major education hub in India, says Governor

**The Hindu Bureau**
VIJAYAWADA

Andhra Pradesh is a major education hub in the country and it is leading in the higher education sector, Governor S. Abdul Nazeer has said.

Speaking at a function organised by the Andhra Loyola College (ALC) to mark the institution's platinum jubilee celebrations, Mr. Nazeer pointed out that the State had three Central Universities, 20 autonomous institutions, 25 State universities, four deemed universities and five private universities.

He said that the State government had established several new higher educational institutions such as the Tribal Engineering College at Kurupam, JNTU-Gurajada at Vizianagaram, Andhra Kesari University at Ongole, Dr. YSR Architecture and Fine Arts University at Kadapa and Cluster University at Kurnool. Besides, 17 new medical colleges were being set up in addition to the existing 11 medical colleges to make medical education accessible to all sections of society.

As per the provisions of Andhra Pradesh Reorganisation Act, 2014, the Central government had initiated steps to establish educational institutions of national importance in the State after bifurcation. They included IIT-Tirupati, NIT-Tadepalligudem, IIM-Visakhapatnam, IISER-Tirupati, Central University in Anantapur, IIPE-Visakhapatnam and IIIT in Kurnool which had already started functioning. He urged the students to make the best of the new facilities created in the State.

Referring to the platinum jubilee year of the college, he said it was an important milestone for the institution which had produced illustrious alumni like the present Governor of Mizoram K. Hari Babu and former Chief Minister of the united Andhra Pradesh Y. S. Rajasekhara Reddy among others.



Governor S. Abdul Nazeer inaugurating academic blocks at Andhra Loyola College on Wednesday. K.V.S. GIRI

* THE TIMES OF INDIA: 13.04.2023 *

## Guv graces Loyola platinum jubilee

**Vijayawada:** Governor S Abdul Nazeer inaugurated the platinum jubilee celebrations and two new academic blocks at Andhra Loyola College in the city on Wednesday. The governor emphasised on the importance of education in the growth and development of society in his speech. The teaching and non-teaching staff of the college who completed 25 years of service were felicitated on the occasion. Prizes were distributed to students for academic excellence. AP higher education council chairman Prof K Hemachandra Reddy, Krishna University vice-chancellor Prof K. Rama Mohana Rao, Rev Dr T Joseph Raja Rao, bishop of Vijayawada Diocese, and others attended the programme. TNN

* ఆంధ్రజ్యోతి : 13.04.2023 *

● 'ఆంధ్ర లయోల' ప్లాటినం జూబ్లీ




ఆంధ్ర లయోల కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని బెలూన్లు ఎగురవేశారు.

# లయోల ప్లాటినం జూబ్లీ.. ఓ మైలురాయి

● గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :** విజయవాడ ఆంధ్ర లయోల కళాశాల ప్లాటినం జూబ్లీ జరుపుకోవడం సంస్థ చరిత్రలో ఒక అపూర్వమైన మైలురాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం ఆంధ్ర లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహూతులను ఆకట్టుకుంది. తొలుత లయోలా కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనంతో గవర్నర్‌కు స్వాగతం పలికారు. కళాశాల ప్లాటినం జూబ్లీ పోస్టర్‌ను గవర్నర్ విడుదల చేసి బెలూన్లు ఎగరేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన ప్లాటినం జూబ్లీ మెమోరియల్ బిల్డింగ్, కమ్యూనిటీ కళాశాల బిల్డింగులను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఉన్నత విద్యారంగంలో



మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

ఆంధ్రప్రదేశ్ స్థిరపడిందన్నారు. లయోలా కళాశాలలో చదివిన వారు పలు రంగాల్లో ఉన్నత పదవులను అలంకరించారని కొనియాడారు. మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వంటి గొప్ప నాయకులు ఈ కళాశాలల్లోనే చదువుకున్న వారేనని గుర్తుచేశారు. సమాజంలో అన్ని వర్గాల వారికి విద్య వైద్యం అందుబాటులో ఉండేలన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన విద్యా కేంద్రంగా ఉందని, 3 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 20 స్వయం ప్రతిపత్తి సంస్థలు, 25 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 4 డీమ్డ్ యూనివర్సిటీలు కలిగి విద్యా రంగంలోనే అగ్రగామిగా ఉందన్నారు. విశాఖపట్నం, కర్నూలులోని ఐఐఐటీలు ఇప్పటికే పని ప్రారంభించాయన్నారు. కళాశాలలో 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న బోధన, బోధనేతర సిబ్బందిని కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ ప్రొ కె.హేమచంద్రారెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కె.రామ్మోహన్‌రావు, విజయవాడ డయోసిస్ బిషప్ జోసెఫ్ రాజా, కరస్పాండెంట్ రెవరెండం ఫాదర్ సగయరాజ్ పాల్గొన్నారు.

* ఈనాడు: 14.02.2023 *

# జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలి



ప్రేమ్‌కుమార్‌ను సత్కరిస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, అనిల, రమణ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అంతరిక్షం, క్యాన్సర్ నివారణలో మెటీరియల్ సైన్స్ ప్రాముఖ్యం ఎంతో ఉందని ఆదాయపు పన్ను శాఖ సహాయ కమిషనర్ పి.ప్రేమ్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం, లయోల ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'మెటీరియల్ సైన్స్‌లో ఆధునిక పోకడలు' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జీవితంలో సాధించిన దానితో సంతృప్తి పడకుండా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత సాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాతృభాషను విస్మరించకూడదని, తెలుగు దినపత్రిక 'ఈనాడు'లో వస్తున్న కదనాలు చదువుతూ భాషను మెరుగుపర్చుకోవాలని సూచించారు. కేఎల్ విశ్వవిద్యాలయం ఆచార్యులు బి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగంలో మెటీరియల్ సైన్స్ ప్రాధాన్యాన్ని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ వై.టి.ప్రభు, సదస్సు కన్వీనర్ డాక్టర్ జి.వి.రమణ, రసాయన శాస్త్ర విభాగాధిపతి పి.అనిల, కో-కన్వీనర్ కె.సి.హెచ్.కృష్ణరాజు, అధ్యాపకులు రాయపరెడ్డి, థామస్ పాల్గొన్నారు.

2/14/23, 7:27 AM https://epaper.thehansindia.com/Home/PrintArticle?OrgId=1427c28eb02

THE HANS INDIA

VIJAYAWADA, 14/02/2023, Page 02

# Material Science can help in sustainable development: Expert



* THE HANS INDIA: 14.02.2023 *

ఈనాడు : 14.11.2022

## ప్రమాణాలకు అనుగుణంగా పరిశోధన పత్రాలు



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, కరస్పాండెంట్ సగాయ రాజ్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆన్‌లైన్ సమాచారంతో అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా పరిశోధన పత్రాలు రూపొందించాలని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆంగ్ల విభాగం, ఈఎల్‌టీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల ఆన్‌లైన్ కార్యశాల బుధవారంతో ముగిసింది. పరిశోధన పత్రాల తయారీ, సమర్పించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ప్రమాణాలపై కళాశాల ఈఎల్‌టీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బొల్లవరపు రాజా పేర్కొన్నారు. పరిశోధన పత్రాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉద్యోగ అవకాశాలపై ఆన్‌లైన్‌లో ఆంగ్ల విభాగాధిపతి రంగబాబు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాజా, ఆంగ్ల విభాగం సీనియర్ అధ్యాపకులు దాసరి ప్రదీప్, సాయి మమత పాల్గొన్నారు.

**2022-2023**

1. One-Day Workshop on " on 14.11.2022

* ఈనాడు, 15.03.2023 *

ఈనాడు
epaper.eenadu.net

## ప్రతి రంగం గణిత మిళితమే

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రతి రంగంలోనూ గణిత శాస్త్రం ప్రాముఖ్యత ఉందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. ఆంధ్రాలయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆయన గణిత శాస్త్రానికి, కంప్యూటర్ సైన్స్‌కు ఉన్న అనుబంధాన్ని వివరించారు. డి.డి.రత్నాకర్, ఫాదర్ సగాయ రాజ్, కిషోర్, రెక్టార్ ఫాదర్ బాల శౌరి, పరుచూరి వేణుగోపాలరావు, అనూరాధ, ఆరోగ్య స్వామి, పద్మావతి, కవిత, నాగ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

Date : 15/03/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

* 15.03.2023 *

సాక్షి

## లయోలలో గణిత సదస్సు

గుణదల (విజయవాడ తూర్పు): గణిత శాస్త్రం పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని నాగార్జున విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.గంగాధర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో మూడు రోజులు జరిగే అంతర్జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. జనోవా విశ్వవిద్యాలయం సీనియర్ డైరెక్టర్ డి. రత్నాకర్, లయోల వెక్టర్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

Date: 15/03/2023, Edition: Vijayawada (Vijayawada East), Page: 9
Source : https://epaper.sakshi.com/

* ఆంధ్రజ్యోతి : 15-03-2023 *

ABN ఆంధ్రజ్యోతి

# ఎక్కడ రాణించాలన్నా గణితమే ప్రధానం

## ● నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్



జ్యోతి వెలిగిస్తున్న ప్రొఫెసర్ గంగాధర్

గుణదల, మార్చి 14 : సమాజంలోని ఏ వ్యక్తయినా, సంస్థయినా ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలంటే గణిత శాస్త్ర భూమిక ప్రధానమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర్ తెలిపారు. స్థానిక ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాలలో మూడు రోజుల అంతర్జాతీయ గణితశాస్త్ర సదస్సును ఆయన జ్యోతి వెలిగించి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర జ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరూ గణితశాస్త్రాన్ని ముందుగా అవలోకనం చేసుకుంటారన్నారు. గౌరవ అతిథిగా మలేషియాలోని జనోవా సి విశ్వవిద్యాలయానికి చెందిన సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.బి.రత్నాకర్ విచ్చేసి కళాశాల పూర్వవిద్యార్థిగా కళాశాలతో తనకున్న అనుభవాన్ని పంచుకున్నారు. రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, సదస్సు కన్వీనర్ కళాశాల గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పరుచూరి వేణుగోపాలరావు, ప్రొఫెసర్లు అనురాధ, పద్మావతి, తబిత, నాగ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

Date: 15/03/2023, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 14

Source : https://epaper.andhrajyothy.com

b) Cancellation of such tickets is not allowed after 15 days from the date of journey.

THE HANS INDIA: 16.02.2023

# Students told to take up research in material science

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

DEPUTY Commissioner of Income Tax P Prem Kumar emphasised the role played by materials in palliative care, which is recommended for cancer patients from the time of diagnosis.

He was the chief guest at the valedictory programme of the two-day national conference on 'Recent Trends in Materials Science', which was jointly organised by Chemistry department of Andhra Loyola College and Andhra Loyola institute of Engineering and Technology.

Prem Kumar advised students to take up research in material science which is very useful for constructing a sustainable environment. He also emphasised the importance of mother tongue in communicating one's own feelings and emotions effectively and stressed on religious tolerance and teamwork to become successful in life.

This event attracted over 200 participants and 10 delegates from all over the country. Paper presentations were given by research scholars and students from various academic and research institutions. The different sessions provided wider discussions on material science and application in diverse fields and how the innovation of different materials helps in developing a pollution-free environment.

Correspondent Fr Dr M Sagayaraj, convener and head of department Dr GV Ramana, organising secretary Dr P Anila and faculty members attended the conference.



Deputy Commissioner of Income Tax P Prem Kumar speaking at the valedictory programme of national conference at Andhra Loyola College in Vijayawada on Wednesday

# జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అంతరిక్షం, క్యాన్సర్ నివారణలో మెటీరియల్ సైన్స్ ప్రాముఖ్యం ఎంతో ఉందని ఆదాయపు పన్ను శాఖ సహాయ కమిషనర్ పి.ప్రేమ్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం, లయోల ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'మెటీరియల్ సైన్స్‌లో ఆధునిక పోకడలు' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జీవితంలో సాధించిన దానితో సంతృప్తి పడకుండా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాతృభాషను విస్మరించకూడదని, తెలుగు దినపత్రిక 'ఈనాడు'లో వస్తున్న కథనాలు చదువుతూ భాషను మెరుగుపర్చుకోవాలని సూచించారు. కేఎల్ విశ్వవిద్యాలయం ఆచార్యులు టి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగంలో మెటీరియల్ సైన్స్ ప్రాధాన్యాన్ని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ వై.టి.ప్రభు, సదస్సు కన్వీనర్ డాక్టర్ జి.వి. రమణ, రసాయన శాస్త్ర విభాగాధిపతి పి.అనిల, కో-కన్వీనర్ కె.సి.హెచ్.కృష్ణరాజు, అధ్యాపకులు రాయపరెడ్డి, థామస్ పాల్గొన్నారు.



ప్రేమ్‌కుమార్‌ను సత్కరిస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, అనిల, రమణ తదితరులు

ఈనాడు 15.02.2023

THE HANS INDIA

# Students exhorted to participate in cultural activities

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

"CULTURAL activities are like toppings that add value to students. You will learn how to work in teams, civic and social duties. These activities help you to get worldly vision through practical education to organise events," stated Dr Lajwanti Naidu, Assistant Director (Capacity Building) of State Tourism Department. She was the chief guest at the valedictory function of Sphoorti, cultural extravaganza at Andhra Loyola College here on Friday. She appreciated the winners and organisers of the programme. The valedictory of the literary and cultural festival of degree and PG sections of Andhra Loyola College was organised on Friday. The chief guest distributed prizes to the winners of quiz, dance, singing, debate, essay writing, elocution, poster presentation, poetry recitation competitions.

Rector Fr Balashowri, Correspondent Fr Sahayaraj, Principal Fr Kishore, vice-principal Fr Anil, Dean of student activities Dr Mamatha, student coordinators, staff and students participated in the programme.



Tourism Department Assistant Director Dr Lajwanti Naidu lighting the lamp during the valedictory function of a cultural festival at Andhra Loyola College in Vijayawada on Friday

THE HANS CLASSIFIEDS

CHANGE OF NAME

I, SHEIK HUSSAINBEE (old name), R/o. 6-25-24, Grandhivari Veedhi, 17th ward, Tuni Town, East Godavari Dist., A.P., India, have changed my name as SHEK HUSSENBI (New Name)
(TH_MADHURI ADS)

HELPLINE
THE HANS INDIA
NEED YOUR FAVOURITE NEWSPAPER
Call: 9705555551

NOTICE: Readers are advised to make appropriate enquiries while responding to advertisements in these columns. THE HANS INDIA (Hyderabad Media House PVT Ltd) does not vouch for any claims made by the advertisers. Hyderabad Media House PVT Ltd. shall not be held responsible/ liable for any consequences in case such claims are found to be false.

* THE HANS INDIA : 16.09.2022 *

4.

## ముగిసిన 'స్ఫూర్తి-2కె23' పోటీలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విలువలు పెంచే విధంగా సాంస్కృతిక పోటీలు సాగాలని రాష్ట్ర పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లజ్వంతి నాయుడు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ, పీజీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలు 'స్ఫూర్తి -2కె23' శుక్రవారం ముగిశాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. క్విజ్, చర్చ, వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్, పద్య పఠన విభాగాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ సాయి మమత పాల్గొన్నారు.



అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన

### నేడు ఎత్నిక్ డే...

సాంస్కృతిక, సంప్రదాయాల మేళవింపుగా సాగే 'ఎత్నిక్ డే'ను శనివారం లయోల కళాశాలలో నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల వంటకాలు, ఆచారాలకు సంబంధించి ప్రదర్శనను నిర్వహించనున్నారు.

* ఈనాడు : 16.09.2022 *

## సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లజ్వంతి నాయుడు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో మూడు రోజుల పాటు జరిగిన స్ఫూర్తి-2023 శుక్రవారం ముగిసింది. లజ్వంతి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వినియోగించుకుని ప్రతిభావంతులు కావాలని సూచించారు. విద్యార్థుల్లో సృజన వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. గ్రూప్ డ్యాన్స్, సింగింగ్, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత జాతి చిహ్నాల్ని చాటుతూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సహాయ రాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్, డీన్ డాక్టర్ మమత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

* సాక్షి : 16.09.2022 *

5. World Ozone Day, 16.09.2022,

* ఈనాడు: 16.11.2022 *

## సాంకేతిక సవాళ్లకు విజ్ఞాన శాస్త్రంతో అడ్డుకట్ట

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** గో గ్రీన్ టెక్నాలజీస్, సర్దార్ పటేల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యాక్టివిటీ సెంటర్ ఆఫ్ ఆంధ్రా సంయుక్త ఆధ్వర్యంలో 'అప్లికేషన్స్ ఆఫ్ సైన్స్ యూజింగ్ ఐవోటీ' అంశంపై ఒకరోజు కార్యశాల మంగళవారం ఆంధ్రా లయోల కళాశాలలో జరిగింది. గో గ్రీన్ టెక్నాలజీస్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్ టెక్నాలజీ, గణితం రెండూ ఒకదానికొకటి సంబంధం కలిగి ఉన్నాయన్నారు. విజ్ఞానశాస్త్రాన్ని నిర్లక్ష్యం చేస్తే సాంకేతికతలో ఎటువంటి ఉపయోగాలు ఉండవన్నారు. ప్రదర్శనలో ఉంచిన ఉత్తమ ప్రాజెక్టులను మూడింటిని లయోల ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు లక్ష్మీకాంత్ ఎంపిక చేశారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, కన్వీనర్ జి.సహాయ భాస్కరన్, విభాగాధిపతి పి.శ్రీనివాస శాస్త్రి, దేవిక పర్యవేక్షించారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, కన్వీనర్ సహాయ భాస్కరన్, విభాగాధిపతి శ్రీనివాస శాస్త్రులు

## అనువాదంలో సాంకేతికత వినియోగం అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రతి భాషలో అనువాదం చేసే ప్రక్రియలో సాంకేతికతను వినియోగించాలని క్రియేటివ్ రైటర్, పూర్వ అధ్యాపకులు డాక్టర్ మందా చిరంజీవి దాస్ అన్నారు. ఆంధ్రా లయోల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'అనువాద అధ్యయనాలు, సృజనాత్మకత, రచనలో నైపుణ్యాభివృద్ధి' అంశంపై ఒక రోజు కార్యశాల సోమవారం కళాశాలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనువాదకుడు మూల భాష, లక్ష్య భాష రెండింటిలోనూ పరిపూర్ణతను కలిగి ఉండాలన్నారు. భాషాపరమైన వ్యక్తీకరణలు, సంస్కృతి అలవాట్లపై ప్రత్యేక దృష్టి ఉంచాలని చెప్పారు. కళాశాల విలువల విద్య విభాగం పూర్వ అధిపతి డాక్టర్ జాబ్ సుదర్శన్, కెనడీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎన్.ఈశ్వర్ ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ఆంగ్ల విభాగాధిపతి రంగబాబు, సమన్వయ కర్త డి.ప్రవీణ్, బి.రాజు తదితరులు పర్యవేక్షించారు.

* ఈనాడు: 15.11.2022 *

ఈనాడు
epaper.eenadu.net

16-11-2022 ఈనాడు.

# పుస్తక పఠనం..
# వికాసానికి సోపానం

## గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రదర్శన ★ ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

పుస్తకాలు మేధో సంపత్తికి సోపానాలు. మనిషి వికాసానికి ఎంతో తోడ్పాటునిస్తాయి. పుస్తకాలు చదివితే జ్ఞానంతో పాటు సమాజ స్థితిగతులు అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత తరుణంలో విద్యార్థులు, యువత పఠనానికి దూరంగా ఉంటున్నారనేది సత్యం. తరగతి పుస్తకాలు తప్ప ఇతర వాటిపై దృష్టి పెట్టడంలేదు. అయితే వారికి పుస్తకాల్లో తియ్యదనాన్ని చేరువ చేస్తే ఆస్వాదించే గుణం వారికి ఉంటుంది. గ్రంథాలయ వారోత్సవాలను





ప్రపంచంలోని ప్రఖ్యాత గ్రంథాలయాల సంపుటిలు

పుస్తకాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

పురస్కరించుకొని స్థానిక ఆంధ్రా లయోలా కళాశాలలోని ఫాదర్ గోర్డెన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను అబ్బురపరుస్తోంది. అపురూపమైన పుస్తకాలు, నిఘంటువులు కొలువు తీరాయి. అలాగే పారిస్, లండన్, వాషింగ్టన్, మాడ్రిడ్, కైరో, బోస్టన్, రోమ్, తదితర నగరాల్లోని గ్రంథాలయాల సమాహారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. విద్యార్థులు వీటిని ఆసక్తితో తిలకిస్తున్నారు. కళాశాల గ్రంథాలయాధికారులు డాక్టర్ జి.ప్రసాదరావు, టి.రోజామణి పర్యవేక్షిస్తున్నారు.

### సంస్కృతి, సంప్రదాయాల మేళవింపు



ప్రదర్శనలో ఆద్యంతం సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా ఉంది. దేశ స్వాతంత్ర్య ఘట్టాలను స్వయంగా వీక్షిస్తున్నట్లు ఉంది. జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రదర్శన దోహదపడుతుంది.

- కె.దీపిక (ఎంసీఏ, తృతీయ సంవత్సరం)

### చదువుతుంటే ఉద్విగ్నత



ప్రపంచంలో పేరున్న నగరాల్లో అత్యున్నత పుస్తక భాండాగారాలను వీక్షించే అవకాశం వచ్చింది. పుస్తకాలను చదువుతుంటే తెలియని ఉద్విగ్నత ఏర్పడుతోంది. గీతు దేవుళ్ల పుస్తకాలు ఆకట్టుకున్నాయి.

- పి.అంబర్(బీఎస్సీ కంప్యూటర్స్, ప్రథమ)

### విద్యార్థులకు ఉపయుక్తం



ప్రదర్శనలో ఉంచి నిఘంటువులు ఎంతో ఆకట్టుకున్నాయి. బూతద్దంలో వీక్షించే నిఘంటువులున్నాయి. తెలియని పదాలను తెలుసుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం.

- మాహి బైద్ (బీబీఏ, ద్వితీయ)

### ఆకట్టుకున్నాయి



మానవ శరీరం సొష్టవ తీరున్న పుస్తకాలు ఆకట్టుకున్నాయి. గణితంపై మక్కువతో ఎంపీసీ తీసుకున్నా. బైబిల్‌లో పార్శ్యాంశాలు ఎంతో ఆసక్తిని పెంచుతున్నాయి. బైబిల్, మహాభారత, రామాయణ పుస్తకాలు వీక్షించాం.

- పి.భరత్ కుమార్ (బీఎస్సీ కంప్యూటర్, ప్రథమ)

### అరచేతిలో రాజ్యాంగం



భారత రాజ్యాంగం, సవరణలు, నిబంధనలు, చట్టాలపై ఆసక్తి పెరిగింది. చదువుకు ఉపయోగపడే అంశాలు ఎన్నో ఉన్నాయి. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర పుస్తకాలు ఆకట్టుకున్నాయి. - అనిల్ సాధు మద్దాలి (బీఏ, ద్వితీయ)

* ఈనాడు : 17.02.2023 *

# భాష, సాహిత్యాలపై పరిశోధన అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: భాషా పరిజ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు సాహిత్యంపై పరిశోధనలు జరపాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజశేఖర్ సూచించారు. ఆంధ్రా లయోల కళాశాల ఆంగ్ల, ప్రాచ్య భాషల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఫర్ కామన్ వెల్త్ స్టడీస్ సహకారంతో 'ఆంగ్ల-ప్రాచ్య భాషలు- సాహిత్యాలు - సమస్యలు - సవాళ్లు' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ సాహిత్యాన్ని సైన్స్‌తో సమకాలీకరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రచయిత, అనువాదకుడు ఆచార్య వెల్చూరి నారాయణ రావు మాట్లాడుతూ మాతృ భాషపై విదేశీ భాషల ప్రభావాన్ని వివరిస్తూ భాష వారి జాతి, సంస్కృతులు, సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. ప్రాంతీయ భాషల నుంచి ఆంగ్లంలోకి శాస్త్రీయ రచనలను అనువదించాలని సూచించారు. అనంతరం రిచా ధావన్(సింగపూర్) రాసిన 'నో ఐ కెనాట్' పుస్తకం, డాక్టర్ జె.నాగ మాధురి (వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల)- పీటర్ కారీస్ లిటరరీ పెర్స్పెక్టివ్, డాక్టర్ రాజ్యలక్ష్మి (ఎస్ఆర్ఆర్, సీవీఆర్ కళాశాల)- స్టడీ ఆఫ్ అబోరిజనల్ ఆస్ట్రేలియన్ హిస్టరీ, నిర్మల కుమారి (ఉస్మానియా విశ్వవిద్యాలయం)- లుక్స్, లయోల కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ బి.రాజు రాసిన 'ప్రపంచ సాహిత్యాలు- పోకడలు' పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, సీనియర్ అధ్యాపకులు రవీంద్రభాస్, రంగబాబు, ప్రవీణ్, రాజు, సాయి మమత, శేఖర్, కృపారావు తదితరులు పాల్గొన్నారు.



**పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి రాజశేఖర్, ప్రిన్సిపల్ కిషోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, సుమాన్, బి.రాజు**

❖ మధ్యాహ్నం 'లిటరేచర్‌తో మానవ విలువలను పెంపొందించడం' అంశంపై ప్లీనరీ జరిగింది. ఆచార్యులు ఆర్.కె.ధావన్, సుమన్ బాల, రోస్మిత జోషి, ఎన్వీ కృష్ణారావు, మెర్సీ మార్గరేట్ బొండా, జె.సురేష్, యు.వి.రమణ మూర్తి హాజరయ్యారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కారామెల్‌లో కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ ఆచార్యులు ఐ.దిలీప్, కేఎల్‌యూ నుంచి డాక్టర్ సాండ్రా సోఫియా, లయోల కళాశాల పూర్వ అధ్యాపకులు గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు.

17-03-2023

రావు, సూపరింటెండెంట్ జి.సోమరాజు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో వ్యాధులు దూరం

పటమట, మార్చి 17 : చిరుధాన్యాతో షుగర్, బీపీ వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రకృతి వనం ఎం.సి.వి.ప్రసాద్ అన్నా రు. అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, ఆంధ్రా లయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శు క్రవారం కళాశాల యోగాహాల్‌లో చిరుధాన్యాలపై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రసాద్ చిరుధాన్యాల లాభాలు, పోషకాహార ప్రయోజనాలు వివరించారు. అగ్రికల్చరల్ హెచ్‌వోడీ కె. రమ్యకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ జి.హెచ్. శ్రీరంగం, గాదె అశోక్‌రెడ్డి, ఫాదర్ ఎం.నగాయరాజ్, కరస్పాండెంట్ జి.ఏ.పి. కిషోర్, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎం.సి.వి.ప్రసాద్‌ను సత్కరిస్తున్న లయోలా కళాశాల యాజమాన్యం

6

2022-2023

* ఈనాడు: 17.03.2023 *

ఈనాడు
epaper.eenadu.net

# గణితంపై పట్టుంటేనే రాణిస్తాం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అన్ని రంగాలకు గణిత శాస్త్రంతో ముడిపడి ఉంటుందని, విద్యార్థులు గణితం పట్ల మక్కువ చూపాలని ఓమన్‌లోని సోహార్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు వి.మహేశ్వరరావు అన్నారు. మూడు రోజులుగా ఆంధ్రా లయోల కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది. గణిత శాస్త్రంలోని ఆధునిక పోకడలపై పలువురు తమ అభిప్రాయాలను వివరించారు. గణితశాస్త్రానికి, కంప్యూటర్ సైన్స్‌కు ఉన్న అనుబంధాన్ని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు ఆచార్య త్రిమూర్తి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వై.టి.ప్రభు, గణిత శాస్త్ర విభాగాధిపతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ పరుచూరి వేణుగోపాలరావు, ఫాదర్ కిరణ్ కుమార్, కో-కన్వీనర్ అనూరాధ, ఆరోక్య స్వామి, బి.పద్మావతి, లలిత, నాగ కోటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 17/03/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి :17-03.2023

# కంప్యూటర్ రంగంలోనూ గణితానిదే అగ్రస్థానం

**గుణదల, మార్చి 16** : కాలం మారినా... పద్ధతులు మారినా.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా గణితశాస్త్రానిదే ప్రథమ భూమిక అని ఒమెన్ దేశంలోని సోహార్ విశ్వవిద్యాలయ ఆచార్యులు వి. మహేశ్వరరావు అన్నారు. స్థానిక ఆంధ్రాలయోల డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న గణితశాస్త్ర అంతర్జాయ సదస్సు ముగింపు సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఐటీ, టెక్నికల్, పరిశోధనా రంగం, మెడికల్ ఇలా ఏ రంగం తీసుకున్నా గణితశాస్త్రంలో ప్రావీణ్యత ఉంటేనే రాణించగల్గుతారన్నారు. ఆంధ్రా వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.వి.ఆర్‌బాబు నూతన ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలని కోరారు. అలాగే పలు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన 14 మంది ఆచార్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. చెన్నైలోని వెట్టవాళం లయోల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పతినాథన్, లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వై.టి.ప్రభు, సదస్సు కన్వీనర్ గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పరుచూరి వేణుగోపాలరావు, నిర్వాహక కార్యదర్శి ఫాదర్ కిరణ్, సి.హెచ్.హేమ పాల్గొన్నారు.



ముగింపు సభలో పాల్గొన్న వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు

Date: 17/03/2023, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN),
Page: 15
Source : https://epaper.andhrajyothy.com

* HANS INDIA: 18.01.2023 *

# Loyola Vice-Principal awarded Ph D

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

ANDHRA Loyola College Vice-Principal Fr Y Taraka Prabhu of Department of Physics has been awarded with Ph D from CSIR-IICT in Hyderabad. He did research on solar energy harvesting under the guidance of senior principal and scientist Dr Ujjwal Pal and was funded by UGC under Rajiv Gandhi National fellowship, according to a communiqué from the college media coordinator Dr G Sahaya Baskaran on Tuesday.

Dr Prabhu pursued his research on photo catalytic activity of water splitting and CO2 reduction to methanol in order to provide a solution to the present energy crisis. His main focus is on the development of solar-harvesting material, which could be used for a variety of applications like hydrogen vehicles.

The advantages of photo catalytic water splitting has both environmental and economic benefits as the process utilises solar energy and forms hydrogen using



Andhra Loyola College Vice-Principal Fr Y Taraka Prabhu

a clean approach undergoing zero Greenhouse gas emissions.

So far, Dr Prabhu has published 42 international papers with high citations. A few notable journals where he has published are Nature Scientific reports, American Chemical Society, Journal of Physical Chemistry C, Royal Society of Chemistry and Journal of Environmental Chemical Engineering.

On his achievement, Correspondent Fr Sagayaraj, Principal Fr Kishore, Research Director Dr Veeraiah, staff and students congratulated.

* సాక్షి : 18.01.2023 *

## లయోలా వైస్ ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్



**ఫాదర్ తారక ప్రభు**

గుణదల (విజయవాడ తూర్పు): సౌరశక్తి సేకరణపై పరిశోధన చేసినందుకు గాను తమ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ తారక ప్రభు డాక్టరేట్ పొందారని ఆంధ్రలయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తెలిపారు. కళాశాల ఆవరణలోని ఆయన చాంబర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పొందిన ఫాదర్ తారక ప్రభును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఫాదర్ తారక ప్రభు గత కొంత కాలంగా సౌరశ శక్తిపై పరిశోధన చేస్తున్నారని తెలిపారు. తాను చేసిన పరిశోధన పత్రాలను సమర్పించిన కారణంగా హైదరాబాద్‌కు చెందిన సీఎస్ఐఆర్-ఐఐసీటీ విశ్వవిద్యాలయం నుంచీ పీహెచ్‌డీ పట్టాను పొందినట్లు తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులు ఫాదర్ తారక ప్రభును అభినందించారు.

## లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌కు పీహెచ్‌డీ

**భారతీనగర్, జనవరి 17:** ఆంధ్రా లయోల కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఫిజిక్స్ విభాగానికి చెందిన ఫాదర్ వై.తారక ప్రభు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఐఐసీటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందినట్టుగా ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ పి.కిషోర్ తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఫాదర్ పి.కిషోర్ మాట్లాడుతూ సీనియర్ ప్రిన్సిపాల్, సైంటిస్ట్ డాక్టర్ ఉజ్వల్ పాల్ మార్గదర్శకత్వంలో డాక్టర్ వై.తారక ప్రభు సౌరశక్తి సేకరణపై పరిశోధన చేశారని తెలిపారు. అతను ప్రచురించిన కొన్ని ముఖ్యమైన పత్రికలు నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్, అమెరికన్ కెమికల్ సొసైటీ, జర్నల్ ఆఫ్ ఫిజికల్ కెమిస్ట్రీ, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, జర్నల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ కెమికల్ ఇంజనీరింగ్ వంటి పలు పరిశోధనలకు ఆయన పీహెచ్‌డీ పట్టా పొందారని తెలిపారు. కరస్పాండెంట్ ఫాదర్ నగయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ వీరయ్య, సిబ్బంది, విద్యార్థులు,మీడియా కో- ఆర్డినేటర్ డాక్టర్ జి.సహాయ భాస్కరన్ పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి : 18.01.2023 *

* THE HANS INDIA : 18-02-2023 *

# Desktop computers donated to VMC schools

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

THE Department of Computer Science and Extension Wing of Andhra Loyola College on Friday organised a digital infrastructure support programme by providing desktop computers to support digital education in the Government and Municipal Corporation High Schools in Vijayawada city.

District Education Officer CV Renuka, the chief guest, said that providing 40 desktop computers to VMC schools and Government Schools will help schoolchildren in their studies. Donating digital equipment also means extending the lifespan of personal computers and reducing the amount of e-waste and it will be an example to institutions and companies,' she said and congratulated the management of Andhra Loyola College for coming forward to extend their support for Government school children in particular.



**Andhra Loyola College principal Fr GAP Kishore handing over computers to DEO Renuka in Vijayawada on Friday**

Principal Fr Dr GAP Kishore said that Loyola College is implementing college extension programme in Vijayawada Municipal Corporation schools since a decade and at present, as per the guidelines given by the UGC and Union Ministry of Education, has been implementing Vidyanjali programme in 15 VMC High Schools to support 6th, 7th and 8th Class students in their studies through selected college merit student volunteers after school hours. He requested the teachers to make use of the services of student volunteers to improve best results among slow learners.

Kamalakar, senior faculty member of Department of Computer Science, said that Loyola College will provide technical support where there is need to restart LCD projectors, smart classes, virtual classes and planning to organise workshops on 'Teaching Aids' for all the interested teachers provided with relevant material.

VMC High Schools supervisor Rajashekar, Superintendent of Department of School Education Kumar and VMC Schools Staff, Extension Coordinator R John, and student volunteers participated in the programme.

## పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలలకు 40 కంప్యూటర్లు అందించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి. రేణుక అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్'లో భాగంగా విద్యాశాఖకు కంప్యూటర్ల వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన లయోల కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి. కిషోర్ మాట్లాడుతూ కళాశాల ఆలన విభాగం ఆధ్వర్యంలో 15 నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యాంజలి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 6, 7, 8వ తరగతి విద్యార్థులు పాఠశాల విద్య అనంతరం ఏపీ కోర్సులను ఎంపిక చేసుకోవాలి, ఆంగ్ల ప్రావీణ్యం తదితర అంశాలపై కళాశాల విద్యార్థులతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ సీనియర్ అధ్యాపకులు కమలాకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఎల్‌సీడీ ప్రొజెక్టర్లు, స్మార్ట్, వర్చువల్ తరగతులు ప్రారంభించడానికి లయోల కళాశాల సాంకేతికతను అందజేస్తుందని, ఉపాధ్యాయులకు బోధనా ఉపకరణాల వినియోగంపై ప్రత్యేక కార్యశాల నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వీఎంసీ ఉన్నత పాఠశాలల సూపర్‌వైజర్ రాజశేఖర్, విద్యాశాఖ సూపరింటెండెంట్ కుమార్, కళాశాల ఆలనా విస్తరణ విభాగం సమన్వయకర్త ఆర్.జాన్, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.



కంప్యూటర్లను అందజేస్తున్న డీఈఓ రేణుక, ప్రిన్సిపల్ కిషోర్, రాజశేఖర్ తదితరులు

* ఈనాడు : 18-02-2023 *

సాక్షి : 18.02.2023

# కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

గుణదల (విజయవాడ తూర్పు): మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రేణుక అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో శుక్రవారం డిజిటల్ సిస్టమ్ సపోర్ట్ ప్రోగ్రామ్ జరిగింది. ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ విద్యపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి లయోల కళాశాల యాజమాన్యం వీఎంసీ పాఠశాలలకు 40 కంప్యూటర్లు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యా శాఖ సూపరింటెండెంట్ కుమార్, వీఎంసీ పాఠశాలల సూపర్‌వైజర్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ రేణుక

* ఈనాడు: 19-03-2023 *

# చిరుధాన్యాల సాగుపై అధ్యయనం అవసరం



సునీల్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఫాదర్ బుజ్జిబాబు, రమ్యకృష్ణలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** చిరుధాన్యాలపై యువత మరింత అధ్యయనం చేయాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అగ్రానమీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. సునీల్‌కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన చిరుధాన్యాలపై జాతీయ సదస్సు శనివారం ముగిసింది. దీనికి రిసోర్సు పర్సన్‌గా వచ్చిన ఆయన మాట్లాడుతూ పూర్వీకులు ఎక్కువగా చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థాలు తిని ఆరోగ్యంగా ఉండేవారన్నారు. విద్యార్థులు నూతనంగా ఆలోచించి చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలన్నారు. యువ పరిశోధకుడు రాథోడ్ సిద్ధార్థ నాయక్ మాట్లాడుతూ చిరుధాన్యాల వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వాడకంపై వివరించారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ ఎం. బుజ్జిబాబు, విభాగాధిపతి కె. రమ్య కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

* సాక్షి: 20.10.2022 *

# 'ఏకలవ్య' జాతీయ క్రీడా పోటీలకు వేదికలు!

## డిసెంబర్ 17 నుంచి 23వ తేదీ వరకు నిర్వహణ

- 15 వ్యక్తిగత, 7 టీమ్ విభాగాల్లో పోటీలు
- అత్యధికంగా ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి క్రీడాకారుల హాజరు

సాక్షి, అమరావతి: రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వనున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ 3వ జాతీయ క్రీడాపోటీలకు వేదికలు ఖరారయ్యాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కలిపి ఐదు చోట్ల పోటీలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 17 నుంచి 23వ తేదీ వరకు 15 వ్యక్తిగత విభాగాల్లో 2,763 మంది, ఏడు టీమ్ విభాగాల్లో 2,207 మంది దేశ వ్యాప్తంగా క్రీడాకారులు పోటీపడనున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిరిజన పాఠశాలల క్రీడా పోటీల్లో 20 రాష్ట్రాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అత్యధికంగా ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి 480 చొప్పున, అత్యల్పంగా అరుణాచల్ ప్రదేశ్ 61, సిక్కిం 83, ఉత్తర ప్రదేశ్ 96 మంది క్రీడాకారులతో బరిలోకి దిగనున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ ఎన్.ప్రభాకర్‌రెడ్డి బుధవారం 'సాక్షి'తో మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా ఏకలవ్య జాతీయ పోటీలను సమర్థవంతంగా చేపడతామన్నారు. పోటీలు ప్రారంభానికి ముందే ఏపీ క్రీడాకారులకు నిపుణులైన శిక్షకులతో తర్ఫీదు ఇవ్వనున్నట్టు వివరించారు. కచ్చితంగా పతకాలు వచ్చే విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

### టీమ్ ఈవెంట్స్

| | |
|---|---|
| బాస్కెట్ బాల్ | లయోల కాలేజీ గ్రౌండ్–1, విజయవాడ |
| ఫుట్‌బాల్ | లయోల కాలేజీ గ్యాలరీ గ్రౌండ్ |
| హ్యాండ్ బాల్ | మల్టీపుల్ గ్రౌండ్–1, ఏఎన్‌యూ |
| హాకీ | లయోల మల్టీపుల్ హాకీ గ్రౌండ్ |
| కబడ్డీ | మల్టీపుల్ కాంప్లెక్స్–2, ఏఎన్‌యూ |
| ఖోఖో | మల్టీపుల్ కాంప్లెక్స్–1, ఏఎన్‌యూ |
| వాలీబాల్ | ఆపోజిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రౌండ్, ఏఎన్‌యూ |

### వ్యక్తిగత క్రీడాంశాలు



| క్రీడ | పోటీ ప్రదేశం |
|---|---|
| ఆర్చరీ | ఏఎన్‌యూ, ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ |
| అథ్లెటిక్స్ | ఏఎన్‌యూ మెయిన్ గ్రౌండ్ |
| బ్యాడ్మింటన్ | దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియం, విజయవాడ |
| బాక్సింగ్ | జిమ్‌హాల్-1, ఆంధ్ర లయోల కాలేజీ, విజయవాడ |
| చెస్ | ఏఎన్‌యూ, ఇంజనీరింగ్ కాలేజీ బిల్డింగ్స్ |
| జిమ్నాస్టిక్స్ | బీఆర్ స్టేడియం, గుంటూరు |
| జూడో | ఆడిటోరియం హాల్-2, లయోల కాలేజీ, విజయవాడ |
| షూటింగ్, తైక్వాండో | న్యూ స్పోర్ట్స్ హాస్టల్ గ్రౌండ్స్, ఏఎన్‌యూ |
| స్విమ్మింగ్ | వీఎంసీ జింఖానా స్విమ్మింగ్ పూల్, గాంధీ నగర్, విజయవాడ |
| టేబుల్ టెన్నిస్ | స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఏఎన్‌యూ |
| వెయిట్ లిఫ్టింగ్ | ఇండోర్ వెయిట్ లిఫ్టింగ్ హాల్, ఏఎన్‌యూ |
| రెజ్లింగ్ | లయోల ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్, విజయవాడ |
| యోగా | యోగా సెంటర్, ఏఎన్‌యూ |

R

* ఈనాడు

21-02-2023 *

ఈనాడు
epaper.eenadu.net

# నూతన సాంకేతికతతో మెరుగైన ఉపాధి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సగాయరాజ్, కిషోర్, గోపి రాజా తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రస్తుత మానవ జీవనశైలిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ భాగమైపోయిందని, విద్యార్థులు నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా దీనిలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైన్స్, ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్' అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. పోపుల్ టెక్నాలజీ అధినేత గోపి రాజా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న గ్రామీణ భారతంలో 4.0 పారిశ్రామిక విప్లవం బలంగా ఉందని చెప్పారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలాజీ బానులే పాల్గొన్నారు. అనంతరం అతిథులు ప్రొసీడింగ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం సెషన్‌లో నిట్ వరంగల్ ఆచార్యులు పెరుగు శ్యామ్ వ్యవసాయం, వ్యాధుల అంచనాలో సెన్సార్ల ప్రభావంపై ప్రసంగించారు.

**Date : 21/02/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :**

2022-2023

* THE HANS INDIA : 21-02-2023 *

# 3-day meet on 'Emerging Trends in Science' begins



Dignitaries at an international conference in Vijayawada on Monday

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

FOPPLE Technologies CEO Gopi Raja said the impact of industrial revolution 4.0 in developing rural India is strong, after inaugurating the three-day International conference on 'Emerging Trends in Science, Engineering and Technology (ICESET-2023)' here on Monday.

The international conference was organised by the Department of Electronics of Andhra Loyola College in collaboration with SOLETE (Society for Learning Technologies).

College Correspondent Fr Dr M Sagayaraj said that the field of electronics is developing day by day and new technologies like internet of things (IoT) have become a part of human lifestyle today. He exhorted students to improve their skills according to these technological changes and develop good employment opportunities.

Principal Fr Dr GAP Kishore said that students should take note of the technological changes that come with time in the education they have learned and improve their skills and make innovations useful for the welfare of the society and contribute to the development of the country.

Vice-Principal Dr YT Prabhu also participated.

The second session was started with a plenary session on the topic 'Impact of Sensors in Agriculture and Disease Prediction' by Professor in NIT Warangal Dr Perugu Shyam.

Head of Department of Electronics Dr B Balaji Bhanu, who is also organising secretary of the conference, spoke on the dynamics and theme of the conference.

About 50 research papers from different parts of the country and the USA, the UK and Canada were presented on the first day of the conference. These papers were published in the International Journal for Innovative Engineering and Management Research.

2022- 2023

* సాక్షి : 21-02-2023 *

# ఎమర్జింగ్ ట్రెండ్స్‌పై అంతర్జాతీయ సదస్సు

గుణదల(విజయవాడ తూర్పు): ఎలక్ట్రానిక్స్ రంగం నానాటికీ అభివృద్ధి సాధిస్తోందని, విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ లో అవగాహన పెంపొందించుకోవాలని ఫోపుల్ టెక్నాజిస్ సీఈఓ గోపి రాజా అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఆవరణలో ఎమర్జింగ్ ట్రెండ్స్ అనే అంశం పై అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపీ రాజా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. నానాటికి సరికొత్త టెక్నాలజీ ఆవిష్కృతమవుతోందని పేర్కొన్నారు. మానవ జీవితాన్ని నూతన టెక్కాలజీలు ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జీఏపీ కిశోర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ టి. ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి. బాలాజి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 21/02/2023, Edition: Vijayawada (Vijayawada East), Page: 9
Source : https://epaper.sakshi.com/

2022-2023

THE HANS INDIA : 21.02.2023

# 3-day meet on 'Emerging Trends in Science' begins



Dignitaries at an international conference in Vijayawada on Monday

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

FOPPLE Technologies CEO Gopi Raja said the impact of industrial revolution 4.0 in developing rural India is strong, after inaugurating the three-day International conference on 'Emerging Trends in Science, Engineering and Technology (ICESET-2023)' here on Monday.

The international conference was organised by the Department of Electronics of Andhra Loyola College in collaboration with SOLETE (Society for Learning Technologies).

College Correspondent Fr Dr M Sagayaraj said that the field of electronics is developing day by day and new technologies like internet of things (IoT) have become a part of human lifestyle today. He exhorted students to improve their skills according to these technological changes and develop good employment opportunities.

Principal Fr Dr GAP Kishore said that students should take note of the technological changes that come with time in the education they have learned and improve their skills and make innovations useful for the welfare of the society and contribute to the development of the country.

Vice-Principal Dr YT Prabhu also participated.

The second session was started with a plenary session on the topic 'Impact of Sensors in Agriculture and Disease Prediction' by Professor in NIT Warangal Dr Perugu Shyam.

Head of Department of Electronics Dr B Balaji Bhanu, who is also organising secretary of the conference, spoke on the dynamics and theme of the conference.

About 50 research papers from different parts of the country and the USA, the UK and Canada were presented on the first day of the conference. These papers were published in the International Journal for Innovative Engineering and Management Research.

* ఈనాడు
21-02-2023 *

ఈనాడు
epaper.eenadu.net

# నూతన సాంకేతికతతో మెరుగైన ఉపాధి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రస్తుత మానవ జీవన శైలిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ భాగమైపోయిందని, విద్యార్థులు నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా దీనిలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైన్స్, ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్' అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఫోస్ఫల్ టెక్నాలజీ అధినేత గోపి రాజా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న గ్రామీణ భారతంలో 4.0 పారిశ్రామిక విప్లవం బలంగా ఉందని చెప్పారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలాజీ బానులే పాల్గొన్నారు. అనంతరం అతిథులు ప్రొసీడింగ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం సెషన్‌లో నిట్ వరంగల్ ఆచార్యులు పెరుగు శ్యామ్ వ్యవసాయం, వ్యాధుల అంచనాలో సెన్సార్ల ప్రభావంపై ప్రసంగించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సగాయరాజ్, కిషోర్, గోపి రాజా తదితరులు

Date : 21/02/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo :

2022-2023

* ఈనాడు: 21.02.2023 *

# నూతన సాంకేతికతతో మెరుగైన ఉపాధి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సగాయరాజ్, కిషోర్, గోపి రాజా తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రస్తుత మానవ జీవనశైలిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ భాగమైపోయిందని, విద్యార్థులు నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా దీనిలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైన్స్, ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్' అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఫోపుల్ టెక్నాలజీ అధినేత గోపి రాజా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న గ్రామీణ భారతంలో 4.0 పారిశ్రామిక విప్లవం బలంగా ఉందని చెప్పారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ టి.బాలాజీ బానుతే పాల్గొన్నారు. అనంతరం అతిథులు ప్రొసీడింగ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం సెషన్‌లో నిట్ వరంగల్ ఆచార్యులు పెరుగు శ్యామ్ వ్యవసాయం, వ్యాధుల అంచనాలో సెన్సార్ల ప్రభావంపై ప్రసంగించారు.

# ఎమర్జింగ్ ట్రెండ్స్‌పై అంతర్జాతీయ సదస్సు

గుణదల(విజయవాడ తూర్పు): ఎలక్ట్రానిక్స్ రంగం నానాటికీ అభివృద్ధి సాధిస్తోందని, విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ లో అవగాహన పెంపొందించుకోవాలని ఫోపుల్ టెక్నాజిస్ సీఈఓ గోపి రాజా అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఆవరణలో ఎమర్జింగ్ ట్రెండ్స్ అనే అంశం పై అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపీ రాజా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. నానాటికి సరికొత్త టెక్నాలజీ ఆవిష్కృతమవుతోందని పేర్కొన్నారు, ' మానవ జీవితాన్ని నూతన టెక్కాలజీలు ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జీపీపీ కిశోర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ టి. ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి. బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* సాక్షి: 21-02-2023 *

* ఈనాడు : 21.10.2022 *

## సాంఖ్యక శాస్త్ర విద్యార్థులకు మంచి అవకాశాలు



లక్ష్మిని సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ లూర్దురాజు, మున్నా శ్రీనివాసరావు, భారతి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవహారాల దశ దిశను సాంఖ్యక శాస్త్రమే నిర్దేశిస్తుందని జాతీయ స్టాటిస్టికల్ విభాగ మాజీ అదనపు డైరెక్టర్ జనరల్ లక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ సాంఖ్యక శాస్త్ర దినాన్ని పురస్కరించుకొని ఆంధ్రా లయోల సాంఖ్యక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథోపన్యాసం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో సాంఖ్యకశాస్త్ర విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని, కానీ ప్రస్తుతం వారు తమ భవిష్యత్తును ప్రైవేటు సంస్థ కబంధహస్తాల్లో నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ లూర్దు రాజ్, సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మున్నా శ్రీనివాసరావు, అధ్యాపకులు భారతి పర్యవేక్షించారు.


## విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగాలి

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని నేషనల్ స్టాటిస్టిక్స్ పూర్వపు అధికారి జి.శ్రీలక్ష్మి తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాలలో వరల్డ్ స్టాటిస్టిక్స్ డే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాల పై పట్టు సాధించాలన్నారు. స్టాటిస్టిక్స్ పై అవగాహన పెంచుకుని ఉత్తమ విద్యార్థులుగా పేరుతెచ్చుకోవాలని సూచించారు. ఉన్నత ఫలితాలు సాధించి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా కరెంట్ అఫైర్స్ పై సైతం అవగాహన పెంచుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ లూర్దురాజు, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి శ్రీనివాసరావు, అధ్యాపకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి : 21/10/2022 *

* తేదీ: 21.10.2022 *

3. ENGLISH GLOBAL FEST, 20.10.2022 to 21.10.2022



★ ఈనాడు : 21.11.2022 ★

ఈనాడు
epaper.eenadu.net

# శిక్షణ.. కొలువుల సాధన

## లయోలా జేకేసీలో ప్రత్యేక తరగతులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

సాధారణ డిగ్రీ కోర్సులు చదువుతూనే పలువురు ఐటీ రంగంలో ఉద్యోగాలు సాధిస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులతో పోటీ పడుతున్నారు. ప్రముఖ కంపెనీల ఇంటర్వ్యూల్లో సత్తా చాటుతున్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో ఏర్పాటు చేసిన జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ)లో కొలువుల సాధనకు ప్రత్యేక శిక్షణ వారికి ఉపయోగపడుతుంది. డిగ్రీ కోర్సు చదువుతూనే ఆరో సెమిస్టర్‌లోనే ఉద్యోగ నియామక పత్రాలను అందుకుంటున్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు

2005లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగాలు సాధించేలా శిక్షణ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు ఎయిడెడ్ కళాశాలల్లో మొదటి దశలో జవహర్ విజ్ఞాన కేంద్రాలను(జేకేసీ)లను ఏర్పాటు చేశారు. నగరంలోని ఆంధ్రా లయోల కళాశాలలో 2007లో ప్రారంభించారు. కళాశాల భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ నేతృత్వంలో అధ్యాపకులు.. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూలకు సన్నద్ధత, ఆంగ్ల ఆప్టిట్యూడ్, సమస్యల పరిష్కారం, బృంద చర్చలు, వేదికలపై మాట్లాడడం... తదితర అంశాలపై మెలకువలు ఇస్తున్నారు. ప్రత్యేకంగా కొన్ని అర్హతలు నిర్దేశించి, విద్యార్థులను జేకేసీకి ఎంపిక చేస్తున్నారు. ఏటా 80 నుంచి 120 మంది వరకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

| సంవత్సరం | శిక్షణ పొందిన విద్యార్థులు |
|---|---|
| 2016 | 110 |
| 2017 | 110 |
| 2018 | 110 |
| 2019 | 110 |
| 2020 | 125 |
| 2021 | 85 |

### అర్హతలివే..

జేకేసీలో చేరే డిగ్రీ విద్యార్థులకు ముందు సెమిస్టర్లలో ఎటువంటి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉండకూడదు. పది, ఇంటర్ పరీక్షల్లో ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు చదివిన వారికి ప్రాధాన్యం ఇస్తారు. వారంలో కనీసం నాలుగు రోజులు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య ప్రత్యేక తరగతులు జరుగుతాయి. ఏడాది మొత్తంగా 200 గంటల పాటు శిక్షణ ఉండేట్లు చూస్తున్నారు. గత ఏడాదిగా కొత్తగా 'పరిశ్రమలతో ఆదివారం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిశ్రమల అవసరాలు, డిమాండ్.. తదితర అంశాలపై ఆన్‌లైన్‌లో ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పిస్తారు. దీనివల్ల కచ్చితంగా ఉద్యోగం సాధిస్తామనే నమ్మకం విద్యార్థుల్లో ఏర్పడుతుంది. ఇప్పటివరకూ అనేకమంది ఇలా కొలువులు పొంది ఉన్నతస్థానంలో ఉన్నారు.

### ఇంజినీరింగ్ విద్యార్థులకు దీటుగా...: తుమ్మల శ్రీకుమార్



ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉండే ప్లేస్‌మెంట్ సెల్ బాధ్యతలను జేకేసీ తీసుకుంది. ఏయే కంపెనీల ఖాళీలు, ఇంటర్వ్యూలు, వాటి అవసరాలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేస్తున్నాం. పేరున్న కంపెనీల్లో పనిచేసే 12 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారితో మమేకమయ్యే విధంగా ప్రణాళికలు చేస్తున్నాం. అధ్యాపకులు సాయి రామ్, సాయిమమత, శోభ, కమలాకర్, నరసింహ, అనిల్ స్వచ్ఛందంగా శిక్షణ ఇస్తున్నారు. పీబీ సిద్ధార్థ ప్లేస్‌మెంట్‌తో ఉన్న ఒప్పందం దృష్ట్యా అక్కడి అధికారి శ్రీధర్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

### అన్ని అంశాలపై పట్టు: పి.అలేఖ్య



మాది గుణదల. లయోలాలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదువుతున్నా. జేకేసీలో చేరినప్పటి నుంచి కమ్యూనికేషన్, అనలిటికల్, సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లోనే ఇంటర్వ్యూలకు హాజరవుతున్నా. ఆదివారాలు సీనియర్స్ చెబుతున్న అంశాలను నేర్చుకుంటున్నా.

### కంపెనీ అవసరాలకు తగ్గట్టుగా..ఎం.రాజేష్



మాది కృష్ణాజిల్లా సింగరాయపాలెం. బీఎస్సీ భౌతిక శాస్త్రం చదువుతున్నా. జేకేసీలో ప్రత్యేక శిక్షణతో పాటు ఆన్‌లైన్‌లోనూ ఇంటర్వ్యూలకు హాజరవుతున్నా. ఆదివారం పలు కంపెనీల ప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నారు. కంపెనీ అవసరాలకు తగ్గట్టుగా ఏమేం కావాలో తెలుసుకుని అందుకు తగిన విధంగా సన్నద్ధమవుతున్నా.

### ఎంతో ఉపయుక్తం: షేక్ బాజి



మాది మంగళగిరి. లయోలాలో బీఎస్సీ కంప్యూటర్స్ చేరాను. గత ఏడాది జేకేసీలో చేరాను. ఐటీ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు అవసరమయ్యే విజ్ఞానాన్ని అందిస్తున్నారు. అలాగే ఏపీ ఉద్యోగాలకు ఎప్పుడు నోటిఫికేషన్లు పడుతున్నాయో వాట్సాప్ గ్రూపుల ద్వారా చెబుతున్నారు. ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంది.

### బెరుకు పోయింది - బి.ధనుష్



మాది పోరంకి. బీఎస్సీ చదువుతున్నా. డిగ్రీ చదువుతూనే ఉద్యోగాలు వస్తే కుటుంబానికి పోషించేందుకు, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుంది. గతంలో ఏ విషయాన్నైనా వెల్లడించాలంటే చాలా బెరుగ్గా ఉండేది. ప్రస్తుతం జేకేసీలో శిక్షణతో దానిని అధిగమించా. కొలువు సాధిస్తాననే నమ్మకం ఏర్పడింది.

# విజయవాడ తూర్పు

## సీఆర్‌సీ అమలుకు డిమాండ్

విజయవాడ(అలంకార్‌బాదలి), న్యూస్‌టుడే : మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు 11వ పీఆర్‌సీ అమలు చేయాలని ఏపీ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.దేవిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేయాలని, విశ్రాంత ఉద్యోగ కార్మికులకు రావాల్సిన బకాయిల్ని తక్షణమే చెల్లించాలని కోరారు. కార్మికుల జీతాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సీఐటీయూ పశ్చిమ కృష్ణా నాయకులు టి.ప్రవీణ్, నాయకులు డి.శ్రీనివాస్, వి.మార్తమ్మ, ఎస్.జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కొలువు @ డిగ్రీ

జేకేసీలో ప్రత్యేక శిక్షణ

[illegible], న్యూస్‌టుడే

[illegible]



| సంవత్సరం | శిక్షణ పొందిన | ఉద్యోగాలు పొందినవారు |
|---|---|---|
| 2016-17 | 110 | 105 |
| 2017-18 | 110 | 110 |
| 2018-19 | 110 | 90 |
| 2019-20 | 110 | 65 |
| 2020-21 | 130 | 110 |

[illegible] సీనియర్ అధ్యాపకులు [illegible] శ్రీకుమార్ నేతృత్వంలో అధ్యాపకులు బృందం కమ్యూనికేషన్ స్కిల్స్, అప్టిట్యూడ్, సమస్యల పరిష్కారం, బృందచర్చ, వేదికలపై మాట్లాడటం... అంశాలపై ప్రత్యేక తర్ఫీదు ఇస్తారు. [illegible] ఎలా [illegible] ఎదుర్కోవాలి. [illegible] అంశాలపై [illegible] ప్రతి [illegible] 85 నుంచి 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో [illegible] ఉద్యోగాలు [illegible] లక్ష్యంగా ప్రణాళికలు [illegible]

### టీజీ కూడా చదివించి..

ఇప్పటి వరకు ఐఐటీ, [illegible] విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ ఎంపికలు నిర్వహించే ప్రముఖ ఐటీ కంపెనీలు ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకూ అధిక ప్రాధాన్యం ఇస్తూ ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఎంపిక చేసిన వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటుగా పీజీ చదివించే బాధ్యతనూ కంపెనీలు తీసుకుంటున్నాయి. తర్వాత వారికి ఐఐటీ చదివిన వారితో సమానంగా వేతనాలు పెంచుతాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో జవహర్ విజ్ఞాన కేంద్రంలో 240 మంది శిక్షణ తీసుకుంటుండగా, రెండు బ్యాచ్‌లు పెట్టాలని యాజమాన్యం యోచిస్తోంది.

### సన్నద్ధతే కీలకం : పంచుమర్తి శ్రీసాయి హర్ష



మాది ఉయ్యూరు. నాన్న నాగరాజు రైతుబజార్‌లో కూరగాయలు విక్రయిస్తారు. తల్లి [illegible] గృహిణి. బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ చేశా. డిగ్రీ తృతీయ సంవత్సరంలో ఉండగానే జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం సంపాదించా. కళాశాల జేకేసీలో చేరడంతో ప్రాంగణ ఎంపికలకు సన్నద్ధమై నిపుణులు ఇచ్చిన సూచనలు పాటించా. ఉద్యోగం చేస్తూనే ఎంబీఏ చదివి, ఉన్నతస్థాయికి వెళ్లడమే నా లక్ష్యం.

### నూరు శాతం నియామకాలు: డాక్టర్ యిమ్మల శ్రీకుమార్, సమన్వయకర్త, జేకేసీ



నాలుగేళ్ల కిందట జేకేసీలో శిక్షణ పొందిన అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. ఈ ఏడాది ఆ ఒరవడి కొనసాగింది. కళాశాలలో విద్య, ఉపాధి కల్పనకు గాను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్(ఎన్‌ఐఆర్‌ఎఫ్)లో జాతీయ స్థాయిలో 24-36 ర్యాంకుల్లో ఉన్నాం. జేకేసీలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టిపెట్టి ఉద్యోగాలు సాధించేలా తర్ఫీదు ఇస్తున్నాం.

### తల్లిదండ్రులకు బాసట: సాయి సుష్మ



నేను [illegible] ఉంటాను. నాన్న [illegible] అమ్మ [illegible] గృహిణి. [illegible] బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ చేశా. [illegible] నెలల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకున్నాను. రీజనింగ్, అప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో మెలకువలు నేర్చుకున్నా. [illegible] ఎంతో ఉపయోగపడింది. [illegible] ఉద్యోగం సాధించా. ఎంతో సంతోషంగా ఉంది. ఇక నుంచి నా తల్లిదండ్రులకు బాసటగా నిలుస్తా.

### అన్ని అంశాలపై పట్టు: హేమ భారతి



మాది తాడేపల్లి. తండ్రి ప్రకాశరావు ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. తల్లి కల్యాణి గృహిణి. కళాశాలలో బీఎస్సీ స్టాటిస్టిక్స్ చదివా. కొవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకున్నా. ఉద్యోగ ఎంపికలకు సంబంధించి మన నడవడికకే ప్రాధాన్యం ఉంటుందని జేకేసీలో నిపుణులు చెప్పడంతో ఆ విధంగా సిద్ధమయ్యాను. ప్రభుత్వ రంగంలో ఉద్యోగం చేయాలన్న కోరిక ఉన్నా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రావడంతో చేరాను. ఎక్కడ కొలువులు ఉన్నాయో అధ్యాపకులు ఎప్పటికప్పుడు తెలియజేసేవారు. అర్థమెటిక్, రీజనింగ్, ఇంటర్వ్యూలకు సన్నద్ధం, బృందచర్చ, వేదికపై ఏవిధంగా మాట్లాడవచ్చో జేకేసీలో శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగపడింది.

# అమ్మలాంటి మాతృభాషను మరవొద్దు

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** అవసరాల రీత్యా ఇతర భాషలు నేర్చుకున్నా, అమ్మతో సమానమైన మాతృభాషను మాత్రం విస్మరించొద్దని ఆచార్య పైడిపాటి ఉమానాథశర్మ అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష ఎలా బతకాలో నేర్పిస్తోందని, సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తోందని సూచించారు. కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎస్.కల్పన, తెలుగు విభాగాధిపతి ఎ.నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ సిటీ, న్యూస్‌టుడే:** మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో తెలుగుశాఖాధిపతి ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం.రమేష్ తెలుగు భాష మనుగడకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం పలువురు సాహితీవేత్తలు, భాషా పండితుల చిత్రాలకు పూలమాల వేశారు. డైరెక్టర్ వేమూరి బాబూరావు, అధ్యాపకులు రుద్రపాక జితేంద్రకుమార్, పి.నీరజ తదితరులు పాల్గొన్నారు.

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** భూమిపై ఉన్న జీవరాశుల్లో మానవులే తమ భావాలను మాటల రూపంలో వ్యక్తం చేస్తారని, అలాంటి మాతృభాషను గౌరవించుకోవాలని స్టెల్లా కళాశాల విశ్రాంత తెలుగు రీడర్ డాక్టర్ జి.రెజీనా అన్నారు. మనిషి పుట్టగానే తల్లి ఒడిలో నేర్చుకునే పదాలే మాతృభాష అని, అమ్మ పలుకులోని ఆప్యాయత, అనురాగం మరెక్కడా దొరకవన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రా లయోల కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్ మాతృభాష మాధుర్యాన్ని కొనియాడారు. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ రెంటపల్లి రవీంద్రభాస్ మాట్లాడుతూ మాతృభాషను ప్రేమించే వాడే మానవీయ విలువలతో వ్యవహరించగలడన్నారు. కార్యక్రమంలో ప్రాచ్య భాషల శాఖాధిపతి శేఖర్, కృపారావు, వెంకటేశ్వరరావు, హిందీ అధ్యాపకురాలు స్నేహ విమల్ శుక్లా, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పైడిపాటి ఉమానాథశర్మ, వేదికపై కల్పన, విజయలక్ష్మి, నాగజ్యోతి



లయోల కళాశాలలో రెజీనాను సన్మానిస్తున్న అధ్యాపకులు రవీంద్ర భాస్, కృపారావు, స్నేహ విమల్ తదితరులు

ఈనాడు: 22.02.2023

SUNDAY · PIONEER 22-10-2022

Col . Sabyasachi Das, Col. Sanjay gupta , Col. Balinder Singh, Col. Sanjay Tanwar ,Capt. R. S. Rao and Lt. Col Surendran from different battalions.




# ఏపీ రెడ్ క్రాస్‌తో ఎన్‌సీసీ ఒప్పందం

## ఈ ఒప్పందం దేశంలోనే తొలిసారి అన్న అధికారులు

అమరావతి, న్యూస్‌లీడర్, అక్టోబర్ 28: అత్యవసర సమయాల్లో స్పందించే సంస్థలైన ఏపీ రెడ్ క్రాస్, ఎన్‌సీసీ మధ్య గురువారం కీలక ఒప్పందం జరిగింది. విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏపీ ఎన్‌సీసీ సీనియర్ అధికారులతో పాటు ఎయిర్‌ఫోర్స్, నేవీతో పాటు సంబంధిత విభాగాల ఎన్‌సీసీ కేడెట్స్ కూడా పాల్గొని ప్రసంగించారు. ఎయిర్ కమోడోర్, ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఏపీ, తెలంగాణా) వీఎం రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ ప్రధాన కార్యదర్శి ఏకే పరీడా ఈ ఒప్పందానికి సంబంధించి పత్రాలపై సంతకాలు చేశారు. వాతావరణ అంశాలు, సీపీఆర్ శిక్షణ, ప్రాథమిక చికిత్స, డిజాస్టర్ రిలీఫ్ యాక్టివిటీస్‌తో పాటు యువతను రక్తదానం చేసే వలంటీరగా ప్రోత్సహించడంలో ఎన్‌సీసీ కేడెట్లు భాగస్వాములవుతారని, ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అధి


Follow us on: @TheDailyPioneer facebook.com/dailypioneer

VIJAYAWADA, SUNDAY, OCTOBER 22, 2022; PAGES 10+16 Established 1864

sunday pioneer

www.dailypioneer.com

Published From: VIJAYAWADA HYDERABAD DELHI LUCKNOW BHOPAL RAIPUR CHANDIGARH BHUBANESWAR RANCHI DEHRADUN


# NCC and AP Red Cross to sign MoU on Oct 26

PNS ■ VIJAYAWADA

A Memorandum of Understanding (MoU) will be signed between NCC (National Cadet Corps) and the Indian Red Cross Society, AP State Branch on October 26 at the Andhra Loyola College auditorium.

Air Commodore VM Reddy, DDG, NCC (Andhra and Telangana states), and AK Parida, retired IAS officer and present General Secretary and Chief Executive Officer, Indian Red Cross Society, AP State branch will be signing the MoU in the presence of Dr A Sridhar Reddy, Chairman, Indian Red Cross Society, AP State Branch.

This MoU will enable the Red Cross to train all NCC cadets in the state in First Aid, Disaster Management, Environmental protection, Climate Change action initiatives voluntary blood donations and social service. All the NCC cadets will be motivated to join the Youth Red Cross and participate in all Red Cross activities during disasters and emergencies.

BVS Kumar, State Coordinator, AP Red Cross Blood Banks and Projects said that as per the directions given by the President to have more Red Cross Volunteers, AP Red Cross has developed an App to enrol One Million Volunteers. This App can be downloaded from the Google Play Store to facilitate the registration of responsible citizens and students as Red Cross Volunteers.

Dr Sridhar Reddy, Chairman, of AP Red Cross has appealed to service-minded individuals and students to register as Red Cross volunteers and participate in Red Cross service activities.

AK Parida, retired IAS Officer, and General Secretary has said that this App will have multiple functions and in the future, this App will help the victims of disasters or accidents to get the needed help and relief from the nearby Red Cross volunteers within a few minutes.

* ఆంధ్రజ్యోతి: 22.11.2022 *

## ఆంధ్రా లయోలలో కేక్ మిక్సింగ్ వేడుక

**భారతీనగర్, నవంబరు 21:** ఆంధ్రా లయోలా కళాశాల హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో వార్షిక కేక్ మిక్సింగ్ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. కరస్పాండెంట్ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసే వేడుకలలో కేక్‌ను ముందుగా తయారు చేసే పద్ధతిని కేక్ మిక్సింగ్ వేడుక అంటారన్నారు. ఈ ఆచారం యూరప్ దేశం నుంచి వచ్చిందని తెలియజేశారు. వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు : 23-02-2023 *

2022-2023

ఈనాడు
epaper.eenadu.net

# ముగిసిన ఎలక్ట్రానిక్స్ జాతీయ సదస్సు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోలా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైన్స్, ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్' అంశంపై మూడు రోజులు నిర్వహించిన జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. దేశ నలుమూలల నుంచి 145 మంది స్కాలర్లు, వ్యాఖ్యాత కర్తలు పాల్గొనగా, 49 పత్ర సమర్పణలు ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, వైస్ ప్రిన్సిపల్ వై.టి.ప్రభు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలాజీ భానులు మాట్లాడారు.

Date : 23/02/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

* ఆంధ్రజ్యోతి: 23.02.2023 *

## రేపు లయోలాలో టెక్నోమీట్

**భారతీనగర్, ఫిబ్రవరి 22:** కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థుల్లో సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శుక్రవారం రాష్ట్ర స్థాయి టెక్నోమీట్, ఎస్‌సీఐఈఎన్‌టీఐఏ-2023ను ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహించనున్నారు. కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ విడుదల చేశారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, క్విజ్, టాప్‌కోడి సెర్చ్‌మీ, పోస్ట్‌మైవాల్, స్పాట్ ఫోటోగ్రఫీ, ఐయామ్ మిలిగేట్స్, ఆంగిల్ కాలా, మిస్టర్ అండ్ మిసెస్ సైంటియా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి నెహ్రూ తెలిపారు. 50 కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కోఆర్డినేటర్ కె.అపర్ణ పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలి



జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న ఫాదర్ సగాయరాజ్, పక్కన మిల్కీయోర్, ఏఆర్‌కే చౌదరి తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** డిగ్రీ విద్యలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని అడుగులు వేయాలని ఆంధ్రా లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ అన్నారు. కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ మేనేజ్‌మెంట్' అంశంపై రెండు రోజుల సదస్సు గురువారం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో విద్యార్థులు గ్రహించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్స్ లూర్దురాజ్, అనిల్ కుమార్, మిల్కీయోర్‌తో పాటు కుశలవ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎ.ఆర్.కె.చౌదరి పాల్గొని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా రాణించడానికి ఉన్న అవకాశాలను వివరించారు.

* ఈనాడు: 24.02.2023 *

# వెనుకబడిన యువతకు అండ: ఎంపీ



భవనాన్ని ప్రారంభిస్తున్న కేశినేని నాని

**కరెన్సీనగర్:** యువతలో నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు యూత్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ స్కీమ్ (వైఈఎస్) కృషి చేస్తోందని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఆవరణలో వైఈఎస్-జె భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే వనరులను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. వెనకబడిన యువతకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విజయవాడ బిషప్ తెలగతోటి రాజారావు మాట్లాడుతూ లయోల విద్యాసంస్థలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ జెస్యూట్ ప్రావిన్స్ ప్రొవెన్షియల్ ఫాదర్ కె.స్టానిస్లాస్ మాట్లాడుతూ యువత మేధోసంపత్తికి, ఉన్నతస్థితికి దోహదపడుతుందని పేర్కొంటూ భవనాన్ని అంకితం చేశారు. డైరెక్టర్ ఫాదర్ బాల బొల్లినేని మాట్లాడుతూ యువతకు ఆంగ్ల, ఇతర నైపుణ్యాలను బోధించడంతో పాటుగా వారికి ఉపాధి అవకాశాలు ఇచ్చేందుకు వైఈఎస్-జె సాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్‌టీ సహకారంతో 100 మంది డిగ్రీ విద్యార్థులకు మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్ ఉద్యోగాలు కల్పించడానికి వేమూరి రవి ముందుకు వచ్చారని వెల్లడించారు. లయోల డిగ్రీ కళాశాల రెక్టార్ బాలశౌరి, కరస్పాండెంట్ గసాయరాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, ఫ్రాన్సిస్ జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు : 23.03.2023 *

సాక్షి : 23.03.2023

# దేశ భవితకు యువత పాటుపడాలి

గుణదల(విజయవాడతూర్పు): దేశ భవిత యువతపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడాలని జెస్యూట్ ప్రావిన్స్ ప్రావెన్షియల్ ఫాదర్ కె.స్టానిస్లాస్ తెలిపారు. ఆంధ్రలయోల కళాశాల ఆవరణలో యూత్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ పేరిట ఐకానిక్ భవనం ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. యువతను చైతన్య వంతులుగా తీర్చిదిద్దటంలో విద్యాసంస్థలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా చేయాలని కోరారు. మరో అతిథిగా హాజరైన విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను నైతిక విలువలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు లయోల కళాశాల చేస్తున్న కృషిని అభినందించారు. దీనిలో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ పేరుతో ఐకానిక్ భవనాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనంతరం నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని, లయోల కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**భవనాన్ని ప్రారంభిస్తున్న ఫాదర్ స్టానిస్లాస్, బిషప్ రాజారావు తదితరులు**

# YOUTH CENTRE FOR EXCELLENCE TO HELP THEM TO HONE SKILLS

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)



Director of YESJ Fr Bala Bollineni, Vijayawada MP Kesineni Srinivas, Provincial of AP Fr Stanislaus and Bishop of Vijayawada Fr Raja Rao inaugurating 'Youth Centre for Excellence' at Andhra Loyola College in Vijayawada on Wednesday

MP Kesineni Srinivas (Nani), Bishop of Vijayawada Fr Thelagathoti Raja Rao and Provincial of AP Jesuit Province Fr K Stanislaus inaugurated the iconic building - Youth Centre for Excellence - amidst much fanfare and dedicated it to the youth, on the campus of Andhra Loyola College here on Wednesday.

They congratulated Founder of the Centre Fr Bala Bollineni for providing a state-of-the-art facility for youth to hone their skills and talents and promised to extend their support in helping the disadvantaged youth.

The Youth Centre for Excellence is equipped with modern amenities and technology to cater to the needs of the youth and help them achieve their full potential.

Provincial Fr Kopppala Stanislaus, dedicating the building to the youth, said the building is not a physical structure but a symbol of unwavering commitment to the future of our nation.

Founder Fr Bala Bollieni, elaborated on his journey and his dream of building the iconic building to make it a centre for all the activities for the youth. He said that now with the building his responsibility towards the youth has grown even more. He is hopeful that the Youth Centre for Excellence is expected to become a hub for the youth of Vijayawada and provide a platform for youth to make a mark in the world.

EENADU - 23-11-2022

# అపూర్వ విజ్ఞాన భాండాగారాలు..

- కళాశాలల్లో అద్భుతంగా గ్రంథాలయాల నిర్వహణ
- లక్షలాది పుస్తకాలు కొలువుదీరిన వైనం
- విద్యార్థుల భవితకు అండగా ఎన్నో పుస్తకాలు



కేబీఎన్ కళాశాలలోని గ్రంథాలయం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నగరంలోని పలు కళాశాలల్లో గ్రంథాలయాలు లక్షలాది పుస్తకాలతో కొలువుదీరి విద్యార్థులకు అపూర్వమైన జ్ఞానాన్ని అందిస్తున్నాయి. ప్రముఖ కళాశాలల్లో ఐదారు దశాబ్దాలుగా గ్రంథాలయాలను అద్భుతంగా నిర్వహిస్తూ విద్యార్థుల భవితకు అండగా ఉంటున్నాయి. ఒక్కొక్క కళాశాల గ్రంథాలయంలో సుమారు లక్ష వరకూ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. నగరంలోని ఆంధ్ర లయోల కళాశాలలోని గ్రంథాలయంలో 1.20 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా కేబీఎన్ కళాశాలలో సుమారు 85 వేల పుస్తకాలున్నాయి. మారీస్ స్టెల్లా కళాశాల గ్రంథాలయంలో సుమారు లక్షా ఎనిమిది వేల పుస్తకాలు ఉన్నట్లు ఆ కళాశాల గ్రంథాలయ నిర్వాహకులు తెలిపారు. పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 93 వేల పుస్తకాలు ఉన్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. వీటితో పాటుగా జిల్లాలోని మిగిలిన కళాశాలల్లో 50 వేలకు పైగా పుస్తకాలు కొలువుదీరి ఆయా విద్యార్థులకు అనంతమైన జ్ఞానాన్ని అందించే సాధనాలుగా కొనసాగుతున్నాయి.

## కళాశాలల్లో అరుదైన పుస్తకాలు...

జిల్లాలోని వివిధ కళాశాలల గ్రంథాలయాల్లో అరుదైన పుస్తకాలు సమకూర్చారు. ఆంధ్రా లయోల కళాశాలలో సరస్వతీ సహస్రనామాలతో కూడిన తాళపత్ర గ్రంథం ఉంది. వాటితో పాటుగా 300 రకాల డిక్షనరీలు సైతం ఉన్నాయి. ప్రపంచంలోని పది ప్రముఖ మ్యూజియాలకు సంబంధించి వివరాలు తెలిపే గ్రంథాలున్నాయి. ఒక్కొక్క మ్యూజియానికి ఒక్కొక్క పుస్తకం ఉన్నట్లు లైబ్రేరియన్ పేర్కొన్నారు. కేబీఎన్ కళాశాల లైబ్రరీలో రామాయణ, మహాభారత, ఇతర పురాణాలకు సంబంధించిన పురాతన గ్రంథాలు కొలువుదీరాయి. సుమారు 80 సంవత్సరాలకు పూర్వం ముద్రితమైన పుస్తకాలు ఉన్నాయి. డిక్షనరీలకు సంబంధించి ఒక్కొక్క అక్షరానికి రెండు వాల్యూమ్స్ లభిస్తున్నాయి. పోటీ పరీక్షలకు సంబంధించి వేలాది పుస్తకాలు ఉన్నట్లు కేబీఎన్ లైబ్రేరియన్ వివరించారు. వాటితో పాటుగా పీబీ సిద్ధార్థలో సైతం తాళపత్ర గ్రంథాలున్నాయి. 1930లో ప్రచురించిన పుస్తకాలు సైతం తమ వద్ద ఉన్నట్లు చెబుతున్నారు. అలాగే మారీస్ స్టెల్లా కళాశాలలో ప్రముఖుల బయోగ్రఫీలకు సంబంధించి పలు విలువైన గ్రంథాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని ప్రముఖ కళాశాలలు డిజిటల్ లైబ్రరీలను సైతం నిర్వహిస్తున్నాయి.



లయోలా కళాశాలలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

### పటిష్టంగా ఉన్నాయి



కళాశాలల్లో గ్రంథాలయాలు చాలా పటిష్టంగా ఉన్నాయి. లక్షలాది పుస్తకాలతో విద్యార్థులకు గొప్ప విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. తమ కళాశాలలో చాలా అరుదైన గ్రంథాలు ఉన్నాయి.

జీఏ ప్రసాదరావు, లైబ్రేరియన్, ఆంధ్ర లయోల కళాశాల

### పుస్తకాలను కాపాడుకుంటున్నాం



మా గ్రంథాలయంలో ఉన్న వేలాది పుస్తకాలను కాపాడుకుంటున్నాము. మొదటి తరం లైబ్రరియన్లు, అధ్యాపకులు చాలా పుస్తకాలను సేకరించారు. వాటిని భద్రపరిచి విద్యార్థులకు అందిస్తున్నాము. సమాచారం కోసం మా గ్రంథాలయానికి ఇతర జిల్లాల నుంచి సైతం వచ్చి వెళ్తుంటారు.

శ్రీనివాసరాజు, లైబ్రేరియన్, కేబీఎన్ కళాశాల

### పోటీ పరీక్షలకు పుస్తకాలు



కళాశాల గ్రంథాలయాలు యువతకు అండగా ఉంటున్నాయి. మా కళాశాలలో విద్యార్థులు పోటీ పరీక్షలకు వెళ్లేందుకు అవసరమైన వేలాది గ్రంథాలతో ప్రత్యేక విభాగాన్ని నిర్వహిస్తున్నాం. గ్రంథాలయాన్ని విద్యార్థులు పెద్ద సంఖ్యలో వినియోగించుకుంటున్నారు.

శీలం విశాలక్ష్మి, లైబ్రేరియన్, మారీస్ స్టెల్లా కళాశాల

* 24.03.2023 THE HANS INDIA *

24-25, March, 2023

THE HANS INDIA



Central MRO Vennela Srinivas lighting the traditional lamp to mark the inauguration of Sankhya-2023 workshop at Andhra Loyola College in Vijayawada on Friday

# 'Statistics holds bright future for students'

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

CENTRAL Mandal Revenue Officer Vennela Srinivas told the students that they have a very good future as statisticians. He inaugurated a two-day Sankhya-2023 programme, organised by the Department of Statistics of Andhra Loyola College here on Friday.

The MRO told them that all the government surveys are being done by only statisticians and threw light on the roles of NSSO and CSO in data collection and interpretation. He underlined the importance of the subject statistics in data analysis. He recollected the Statistics Day as the birthday of PC Mahalanobis.

Vice-Principal of PG and III-year UG Fr Dr Lourduraj spoke on the importance of statistics in the research field. He appreciated students and staff of the statistics department for organising such a student beneficial programme. He encouraged the students to get proficiency in the subject of computer science also.

Head of the Department Dr N Srinivasa Rao hosted the programme. All the faculty of the statistics department attended the event.

# ANDHRA LOYOLA COLLEGE

## DEPARTMENT OF MCA

HANS INDIA . 24.09.2022

Samiksha 2022

# Students showcase talent at Samiksha-2K22

- Students from different colleges and universities register themselves for the event
- Nearly 400 students exhibit their programming skills in the annual IT and Tech fest

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)






Arun Babu of HCL Technologies addressing the Samiksha-2K22 at Andhra Loyola College in Vijayawada on Friday

ASSOCIATE General Manager of HCL Technologies Arun Babu Putta said here on Friday that opting for upcoming marketing trends will give an opportunity to lead in the IT sector. He was addressing the Samiksha-2K22 with the theme 'If you can dream it, you can make it,' the annual IT and Tech fest of the department of the MCA at Andhra Loyola College. The goal of the festival is providing a forum for students to showcase their abilities. Students from different colleges and universities had registered themselves for the event.

Sarath Chandra Thota, managing director of Sarat Chandra IAS academy, as the guest of honour, explained the connection between entrepreneurship with Business and Information Technology.

With over 10 activities, Samiksha hosted a plethora of events in two genres: technical and non-technical. The State-wide competition for six of its technical flagship activities—code tech, technical quiz, debugging, blind tech, paper presentation and poster presentation—were held on Friday, in which students demonstrated their technical talents.

As usual, a range of brand new activities sparked interest, delighted the senses, and revealed pupils' hidden skills. The greatest of the finest had a place to compete at this fest.

Nearly 400 students exhibited their programming skills in the 'modern' events such as Code Tech and debugging. The ideologies of participants were made to be displayed in the 'traditional' way on paper and poster presentations as a way of respecting our former culture too.

Principal Fr Dr GAP Kishore, Vice-Principal Fr Lourduraj, HoD of MCA Dr Poonam, faculty members and the students of Department of MCA participated in the event.

* HANS INDIA : 24.09.2022 *

26/09/22

# Students showcase talent at Samiksha-2K22

- **Students from different colleges and universities register themselves for the event**
- **Nearly 400 students exhibit their programming skills in the annual IT and Tech fest**

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)






Arun Babu of HCL Technologies addressing the Samiksha-2K22 at Andhra Loyola College in Vijayawada on Friday

ASSOCIATE General Manager of HCL Technologies Arun Babu Putta said here on Friday that opting for upcoming marketing trends will give an opportunity to lead in the IT sector. He was addressing the Samiksha-2K22 with the theme 'If you can dream it, you can make it,' the annual IT and Tech fest of the department of the MCA at Andhra Loyola College. The goal of the festival is providing a forum for students to showcase their abilities. Students from different colleges and universities had registered themselves for the event.

Sarath Chandra Thota, managing director of Sarat Chandra IAS academy, as the guest of honour, explained the connection between entrepreneurship with Business and Information Technology.

With over 10 activities, Samiksha hosted a plethora of events in two genres: technical and non-technical. The State-wide competition for six of its technical flagship activities—code tech, technical quiz, debugging, blind tech, paper presentation and poster presentation—were held on Friday, in which students demonstrated their technical talents.

As usual, a tonne of brand new activities sparked interest, delighted the senses, and revealed pupils' hidden skills. The greatest of the finest had a place to compete at this fest.

Nearly 400 students exhibited their programming skills in the 'modern' events such as Code Tech and debugging. The ideologies of participants were made to be displayed in the 'traditional' way on paper and poster presentations as a way of respecting our former culture too.

Principal Fr Dr GAP Kishore, Vice-Principal Fr Lourduraj, HoD of MCA Dr Poonam, faculty members and the students of Department of MCA participated in the event.

* HANS INDIA : 24.09.2022 *

* ఈనాడు : 24-10-2022 *

# ఉత్సాహంగా 'సమీక్ష-2022'



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన అరుణ్ బాబు, శరత్ చంద్ర, లూర్ధురాజు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** వ్యాపారంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అసోసియేట్ జనరల్ మేనేజర్ అరుణ్ బాబు పుట్ట అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే 'సమీక్ష-2022' సాంకేతిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ ట్రెండ్‌ను పట్టుకుంటేనే ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిచే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 40 కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. టెక్నికల్ క్విజ్, వెబ్ పేజ్ డిజైనింగ్, జామ్, కోడింగ్ అండ్ డిబగ్గింగ్... ఐటీ రంగంలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర తోట, వైస్ ప్రిన్సిపల్ లూర్దు రాజు, ఎంసీఏ విభాగాధిపతి పూనమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* THE HANS INDIA : 25.01.2023 *

# 43 students of Andhra Loyola get placement



Andhra Loyola College students, selected for jobs, in Vijayawada on Tuesday

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

AS many as 43 students studying final year BA, B Sc and B Com from Andhra Loyola College were offered jobs by Hyderabad-based Data Marshall, which is a 19-year-old healthcare revenue analytics company, according to Training and Placement officer Dr G Sahaya Baskaran of Andhra Loyola College.

The job roles are Data Analysts, AR Executives, and Biller Associative with the salary ranging from Rs 2.8 lakh to Rs 3.2 lakh per annum. HR manager Vikram said the selected candidates will be responsible for the entire life cycle of the medical claim, with American customers. They will be trained to acquire in-depth knowledge on various stages of the medical insurance claim life cycle from both the insurance provider and the customer domains.

Ramesh Duraikannan of PATH, a social enterprise empowering economically weak persons, led the placement drive.

Principal Fr Kishore said that out of 43 students selected, 20 have to go for internship during this semester and hence this offer will help them to get placed straight away before their completion of degree thereby gaining 10 months of advantage over placements.

Correspondent Fr Sagayaraj, Vice-Principal Fr Lourdu, Placement officer Dr Sahaya Baskaran congratulated the students.

# ఉద్యోగాలకు లయోల విద్యార్థుల ఎంపిక

సాక్షి : 25.01.23

గుణదల (విజయవాడ తూర్పు): తమ కళాశాలలో తృతీయ సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పలు ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తెలిపారు. కళాశాల ఆవరణలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన హెల్త్‌కేర్ అనలిటిక్స్ కంపెనీ పలు ఉద్యోగాలను ప్రకటించిందన్నారు. డేటా అనలిస్ట్, ఎఆర్ ఎగ్జిక్యూటివ్, బిల్లర్ అసోసియేటివ్ వంటి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరిగాయన్నారు. బీఏ, బీఎస్సీ, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ప్రతిభ కనబరచిన 43 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ లూర్దు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్

# ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాలలో హైదరాబాద్ హెల్త్ కేర్ రెవెన్యూ అనలిటిక్స్ సంస్థ మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 43 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. డిగ్రీ పట్టా పొందకుండానే ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ విక్రమ్, ప్రిన్సిపల్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ లూర్దు, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ సహాయ భాస్కరన్ తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

* ప్రజాశక్తి : 25.02.2023 *

# 2 నుండి సైన్స్ ఎక్స్‌పో

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు




సైన్స్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడంతో పాటు పోటీ తత్వాన్ని పెంచే విధంగా సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ), ఆంధ్రా లయోలా కళాశాల సంయుక్తంగా మార్చి 2వ తేదీ నుండి మూడు రోజుల పాటు సైన్స్ ఎక్స్ పో-2023 నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ఆంధ్రా లయోలా కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో సైన్స్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించేతత్వంతో పాటు, భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నారని, దీనికి లయోలా కళాశాల పూర్తి సహకారం అందించడం అభినందనీయమని తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులను జూనియర్స్ కేటగిరిగా, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్ విద్యార్థులను సీనియర్స్‌గా పరిగణించి ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. సేఫ్ అధ్యక్షులు జి.జ్యోత్స్న మాట్లాడుతూ మహిళల రక్షణ సామాజిక బాధ్యత నినాదంతో ఇంఇ నుండి మార్పు కోరుకుంటూ మూఢనమ్మకాలు, కాలం చెల్లిన ఆచారా వ్యవహారాలు వంటి వాటిపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల్లో సైన్సు విజ్ఞానం పెంపొందించాలనే ఉద్దేశంతో ఆంధ్రా లయోలా కళాశాల భాగస్వామ్యంతో సైన్స్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ వై.ఎస్.ప్రభు మాట్లాడుతూ సైన్స్ ఎక్స్‌పో నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సైన్స్ ప్రదర్శనకు 180కి పైగా ఎంట్రీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్ కార్యదర్శి జి.వాణి, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల లెక్చరర్ శుభ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమే వ్యాపారానికి పెట్టుబడి



ముఖ్య అతిథి పాగోలు రాజును సత్కరిస్తున్న ఎంబీఏ విభాగాధిపతులు మాధురి, ఉమా కుమారిలతో ఫాదర్ మిల్కీయోర్, శ్రావణ్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** వ్యాపార రంగంలో రాణించాలంటే నమ్మకం, నిబద్ధత కలిగి ఉండాలని బీఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పాగోలు రాజు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ మేనేజ్‌మెంట్' అంశంపై రెండు రోజుల సదస్సు శుక్రవారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో ముందుకెళ్లాలంటే విజ్ఞానం ఉండాలని, డిగ్రీ స్థాయిలోనే అది సంపాదించాలన్నారు. మారిస్ స్టెల్లా కళాశాల ఎంబీఏ విభాగం అధ్యాపకులు డాక్టర్ సుందరి, కేఎల్ విశ్వవిద్యాలయం సహాయ అచార్యులు మంజూర్ బేగం మాట్లాడారు. ప్రిన్సిపల్ పాదర్ కిషోర్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డీన్ ఫాదర్ మిల్కీయోర్, ఎంబీఏ విభాగాధిపతులు మాధురి, ఉమా కుమారి, శ్రావణ్ కుమార్ పర్యవేక్షించారు.

* ఈనాడు : 25.02.2023 *

* THE HANS INDIA: 25.02.2023 *

# AP women's Kabaddi team secures silver in Civil Services tourney

HANS NEWS SERVICE
VIJAYAWADA
(NTR DISTRICT)

ANDHRA Pradesh Women's Kabaddi team won silver medal in the All-India Civil Services Employees' tournament held in Dehradun on Friday. In the final match, the Andhra Pradesh team lost to Himachal Pradesh and stood in second place.



Andhra Women's Kabaddi team

Earlier, the AP team defeated Odisha team in the semi-final match and entered the finals. In the final match, Andhra Women's Kabaddi players fought for the victory, but they lost by an 8 points margin. The Himachal Pradesh team scored 38 points whereas the Andhra Pradesh team scored 30 points. The AP team captain Bhavani (Krishna) and players Sumalatha (West Godavari), Gousia and Kranthi (Krishna) played well under the guidance of the team coach Ch Prasanna Kumar and manager Srinivasa Rao.

Sports Authority of Andhra Pradesh (SAAP) officials and others congratulated the Andhra Pradesh Women's Kabaddi team for winning a silver medal in the tournament.

# వైజ్ఞానిక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

గుణదల (విజయవాడ తూర్పు):విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే దిశగా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్ర లయోల కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వైఎస్ ప్రభు అన్నారు. కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సైన్స్ ఎక్స్‌పో -2023 పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా తమ కళాశాల ప్రాంగణంలో సేఫ్ అండ్ ఏఎల్‌సీ సైన్స్ ఎక్స్‌పో పేరిట వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు జూనియర్ డివిజన్‌గా, డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాల విద్యార్థులు సీనియర్‌లుగా పరిగణించి, వైజ్ఞానిక ప్రదర్శనలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. తమలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు ఆవిష్కరించుకునేందుకు ఈ సైన్స్ ఎక్స్‌పో మంచి వేదిక కానుందని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు అందిస్తామని తెలిపారు. తమ సృజనాత్మకతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అధ్యాపకులు సహాయ భాస్కరన్, డీఎస్‌వో హుస్సేన్, ఎ.కుమారి, సీహెచ్ హారిక తదితరులు పాల్గొన్నారు.

* 25.02.2023 *

* ఈనాడు: 25.02.2023 *

# 2 నుంచి లయోలాలో 'సైన్స్ ఎక్స్‌పో-2023'




గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జ్యోత్స్న, వాణి, శుభ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడానికి, వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి సైన్స్ ఎక్స్‌పో దోహదపడుతుందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 2, 3, 4 తేదీల్లో ఆంధ్రా లయోల కళాశాల 'సేఫ్, ఎఎల్‌సి సైన్స్ ఎక్స్‌పో-2023' నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం లయోలా పీజీ సెమినార్ హాలులో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ప్రశ్నించే గుణాన్ని పెంపొందించుకోవడానికి సైన్స్ ఎక్స్‌పో ఉపకరిస్తుందన్నారు. లింగ సమానత్వం అంశంపై ప్రదర్శించే ఉత్తమ ప్రాజెక్టుకు ప్రత్యేక బహుమతి ఉందని లయోల కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.ఎస్.ప్రభు తెలిపారు. కార్యక్రమంలో స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్) అధ్యక్షురాలు జి.జ్యోత్స్న, కార్యదర్శి జిజి.వాణి, శుభ, మమత, సుబ్బారెడ్డి, రత్న లక్ష్మి, ఎ.కుమారి, సీహెచ్ హారిక, ఎం.రత్న కుమారి, సౌజన్య పాల్గొన్నారు.

### ఉత్సాహంగా 'సైంషియా-2కె23' పోటీలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** ఆధునిక సాంకేతికతలో పట్టు సాధించడానికి పోటీలు దోహదపడతాయని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైంషియా-2023' పోటీలు శుక్రవారం కళాశాల దేవయ్య ఆడిటోరియంలో ఉత్సాహంగా జరిగాయి. నగర పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా, ప్రారంభం కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ కె.అనిల్ కుమార్, ఫాదర్ జి.కిరణ్ కుమార్‌లతో పాటు విభాగాధిపతి ఎస్.ఎ.బి.నెహ్రూ, సమన్వయకర్త కె.అపర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. మిస్టర్ సైంషియాగా ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థి జలాలుద్దీన్ పఠాన్, మిస్ సైంషియాగా అపరాజిత నిలిచారు. పత్ర సమర్పణ విభాగంలో కేబీఎన్ కళాశాల, జేఎంజే కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. పోస్టర్ ప్రజంటేషన్‌లో కేబీఎన్ కళాశాల విద్యార్థుల జట్లు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ట్రెజర్ హంట్ విభాగంలో కేబీఎన్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.


దీ గాంధీ కో-ఆపరేటివ్ ...
మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయ...
బహిరంగ...
బ్యాంకు బకాయిదారులైన లోన్ నెం. GL...
మరణించినందున వారి కుటుంబ సభ్యులు అ...
నిమ్మల విజయలక్ష్మి, తండ్రి హరినాథరా...





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

# సైన్స్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ


**గవర్నర్‌పేట, ఫిబ్రవరి 24 :** విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శనకు, వినూత్న ఆలోచనల్లో పాల్గొనడానికి అవకాశం కల్పించే లక్ష్యంతో మార్చి 2, 3, 4న నిర్వహించే సేఫ్ అండ్ ఏఎల్‌సీ సైన్స్ ఎక్స్‌పో-2023 పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా సేఫ్ సంస్థ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న మాట్లాడుతూ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎనిమిది కళాశాలల భాగస్వామ్యంతో ఏలూరు రోడ్డులోని ఆంధ్ర లయోలా కళాశాల ఆవరణలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు జూనియర్లుగా, డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు సీనియర్లుగా బయోలాజికల్, ఫిజికల్, సోషల్ సైన్సెస్, మ్యాథ్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి 5 విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, పోటీల్లో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డీవీ రవికుమార్, ఏఎల్‌సీ వైస్ ప్రిన్సిపాల్ డా. వైఎస్ ప్రభు, సేఫ్ సంస్థ కార్యదర్శి జి.వాణి, డీఎస్‌వో హుస్సేన్, వివిధ సంఘాల నేతలు శుభ, మమత, సుబ్బారెడ్డి, రత్నలక్ష్మీ, ఏ.కుమారి, సీహెచ్ హారిక, ఎం.రత్నకుమారి, సౌజన్య పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి: 25.02.2023 *

The cadets from different educational institutuitions in Vijayawada of army wing participated in the program actively.

June-26th-2022

# మాదకద్రవ్యాలతో భవిత అంధకారం




కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరిన ఎన్‌సీసీ కేడెట్లు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** నగరంలోని 17(ఎ) బెటాలియన్ ఆర్మీ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, యువత చెడు నడత నివారణపై మంగళవారం లయోల కళాశాల నుంచి కేడెట్లు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాతో యువత పెడ మార్గంతో వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారని దీనిని అడ్డుకోవాలని ర్యాలీని ప్రారంభించిన లెఫ్టినెంట్ కల్నల్ విజయభాస్కర్ అన్నారు. కళాశాల నుంచి మహానాడు రోడ్డు జంక్షన్ మీదుగా జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డు నుంచి తిరిగి కళాశాలకు ప్రదర్శన నిర్వహించారు. లయోల కళాశాల ఆర్మీ విభాగ కేడెట్లతో పాటు కేబీఎన్ కళాశాల, పీబీ సిద్ధార్థ, నలంద 4(ఎ) బాలికలు, 1 ఈఎంఈ ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ ఎస్. లక్ష్మీ నిరంజన్ పర్యవేక్షించారు.

Army

**17(A) BN,**
**NCC ARMY WING**

**Awareness Rally on**
**International Day Against**
**Drug Abuse And Illicit Trafficking**

**Andhra Loyola College - Vijayawada**

* ఈనాడు : 27.11.2022 *

# అందరికీ సమాన హక్కులు



ప్రతిజ్ఞ చేస్తున్న విజయబాబు, ఫాదర్ ప్రభు, ఫాదర్ బాల తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని అధికార భాషా సంఘం ఛైర్మన్ పి.విజయబాబు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ప్రభు, ఫాదర్ బి.బాలకుమార్, చరిత్ర విభాగాధిపతి శామ్యూల్ దయాకర్, పూర్ణిమ, విజయకుమార్ రెడ్డి, సరిత, కృష్ణార్జునరావు, శేఖర్, కృపారావు పాల్గొన్నారు.

**పటమట, న్యూస్‌టుడే:** అయ్యప్పనగర్‌లోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి డీజీఎంలు(పర్సనల్) ఆశిష్, అజయ్‌కుమార్ నివాళులర్పించారు. ఏజీఎంలు ఆదర్శ్, నీల్‌మణి త్రిపాఠి, ధీరేంద్ర సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

**విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే:** విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ విఠల్‌రావు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎస్ఆర్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ వెలగా జోషి, డాక్టర్ సూర్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

**మాచవరం, న్యూస్‌టుడే:** మాచవరండౌన్‌లో శ్రీవాణీ హైస్కూల్‌లో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

**గుణదల, న్యూస్‌టుడే:** స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ వైకాపా నేత దేవినేని అవినాష్, డిప్యూటీ కార్పొరేటర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎంసీ దాస్ హాజరయ్యారు. డైరెక్టర్ ఎ.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

☛ తెదేపా నేత కేశినేని శివనాథ్(చిన్ని) కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్‌కే ఆష, నాయకులు పతాపుల్లా, కె.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి : 28.11.2022 *

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

గుణదల(విజయవాడ తూర్పు): రక్తదానం చేయడం వలన అవసరంలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని 17వ బెటాలియన్ విజయవాడ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రాకేష్ యాదవ్ అన్నారు. ఎన్‌సీసీ 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర లయోల కళాశాలలో రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు నిబద్ధతతో, క్రమశిక్షణతో నడుచుకోవాలని తెలిపారు. క్యాడెట్లు సామాజిక బాధ్యత అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలని కోరారు. ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలోని పీబీ సిద్ధార్థ, నలంద, కేబీయన్ కళాశాలలకు చెందిన సుమారు 105 మంది క్యాడెట్లు రక్తదానం చేశారు. లయోల కళాశాల ఎన్‌సిసి విభాగం, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ బీవీఎస్ కుమార్, జిల్లా చైర్మన్ శేషగిరిరావు, కళాశాల ఎన్‌సీసీ అధికారులు లక్ష్మీ నిరంజన్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

* విశాలాంధ్ర : 28.02.2023 *

# విద్యాభివృద్ధికి జగన్ పెద్దపీట

- వచ్చే ఏడాది నుంచి స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు
- సృజనాత్మకత పెంచుకోవాలి: మంత్రి బొత్స
- రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం



విశాలాంధ్ర బ్యూరో–అమరావతి: వివిధ సంస్కరణలు తీసుకువచ్చి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య ఒక్కటేననే విధానంలో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకను వెలికితీయడంపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. విద్య, వైద్యానికి సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యారంగంలో కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మొదట మనమే అమలు చేస్తున్నామని గొప్పగా చెప్పుకున్నారు. ప్రతి క్షణం పిల్లల భవిష్యత్తు కోసమే సీఎం జగన్ ఆలోచిస్తున్నారన్నారు. మేధావులు, విద్యావేత్తలు సీవీ రామన్, అబ్దుల్ కలాం, రామానుజం జీవితాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ముందు కెళ్లాలన్నారు. విద్యార్థులంతా తమ దైనందిన కార్యక్రమాల్లో సైన్సుకు సంబంధించిన అంశాలను గుర్తించి, వాటిపై పరిశోధనలు చేసేస్థాయికి ఎదగాలని సూచించారు. ఎంత ఖర్చయినా వెనకాడకుండా విద్యార్థుల కోసం ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తోందని, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన వంటి పథకాలు అద్భుత ఫలితాలిస్తున్నాయని స్పష్టం చేశారు. విద్యారంగంలో చేస్తున్న మార్పుల వల్ల విమర్శలు వస్తున్నప్పటికీ...లెక్క చేయకుండా. విద్యార్థులకు మంచి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి తరగతి గదిలో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేసి, అతిథి ఉపన్యాసాలిస్తామన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మంచి విద్య అందించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. గతంలో దిల్లీలో విద్యావిధానం బాగుందని వార్తల్లో చూసే వాళ్లమని, నేడు ఏపీలో దిల్లీని మించిన విద్యను ప్రభుత్వం అందిస్తోందని కొనియాడారు.

పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సమగ్రశిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేశ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అభివృద్ధి ఒక ఆలోచన నుంచే పుడుతుందని, విద్యార్థుల్లో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహణ దోహదపడుతుందని చెప్పారు. పాఠశాలస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు సైన్స్ ఫెయిర్లు ఏర్పాటు చేశామని, జిల్లాస్థాయిలో పది చొప్పున సైన్స్ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞాన సదస్సులో 26 జిల్లాలకు చెందిన ఒక్కో స్కూల్ నుంచి 10 మంది విద్యార్థుల చొప్పున 260 మంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో మొత్తం 713 అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని, వాటిలో రూ.10 లక్షల విలువైన సైన్స్ పరికరాలు ఏర్పాటు చేశామన్నారు. వాటిని ఉపయోగించుకుని నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రయోగాలస్థాయిని పెంచాలని సూచించారు. విజయవాడ మేయర్ , రాయన భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దిల్లీ రావు, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన మొత్తం 260 ప్రాజెక్టులను సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు.

# వినూత్న ఆలోచనలతో సృజనాత్మకత

▸▸ పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్



విజయవాడ ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : సమాజ అభివృద్ధి ఒక ఆలోచన నుంచే పుడుతుందని పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుడు ఎస్.సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఆంధ్రా లయోలా కళాశాలలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. తొలుత విద్యార్థుల జానపద నృత్యాలు, సాంస్కృతిక గీతాలు వీక్షకులను అలరించాయి. అనంతరం నావల్ యూనిట్, నేతాజీ, బిషప్ అజరయ్య హైస్కూల్ విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఉపయోగపడుతుందని, రెండు రోజులపాటు ప్రదర్శన ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సైన్స్ ఎగ్జిబిషనన్లు నిర్వహించామని, జిల్లా స్థాయిలో పది చొప్పున సైన్స్ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామన్నారు. 26 జిల్లాల నుంచి 260 మంది విద్యార్థులు పోటీపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 713 అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని, వాటిలో రూ. 10లక్షల విలువైన సైన్స్ పరికరాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దిల్లీరావు మాట్లాడుతూ, జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్స్, ఆరోగ్యం, సాఫ్ట్ వేర్, పర్యావరణం, గణితం వంటి అంశాలపై ప్రాజెక్టుల ప్రదర్శనలో ఉన్నాయన్నారు. వీటిలో ఎంపికైన వాటిని జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపుతామని తెలిపారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఈవో రేణుక, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాప్ ఎరెడ్డి, ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీ. కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్ర జ్యోతి : 28.02.2023 *

సాక్షి: 28.02.2023

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



విజయవాడలోని లయోల కాలేజీలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, అంతరిక్ష విజ్ఞానం, కాలుష్య నియంత్రణ, కంప్యూటర్ పరిజ్ఞానం అంశాల్లో 260 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు.

వివరాలు 3 ▸

# సృజనకు వేదిక.. విజ్ఞాన వీచిక

## మొదలైన రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ మంత్రి బొత్స
- 26 జిల్లాల నుంచి 260 ప్రాజెక్టుల ప్రదర్శన
- నేటితో ముగియనున్న సైన్స్‌ఫెయిర్



ప్రాజెక్టును తిలకిస్తున్న మంత్రి బొత్స సత్యానారాయణ, చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి

**గుణదల(విజయవాడ తూర్పు):** విద్యార్థుల సృజనకు సైన్స్ ఫెయిర్ అద్దం పట్టింది. వారి ప్రాజెక్టులు వారిలోని శాస్త్రీయ దృక్పథాన్ని, సమాజంపై వారికున్న శ్రద్ధను తట్టి చూపింది. ఆంధ్రలయోల కళాశాల. ఆవరణలో సోమవారం రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటైంది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన స్వాగత నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ . దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నార న్నారు. పిల్లలకు ఇచ్చే ఆస్తి కేవలం విద్య ఒక్కటే అనే విధంగా ప్రభుత్వం ముందడుగేస్తోందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ర్యాగింగ్ ను నివారించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



కవాతు చేస్తున్న విద్యార్థులు

**కొత్త ఆలోచనలకు పదును పెట్టాలి..**

పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే దిశగా విద్యా సంస్థలు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సైతం మార్కులకే పరిమితం కాకుండా నూతన ఆలోచనలతో విద్యా వంతులుగా ఎదగాలన్నారు. ఇందుకోసమే పాఠశాల స్థాయి, మండల, జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో 5 అంశాలపై 26 జిల్లాల నుంచి 260 ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. కార్యక్రమంలో నగర



ప్రాజెక్టును ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిశోర్, లయోల ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ గ్జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రదర్శనలు..

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో రోడ్ సేఫ్టీ, పర్యావరణ పరిరక్షణ, కంప్యూటర్ పరిజ్ఞానం, కాలుష్య నివారణ వంటి అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించారు. రోడ్డుపై వెలిగే వీధి దీపాలు సోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్ ఆదా చేసే దిశగా అద్దంకి మండలం ప్రభుత్వ పాఠశాలకు చెందిన మొహ్మద్ అఫ్జల్ చేసిన ప్రయోగం మన్ననలు పొందింది. అంతరిక్షంలో సంచరించే పరికరం ద్వారా అక్కడి వనరుల వివరణ రేడియో సిగ్నల్స్ ద్వారా మనకు తెలియచేసే జెజె స్మార్ట్ రోవర్ ప్రయోగం అబ్బుర పరిచింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించేందుకు నగరంలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

* THE HANS INDIA: 28.02.2023 *

# Smart classrooms from next academic year: Botcha

- Education minister opens state-level science fair in Vijayawada
- Says AP is providing better facilities in schools than the Delhi govt
- 260 students at the rate of 10 from each school from every district are participating in the state-level science fair


Education minister Botcha Satyanarayana inaugurating the state-level Science Exhibition at Andhra Loyola College in Vijayawada on Monday


Students explain their exhibits at the exhibition

HANS NEWS SERVICE
VIJAYAWADA

THE state government has been implementing unprecedented educational reforms for the development of education, said minister for education Botcha Satyanarayana. He inaugurated the state-level science fair at Andhra Loyola College here on Monday.

Addressing a huge gathering of students on the occasion, the minister said that education is the only property that is being given to the children and added that the state government was providing better facilities in schools than the Delhi government. He suggested that the teachers focus on bringing out innate talent and creativity among students.

He exhorted the students to follow in the footsteps of Sir C V Raman, Ramanujan and APJ Abdul Kalam and other scientists. He recalled that the state government had been spending huge amounts for the development of education by implementing various schemes for the students.

The minister announced that smart TVs would be installed in all classrooms soon and guest lecturers would be arranged for the benefit of the students. "There would be change in the uniform to be supplied to the students from the next academic year to make them look better," he said. He promised that the problems of government employees and teachers will be resolved soon.

Satyanaryaana stated that the government had banned ragging in the educational institutions and warned that those indulge in ragging will be punished. He advised the students to tell the faculty even if they have any small problem. He suggested creation of awareness about ragging from school level to higher education. Commissioner of school education and director of Samagra Shiksha Abhiyaan S Suresh Kumar said the science fair would help the students to improve their thinking power and creativity. He recalled that science exhibitions were organised from school-level to mandal and district level in the government schools.

The winners in the district-level exhibitions were selected to participate in the state-level science fair. About 260 students at the rate of 10 from each school from every district are participating in the state-level science fair. There are 713 Atal Tinkering Labs in the schools across the state with science equipment worth Rs 10 lakh.

Vijayawada mayor Rayana Bhagyalakshmi said that the government has focused on improving education standards in schools. The students should imbibe competitive spirit and the teachers should encourage them.

District collector S Dilli Rao expressed happiness over the presentation of 260 projects in the Science Fair. The projects included eco-friendly material, health, software, environment and mathematics and others. The selected projects would be sent to national-level Science Fair and the students who were not selected need not be discouraged.

Municipal commissioner Swapnil Dinakar Pundkar appealed to the students to come out with innovative ideas to improve sanitation in the city.

NCERT director B Pratap Reddy, Andhra Loyola College principal Fr Kishore also spoke.Later, the students presented various cultural programmes enthralling the audience. Earlier, Minister Botcha Satyanarayana received guard honour from the high school students of KBC ZP, MK Baig, SKPV Hindu, Naval Unit, Netaji, Bishop Azaraiah.

* సాక్షి : 28.02.2023 *

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- విజయవాడలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం
- 26 జిల్లాల నుంచి హాజరైన విద్యార్థులు
- 5 అంశాల్లో 260 ప్రాజెక్టుల ప్రదర్శన



ఎగ్జిబిషన్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

గుణదల(విజయవాడ తూర్పు): విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఆంధ్ర లయోల కళాశాలలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌కు తరలివచ్చారు. పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, అంతరిక్ష విజ్ఞానం, కాలుష్య నియంత్రణ, కంప్యూటర్ పరిజ్ఞానం అంశాల్లో 260 ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ... విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు భరోసా కల్పిస్తూ అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు హుందాగా ఉండేలా జగనన్న విద్యా కానుక పథకం ద్వారా నాణ్యమైన యూనిఫాం, బూట్లు, పుస్తకాలతో కూడిన కిట్లను అందిస్తున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యారంగంలో దేశ రాజధాని ఢిల్లీ కంటే ఎక్కువగా మన రాష్ట్రంలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ మంగళవారం కూడా కొనసాగనుంది. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# Smart materials research sure to make waves: Expert

HANS NEWS SERVICE
VIJAYAWADA (NTR DISTRICT)

PROF K Ramamohan Rao, Vice-Chairman of Andhra Pradesh State Council of Higher Education and Vice-Chancellor of Krishna University, said that in every human society, civilisation has developed through the use of new materials.

He was addressing the two-day national conference of Smart Materials and Applications, at Andhra Loyola College here on Monday.

Ramamohan Rao said that right from the Indus Valley civilisation to the Artificial Intelligence of 21st century, material inventions played a major role in making human tasks easier. He appreciated the department for choosing a new topic for the conference and publishing the research papers in an American journal. "The students should be updated to meet the emerging challenges," he noted.

Correspondent Dr Sagayaraj said that smart materials are going to affect many fields. Sensors are going to play a major role in education, medicine, agriculture, construction sector and space research.

Prof CK Jaya Shankar from SV University and Prof Haranath from NIT Warangal and Prof D V Hariharan of BITS Pilani-Hyderabad were the resource persons for the day's event.

National conference convenor Prof Tummala Sreekumar said that it is heartening to see a total of 70 research papers and six invited talks in the conference.



Prof K Ramamohan Rao, Vice-Chairman of Andhra Pradesh State Council of Higher Education and Vice-Chancellor of Krishna University, being felicitated at a national conference at Andhra Loyola College in Vijayawada on Monday

These smart materials are going to create 9.5 million new jobs worldwide in these fields by 2050. Research students and current students in higher education should take advantage of this opportunity.

He said that due to these smart materials many professions like farm labourers, medical examination centre operators, drivers and tailors will lose their jobs and employment will be created only when the education plan changes according to the changing society.

Research scholars and PG students from different institutions, HoD Srinivasa Sastri, organising secretary of the conference Prof Ch Srinivasa Rao, IAPT AP chapter secretary Prof G Sahaya Baskaran, convener Dr T Srikumar, members of the department K Seshulatha, Kalpana, Ramesh, VK Sudhakar also participated in the conference.

* THE HANS INDIA : 28.02.2023 *

* ఆంధ్రప్రభ : 28.02.2023 *

# విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయాలి

- రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి బొత్స సత్యనారాయణ



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, కలెక్టర్ డిల్లీరావు

గుణదల, ఫిబ్రవరి 27(ప్రభ న్యూస్) : ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పలు సంస్కరణలు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విద్యాభి వృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి బొత్స సత్యనారాయాణ మాట్లాడుతూ..పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య ఒక్కటే అనే విధానంలో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని..అందులో భాగంగా విద్యా రంగంలో కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మొదట అమలు చేసేది ఆంధ్రప్రదేశ్ లోనే అని వ్యాఖ్యా నించారు. ప్రతి క్షణం పిల్లల భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని.. అందుకే చరిత్రలో లేనివిధంగా రాష్ట్రస్థాయిలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించుకుంటున్నామన్నారు.

ఏపీ ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా వెనకాడకుండా విద్యార్థుల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని..అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన వంటి పథకాలు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయన్నారు. పాఠశాల విద్యా శాఖ కమిషనర్, సమగ్రశిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. మాజంలో అభివృద్ధి ఒక ఆలోచన నుంచే పుడుతుందన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఉపయోగపడుతుందన్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించామన్నారు. కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు మాట్లాడుతూ..జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసినట్టు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు అన్నారు. 26 జిల్లాల నుంచి 5 అంశాలపై చేసిన 260 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో నూతన ఆవిష్కరణలు




విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి బొత్స

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. సోమవారం నగరంలోని ఆంధ్రా లయోల కళాశాలలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన తిలకించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశామన్నారు. తొలుత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద, భరతనాట్య సాంఘిక నృత్యాలు అలరించాయి. విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు : 28.02.2023 *

* ఈనాడు 28-05-2023 *

# విజయవాడ తూర్పు

**SUNDAY 28 5 2023**

## సమీకృత సేద్యం...
# స్వీయ అనుభవం

**పంటలు పండించి విక్రయిస్తున్న విద్యార్థులు**

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

ప్రజలకు పట్టెడన్నం పెట్టే రైతన్నకు బాసటగా నిలవాలనుకున్నారా విద్యార్థులు. పొలాలు స్థలాలుగా మారుతున్న తరుణంలో వ్యవసాయం భారం అవుతున్న వేళ నూతన ఆలోచనలు, కొత్త పంథాలు, ఆధునిక సాంకేతికతతో ముందుకు సాగుతున్నారు. వ్యవసాయ కోర్సులో చేరి సాగు విధానాలు తెలుసుకోవడమే కాకుండా క్షేత్ర స్థాయి అనుభవం సంపాదించడానికి స్వయంగా పంటలు పండిస్తున్నారు. అన్నదాతలకు సేద్యం లాభసాటి చేయడానికి ప్రయోగాలు చేస్తున్నారు. రైతన్నకు చేదోడుగా ఉండేందుకు శ్రమిస్తున్నారు. వారే స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోర్సు చదువుతున్న విద్యార్థులు.



పండించిన ఆకుకూరలతో విభాగాధిపతి రమ్యకృష్ణ, విద్యార్థులు

### సేంద్రియ విధానంలో...

వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రాణించాలని నిర్ణయించుకొనే వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోర్సులో చేరారు. ఏదో ఒక పంట సాగు చేస్తే నష్టాలు వచ్చే అవకాశం ఉన్నందున.. ఒక పంట దెబ్బ తిన్నా... మరో పంట కలిసి వస్తుందనే ఉద్దేశంతో సమీకృత సేద్యం చేస్తున్నారు. సేంద్రియ పంటల సాగుతో పాటు ఆక్వా, పౌల్ట్రీ పరిశ్రమలపైనా దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలు, అరటి, మొక్కజొన్న, వరి, మినుములు, పెసలు, కంది, ఆవాలు, పొద్దు తిరుగుడు పంటలను కొద్ది విస్తీర్ణంలో పండిస్తున్నారు. టమోటా, వంకాయ, చిక్కుడు, గోరుచిక్కుడు, బెండకాయ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, సొరకాయ, తోటకూర, గోంగూర, పాలకూర, కొత్తిమీర పండిస్తున్నారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి విక్రయిస్తున్నారు. ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు తెలుసుకొని అమలు చేస్తున్నారు. తెగుళ్లు, పురుగుల నివారణ గురించి తెలుసుకొని ప్రయోగాలు చేస్తున్నారు. కూరగాయల సాగుకు పాలీ హౌస్ రూపొందించారు. దానిని కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ ఇటీవల ప్రారంభించారు. కడక్‌నాథ్, గిన్నె, నాటు కోళ్లు, కుండీల్లో చేపలు పెంచుతున్నారు. కోడి గుడ్లను, చేపలను విక్రయిస్తున్నారు. నేల సారవంతం చేయడానికి వానపాముల ఎరువు వాడుతున్నారు.

### తల్లిదండ్రులకు చేదోడుగా



మాది పశ్చిమ గోదావరి జిల్లా ఎ.గోపవరం. మాకు నాలుగెకరాల పొలం ఉంది. తల్లిదండ్రులిద్దరూ వ్యవసాయం చేస్తారు. వారికి చేదోడుగా ఉండాలనే వ్యవసాయ కోర్సులో చేరా. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పాలీహౌస్‌లో కూరగాయలు పెంచుతున్నాం.

-ఎన్.జాహ్నవి

### రైతుల కష్టాలు చూస్తున్నా



మాది కృష్ణా జిల్లా కోడూరు. నా చిన్నప్పుడు రెండెకరాల భూమి ఉండేది. అమ్మానాన్న వ్యవసాయం చేస్తూనే.. కూలీకి వెళ్లి 5 ఎకరాలు చేశారు. చిన్నతనం నుంచి రైతుల కష్టాలు చూస్తున్నా. సాంకేతికతతో సులభంగా వ్యవసాయం ఎలా చేయవచ్చో నేర్చుకుంటున్నా.

-కె.పద్మావతి

### వ్యాపారవేత్తనవుతా



మాది మచిలీపట్నం. నేల సారాన్ని పెంచితే రసాయన ఎరువుల తగ్గించవచ్చని నా నమ్మకం. వానపాముల ఎరువు తయారు చేసి పొలానికి వాడుతున్నాం. ఎండిన ఆకులతోనూ ఎరువు తయారు చేస్తున్నాం. భవిష్యత్తులో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపిస్తా.

- పి.యశ్వంత్ కుమార్

### కోళ్ల వ్యాపారం చేస్తా



మాది కడప జిల్లా పోరుమామిళ్ల. లాభాలను ఆర్జించే కోళ్ల పరిశ్రమపై దృష్టి పెట్టాను. కడక్‌నాథ్ కోళ్లతో పాటు గిన్నె, నాటు కోళ్లను పెంచుతున్నాం. వాటి మాంసం కేజీ రూ.800కు విక్రయిస్తుండగా, గుడ్డు రూ.20లకు అమ్ముతున్నాం. చేపలనూ విక్రయిస్తున్నాం.

- ఎన్.రామ్ బాలాజీ

2022-2023

6

**PAPER CUTTINGS OF ACTIVITIES-DEPARTMENT OF CHEMISTRY**

ఈనాడు: 28-08.2022

ఈనాడు

epaper.eenadu.net

## మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ డి. ప్రభాకర్ అన్నారు. లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలను ఆయన వివరించారు. సీఏ ఎ.స్వామినాధన్, వైస్ ప్రిన్సిపల్ లూర్థురాజ్, అనీల పాల్గొన్నారు.

Date : 28/08/2022 EditionName : ANDHRA PRADESH( AMARA
NTR ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

* ఈనాడు : 28-08-2022 *

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.ప్రభాకర్ అన్నారు. లయోలా కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలను ఆయన వివరించారు. సీఐ ఎ.స్వామినాథన్, వైస్ ప్రిన్సిపల్ యూర్దురాజ్, అనీల పాల్గొన్నారు.

Date : 28/08/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

# మాదక ద్రవ్యాలతో ఎన్నో నష్టాలు

గుణదల (విజయవాడ తూర్పు): మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం అస్తవ్యస్తంగా మారుతుందని, విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత మార్గంలో నడుచుకోవాలని అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కారణంగా జీవితంలో ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల మానసిక, శారీరక రుగ్మతలు సంభవిస్తున్నాయని తెలిపారు. మత్తుకు బానిసలైన వ్యక్తులు సమాజంలో చులకన భావానికి గురవుతున్నారని పేర్కొన్నారు. మత్తుకు బానిసలైతే జీవితం



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ప్రభాకర్

చిత్తుగా మారుతుందని స్పష్టం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ స్వామినాథన్, లయోల కళాశాల అధ్యాపకులు ఫాదర్ యూర్దురాజ్, పి.అనీల, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి విజయవాడ సిటీ Sun, 28 August 2022
https://epaper.sakshi.com/c/69899014

సాక్షి 28-08-2022

# మాదక ద్రవ్యాలతో ఎన్నో నష్టాలు

గుణదల (విజయవాడ తూర్పు): మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం అస్తవ్యస్తంగా మారుతుందని, విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత మార్గంలో నడుచుకోవాలని అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కారణంగా జీవితంలో ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల మానసిక, శారీరక రుగ్మతలు సంభవిస్తున్నాయని తెలిపారు. మత్తుకు బానిసలైన వ్యక్తులు సమాజంలో చులకన భావానికి గురవుతున్నారని పేర్కొన్నారు. మత్తుకు బానిసలైతే జీవితం



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ప్రభాకర్

చిత్తుగా మారుతందని స్పష్టం చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ స్వామినాథన్, లయోల కళాశాల అధ్యాపకులు ఫాదర్ లూర్దురాజ్, పి.అనీల, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు 28-08-2022

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ డి. ప్రభాకర్ అన్నారు. లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలను ఆయన వివరించారు. సీఐ ఎ. స్వామినాధన్, వైస్ ప్రిన్సిపల్ లూర్దురాజ్, అనీల పాల్గొన్నారు.

* సాక్షి : 28.08.2022 *

# మాదక ద్రవ్యాలతో ఎన్నో నష్టాలు

గుణదల (విజయవాడ తూర్పు): మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం అస్తవ్యస్తంగా మారుతుందని, విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత మార్గంలో నడుచుకోవాలని అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కారణంగా జీవితంలో ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల మానసిక, శారీరక రుగ్మతలు సంభవిస్తున్నాయని తెలిపారు. మత్తుకు బానిసలైన వ్యక్తులు సమాజంలో చులకన భావానికి గురవుతున్నారని పేర్కొన్నారు. మత్తుకు బానిసలైతే జీవితం చిత్తుగా మారుతందని స్పష్టం చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ స్వామినాథన్, లయోల కళాశాల అధ్యాపకులు ఫాదర్ ఊర్దురాజ్, పి.అనీల, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న** సూపరింటెండెంట్ ప్రభాకర్

సాక్షి విజయవాడ సిటీ Sun, 28 August 2022
https://epaper.sakshi.com/c/69899014

THE NEW

* INDIAN EXPRESS: 28.11.2022 *

# NCC cadets donate 150 units of blood at camp

EXPRESS NEWS SERVICE
@ Vijayawada

TO commemorate the 75 years of National Cadet Corps day, the 16 and 17 Andhra Battalion celebrated by donating blood in Machilipatnam and Vijayawada respectively on Sunday.

On this occasion, the 17th Battalion cadets donated blood to save the lives of fellow citizens. The NCC cadets from Andhra Loyola College, Syed Appalaswamy College, KBN College and Siddhartha Mahila College have donated 105 units of blood.

The Blood Collection Camp was organised by Red Cross Blood Center, Vijayawada and the Blood Center of GGH, Vijayawada on Andhra Loyola College premises.

The camp was inaugurated by the Commanding Officer of NCC Lieutenant Colonel Rakesh. He highlighted the services of NCC in the interest as well as the protection of citizens and their training.

**Blood donation**

Blood Collection Camp was organised by the Red Cross Blood Center, Vijayawada and the Blood Center of GGH, Vijayawada on Andhra Loyola College in Vijayawada

Chairman of Bondada Group of Companies Bondada Raghavendra Rao has participated in the camp and recollected his association with NCC in college days.

Meanwhile, the cadets of the 16th battalion donated blood at the Police training centre, Tapisipudi village.

Speaking on the occasion, Commandant Officer of 16 Andhra Battalion Lieutenant Colonel Sansar Singh said that the services of the NCC cadets towards community is instilling the spirit of discipline and patriotism in the people.

State Coordinator of Red Cross Blood Centers BVS Kumar has thanked NCC cadets for their kind gesture.

Administration Officer of the 17th Battalion Lieutenant Colonel Surendran, Vice Chairman of IRCS V Seshagiri Rao, Blood Bank Medical Officer of GGH, Vijayawada Dr Ranjitha, Indian Red Cross Society (IRCS) and others were present.

# ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం



ధ్రువపత్రాలు అందుకున్న క్యాడెట్లతో అధికారులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆంధ్రా లయోల కళాశాల 17వ(ఏ) బెటాలియన్ కాకినాడ గ్రూప్, రెడ్‌క్రాస్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, ఏవో లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. లయోలా, కేబీఎన్, నలంద, పీబీ సిద్ధార్థ కళాశాలలకు చెందిన 105 మంది క్యాడెట్లు పాల్గొని రక్తదానం చేశారు. వారందరికీ ధ్రువపత్రాలు అందజేశారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర సమన్వయకర్త బి.వి.ఎస్.కుమార్, వి.శేషగిరిరావు, ప్రభుత్వ ఆస్పత్రి సహాయ ఆచార్యులు రంజిత, ఎన్‌సీసీ ఏఎన్‌వోలు లక్ష్మీ నిరంజన్, కెప్టెన్ విజయభాస్కర్ పర్యవేక్షించారు.

* ఈనాడు: 28.11.2022 *



College helps nearly 20 visually-impaired students to fulfil their dream of working in a corporate sector

# LOYOLA TURNS TUNNEL OF HOPE FOR VISUALLY-IMPAIRED

K KALYAN KRISHNA KUMAR
@ Vijayawada

Although there are no full-fledged facilities in the State for the visually impaired and partially visually impaired students to be given an opportunity in the corporate sector, there are as many as 176 types of jobs available in India that are based on digital skills in the sector.

However, their dream has now come true after enrolling in the Advanced Employability Course for the Visually Challenged (AECVC) on Bilmey Software, which is being provided free of cost by Enable India, a non-profit organisation based in Bengaluru that works for those with special needs.

Under the auspices of Vijayawada's Andhra Loyola College Higher Education for Persons with Special Needs (HEPSN) wing, the college has become a state-level platform for this programme for the first time in Andhra Pradesh. "In the era of advanced technology, persons with visual impairments should not be left behind. Empowering them with employability skills is the need of the hour," said Fr GAP Kishore, Principal of Andhra Loyola College (ALC).

"Earlier, people seeking employment used to go to Bengaluru to get this high-end training in order to get placed in the corporate sector. However, the same training is being imparted at ALC by the trainers from Enable India," said Correspondent Fr M Sagayaraj. While many students trained under this programme have got placements in MNCs, several students are able to take the exams with the support of scribes provided by the volunteers of HEPSN-ALC.

Speaking to *TNIE*, a student who got placement in an MNC, Kavala NVSS Pavan, said, "I am a person with vision impairment, currently working with Allegis services (India) as a senior talent acquisition executive with a package of ₹8 lakh per annum. I got this chance in MNC with a high cadre with the training on Bimley software by Enable India in Andhra Loyola College."

Be INSPIRED

Speaking on the latest training, visually impaired alumni from Andhra Loyola College and also the Executive Director of Enable India, Moses Chowdari Gorrepati, said, "You may be blind but can be trained to live independently. You are also capable of living a decent life. With the support of the founder of Enable India Santhi Raghavan expanded it to AP and the training sessions will include mobility sessions, employability sessions, webinars with experts, self-learning courses and submission of project work."

Nearly 20 visually impaired students are studying in Andhra Loyola College in various degrees and inter streams, of them, nine final-year degree students are getting training with the specially designed Blimey software from the second week of December. From Feb 3 to the end of June 3, the students will attend the sessions at the training facility of Enable India in Bengaluru.

Speaking to *TNIE*, the coordinator of HEPSN Dr G Sahaya Baskaran said, "This advanced employability full-time course for 6 months integrated with an internship for final year students will cover intensive training on understanding disability-specific skills, understanding company expectations and developing skills for employment as per industry standards. The college will provide free infrastructure and laptops and trainers of Enable India will train the students. Graduates with basic computer knowledge of screen readers are eligible for this training. They should have basic communication skills in English," he added.

**Earlier I wrote exams with the help of scribes and now I am able to write with the help of a laptop, thanks to the training given in the college. Now, I believe I will get a job after my internship**

Mondeti Geethika, student

**I am a partially visually impaired student. I'm studying B.Sc in ALC and finished 5 semesters. I joined the AECVC training by Enable India and will go for further training in Bengaluru from Feb 4**

Balamma Chandana, student

**I am studying B.A final year and now I am able to write exams without scribes as I improved my typing speed with the help of software. My dream of working in a foreign country will come true**

Akbar Sai, student

THE NEW SUNDAY EXPRESS : 29.01.2023

ఈనాడు 30-07-2022

## ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ



ంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ కిశోర్, సహాయ భాస్కరన్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాలకు చెందిన
ఐగురు విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబర్చి
క్కొక్కరు రూ.8లక్షల వార్షిక ప్యాకేజీ అందుకోనున్నారని ప్రిన్సిపల్
దర్ జి.ఎ.పి.కిశోర్ శుక్రవారం తెలిపారు. బైజూస్ ఎడ్యుకేషనల్
క్నాలజీ కంపెనీకి షేక్ సుభానీ, ఎ.దివ్య శ్రీ, జె.కీర్తన, ఎం.గుణ
మ్‌లు ఎంపిక కావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.
ంది ఫౌండేషన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జవహర్ నాలెడ్జ్
ంటర్, బజాజ్ ఫిన్‌సర్వ్ సంయుక్త ప్రోత్సాహంతోనే తమకు ఉద్యో
లు వచ్చాయని విద్యార్థులు తెలిపార ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు
జీవ్ కుమార్, ఏపీఎస్ఎస్‌డీసీ సమన్వయకర్త సహాయ భాస్కర
లు విద్యార్థులను అభినందించారు.

* తేదీ: 30-10.2022 *

**DEPARTMENT OF MATHEMATICS, NEWS PAPER CLIPPINGS**

**2022-2023**

**GANITHA, MATHEMATICS FEST : 29.10.2022**

ఈనాడు
epaper.eenadu.net

# ఉత్సాహంగా గణిత పోటీలు



విజేతలతో ఫాదర్ కిరణ్ కుమార్, వేణుగోపాల రావు తదితరులు

కరెన్సీనగర్: అన్ని రంగాలకు ఆయువు పట్టు గణితమేనని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డీన్ ఫర్ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కె. మధుబాబు అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'గణిత-2022' పేరిట వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పరుచూరి వేణుగోపాలరావు, ఫాదర్ జి. కిరణ్ కుమార్, బూర్దురాజు పర్యవేక్షించారు. వివిధ కళాశాలల నుంచి 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. కాయిన్ గేమ్‌లో సుష్మ, అన్వర్, స్పెల్ బీలో శ్వేత, ప్రసన్న, ట్రెజర్ హంట్‌లో అభినవ్, శ్రీనివాస్, మెమరీ గేమ్‌లో గాయత్రి, లెమారీస్, సుడోకు విభాగంలో ఆనంత్, భవానీ, క్విజ్‌లో ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

Date : 30/10/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 03

~~2022-2~~

* సాక్షి
31-01-2023 *

2022-2023

సాక్షి

# ఉత్సాహంగా టెక్నోసిస్-2023

గుణదల(విజయవాడ తూర్పు): టెక్నోసిస్-2023లో భాగంగా జాతీయ స్థాయి క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్-పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు విజయవాడలోని ఆంధ్రా లయోల కాలేజీలో సోమవారం ఉత్సాహంగా జరిగాయి. లయోల కాలేజీ ఎలక్ట్రానిక్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 15 డిగ్రీ కళాశాలలు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చాయి. ఉత్సాహ భరితంగా సాగిన పోటీల క్విజ్ విభాగంలో సీఆర్ రెడ్డి కాలేజీ(ఏలూరు), ఎస్ఆర్ఆర్, సీవీఆర్ కాలేజీ(విజయవాడ) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. అదేవిధంగా పేపర్ ప్రజెంటేషన్‌లో నలంద డిగ్రీ కాలేజీ(విజయవాడ), మేరీస్ స్టెల్లా(విజయవాడ), పోస్టర్ ప్రజెంటేషన్‌లో కేబీఎన్ డిగ్రీ కాలేజీ(విజయవాడ), ప్రభుత్వ డిగ్రీ కాలేజీ(అవనిగడ్డ), ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్ట్ డిస్‌ప్లేక్ష కేబీఎన్ కాలేజీ, పీబీ సిద్ధార్థ కాలేజీ వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నాయి. విజేతలకు బీఎస్ఎన్ఎల్ ఏజీఎం పి.రాజు, లయోల కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్, కరస్పాండెంట్ సగయరాజ్ బహుమతులు అందజేశారు.

Date: 31/01/2023, Edition: Vijayawada(Vijayawada East), Page: 9
Source : https://epaper.sakshi.com/

* ఆంధ్ర ప్రభ
31.01.2023 *

2022-2023

ఆంధ్రప్రభ

# ఘనంగా లయోలాలో టెక్నోసిస్ -2023

గుణదల,జనవరి 30(ప్రభ న్యూస్) : ఆంధ్రా లయోలా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బి యస్సి చదువుతున్న విద్యార్థుల కోసం నేషనల్ లెవెల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పేపర్ పోస్టర్ ప్రెజెంటేషన్ (టెక్నోసిస్ 2023)ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 15 వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్స్‌లోని ప్రతి రంగంపై ఆధారపడిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించి క్విజ్ లో సి.ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు విజేతలుగా నిలవగా, ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్.డిగ్రీ కళాశాల, విజయవాడ



ద్వితీయ రన్నరస్ గా నిలిచాయి.

పేపర్ ప్రజెంటేషన్ లో నలంద డిగ్రీ కళాశాల, ప్రథమ స్థానంలో నిలవగా, మేరీస్ స్టెల్లా కళాశాల రెండవ రన్నర్స్ గా నిలిచారు. ఈ ప్రెజెంటేషన్ ఓ ఎల్ ఈ డి టెక్నాలజీ అనే అంశం ఆధారంగా నిర్వహించారు. 5జి టెక్నాలజీ ఆధారంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ లో కే.బి.యెన్ డిగ్రీ కళాశాల ప్రథమ స్థానంలో నిలవగా, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ రెండవ రన్నరప్ స్థానంలో నిలిచారు. ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్ట్ డిస్ప్లేలో ప్రథమ బహుమతి కే. బి. యెన్. కళాశాల, ద్వితీయ బహుమతి . పీ బి సిద్ధార్థ కళాశాల గెలుపొందారు.

ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఏజిఎం పి.రాజు, ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ డా.జి.ఎ.పి.కిషోర్, ఎస్.జె., కరస్పాండెంట్ రెవ.ఫా.డా. ఎం. సగయరాజ్, ఎస్.జె, వైస్ ప్రిన్సిపాల్ రెవ.ఫా.డా. ఐ లూర్దురాజు ఎస్.జె, రెవ. ఫా . జి. కిరణ్ కుమార్ ఎస్ .జె , ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డా. బి. బాలాజీ భాను, స్టాఫ్ కో-ఆర్డినేటర్ ఎం. జార్జ్, సిబ్బంది, ఎల్.ఏకాంబరం, ఎన్. లక్ష్మీకాంత్, ఎ. కాంతారావు, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 31/01/2023, Edition: Vijayawada, Page: 15
Source : https://epaper.prabhanews.com/

~~2022-2~~

* సాక్షి
31-01.2023 *

2022-2023

# సాక్షి

## ఉత్సాహంగా టెక్నోసిస్-2023

గుణదల(విజయవాడ తూర్పు): టెక్నోసిస్-2023లో భాగంగా జాతీయ స్థాయి క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పేపర్-పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు విజయవాడలోని ఆంధ్రా లయోల కాలేజీలో సోమవారం ఉత్సాహంగా జరిగాయి. లయోల కాలేజీ ఎలక్ట్రానిక్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 15 డిగ్రీ కళాశాలలు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చాయి. ఉత్సాహ భరితంగా సాగిన పోటీల క్విజ్ విభాగంలో సీఆర్ రెడ్డి కాలేజీ(ఏలూరు), ఎస్ఆర్ఆర్, సీవీఆర్ కాలేజీ(విజయవాడ) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. అదేవిధంగా పేపర్ ప్రజెంటేషన్‌లో నలంద డిగ్రీ కాలేజీ(విజయవాడ), మేరీస్ స్టెల్లా(విజయవాడ), పోస్టర్ ప్రజెంటేషన్‌లో కేబీఎన్ డిగ్రీ కాలేజీ(విజయవాడ), ప్రభుత్వ డిగ్రీ కాలేజీ(అవనిగడ్డ), ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్ట్ డిస్‌ప్లేక్ష కేబీఎన్ కాలేజీ, పీబీ సిద్ధార్థ కాలేజీ వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నాయి. విజేతలకు బీఎస్ఎన్ఎల్ ఏజీఎం పి.రాజు, లయోల కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్, కరస్పాండెంట్ సగయరాజ్ బహుమతులు అందజేశారు.

Date: 31/01/2023, Edition: Vijayawada(Vijayawada East), Page: 9
Source : https://epaper.sakshi.com/

* ఈనాడు : 31-01-2023 *

2022-2023

ఈనాడు
epaper.eenadu.net

# ఆధునిక సాంకేతికతతో ఉజ్వల భవిష్యత్తు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం రాజు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 5జి టెక్నాలజీ అంశంపై 'టెక్నోసిస్-2023' జాతీయ స్థాయి పోటీలు సోమవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రోజుకో మార్పు వస్తుందని, ఆ దిశగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ కిషోర్, వైస్ ప్రిన్సిపాళ్లు లూర్దురాజు, కిరణ్‌కుమార్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి.బాలాజీ బాను, ఎల్.ఏకాంబరం, లక్ష్మీకాంత్, కాంతారావు, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో ఫాదర్ కిరణ్, బాలాజీ భాను, ఏకాంబరం తదితరులు

Date : 31/01/2023 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo :

* 31.10.2022 - ఆంధ్రజ్యోతి *

ABN ఆంధ్రజ్యోతి



జ్యోతి వెలిగించి గణిత సదస్సును ప్రారంభిస్తున్న మధుబాబు

# లక్ష్య ఛేదనకు గణితం దోహదం

**గుణదల, అక్టోబరు 29:** లక్ష్యాన్ని ఛేదించడానికి గణితశాస్త్రం దోహదపడుతుందని, ప్రతి అంశం లెక్కలతోనే ముడిపడి ఉందని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డీన్ కె.మధుబాబు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ విభాగం ఆధ్వర్యంలో శనివారం గణిత సదస్సును మధుబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్యూబ్ సాల్వింగ్, మెమరీ గేమ్, కాయిన్ గేమ్, స్పెల్ బీ, ట్రెజర్ హంట్, క్విజ్ పోటీల్లో పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పరుచూరి వేణుగోపాలరావు, ఫాదర్ జి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

Date: 30/10/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com